ఆంధ్రసచిత్రవారపత్రిక



1-3-74

ముందు ముందు తరాలకు
ప్రేమ
ముళ్ళ బాట కాకూడదు...
ఇది ఎత్తిన పడగ దించని
"కోడెనాగు" బుసలో వినిపించే... .
భయంకర సత్యం





కౌముదీ పిక్చర్స్

కోడెనాగు

ఈస్ట్మన్ కలర్


నిర్మాత: యం.యస్. రెడ్డి దర్శకత్వం: కె.యస్. ప్రకాశరావు

ఆంధ్ర: విజయ పిక్చర్స్ నైజాం: శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్

సీడెడ్: జయలక్ష్మి పిక్చర్స్ చిత్తూరు జిల్లా: విజయశ్రీ పిక్చర్స్

మైసూరు సుధా చిత్ర

'IJAYA KalaMandir


వీనస్ కంబైన్స
మంచివాడు
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం: వి.మధుసూదనరావు నిర్మాత: టి.గోవిందరాజన్
సంగీతం: కె.వి.మహదేవన్ మాటలు: ఆచార్య ఆత్రేయ
కెమెరా: పి.ఎస్.సెల్వరాజ్ కళ: ఎస్.కృష్ణారావు
నవయుగా
VEEKAY

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

(1938 – 1972)

శుక్రవారం : 1–3–1974

శ్రీ ప్రమాదినామ సం. ఫాల్గుణమాస సప్తమి

సంపుటము : 67   సంచిక : 27

స్థాపితం 1908

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ–3

విడి ప్రతి వెల 55 పైసలు

ఉత్తరాలు

విమర్శ విషయం

నేను చాలా ఏళ్ళుగా పత్రిక చదువుతున్నాను. ఈ మధ్యనే ఒకరి నొకరు విమర్శించుకోవడం ఎక్కువయింది. ఒక నటుడు ఏదో చెయ్యడం, అతని అభిమానులు పొగడ్డం, లేదా దురభిమానులు విమర్శించడం వారిని దుయ్యబడుతూ మరొకరు వ్రాయటం ఇలా అంతులేకుండా ఉత్తరాలు చూస్తూనే ఉన్నాం. ఉదాహరణకి నాగేశ్వరరావు కృష్ణ నేదో అన్నాడని ఒకరు వ్రాస్తే వారిని విమర్శిస్తూ ఇంకొకరు (వీరు నాగేశ్వరరావు అభిమానులని తెలుస్తోంది) వ్రాయటం వారిని విమర్శిస్తూ నేను వ్రాయటం, ఇది ప్రచురిస్తే నన్ను తిడుతూ ఇంకొకరు వ్రాయటం, తప్పకుండా జరుగుతుంది ఈ ఉత్తరం ప్రచురించినా ప్రచురించకపోయినా, ఇక మీదట ఇలాగ అనవసరంగా సాగదీసే విషయాలకు ప్రాముఖ్యత ఇవ్వరని ఆశిస్తున్నాను

— శ్రీధర్ (మగరాను)

'నాకూ మొగుడున్నాడ' శీర్షికలో కోరివచ్చిన ఆడది ఎంత చదువుకున్నదైనా చులకనే అని నిరూపించారు.

మిస్ బి. హేమలత (పార్వతీపురం)

అమర గాయకుడు శ్రీ ఘంటసాల

గానామృత దాత తెలుగు ప్రజల ప్రియతమ గాయకుడు శ్రీ ఘంటసాల వేంకటేశ్వరరావు (ఫిబ్రవరి 11 ఉదయం 11-59 నిమిషాలకు) మద్రాసులోని ఒక ప్రయివేట్ నర్సింగ్ హోమ్‌లో భౌతిక కాయాన్ని విడిచి పోయారన్న విషాద వార్త ఈ సంచిక పూర్తి అయిపోతూండగా అందింది—

28 సంవత్సరాలు దక్షిణాది చలన చిత్ర పరిశ్రమలో గానకళా సామ్రాజ్య మేలిన ఒక తార రాలిపోయింది.... 53 సం. ల చిన్న వయస్సులోనే కనుమూసిన సంగీత దర్శకుడు, నిర్మాత, పద్మశ్రీ అయిన వేంకటేశ్వరరావు లేనిలోటు తీరనిది.

(వ్యాసం లోపలి 3 వ అట్టలో)

చలనచిత్ర అభిమానం


ఉత్తమ చలనచిత్రాభిమానుల సంఘం, తెనాలి వారు సంక్రాంతినాడు జరిగిన సర్వసభ్య సమావేశంలో 1973 సంవత్సరానికి ఉత్తములని ఎన్నిక చేశారు.

ఉత్తమ చిత్రం గాంధిపుట్టిన దేశం, నటుడు కృష్ణంరాజు, నటి శారద, దర్శకురాలు విజయనిర్మల, సహాయనటుడు కె.వి. కె. వెంకటేశ్వరరావు, సహాయ నటి నిర్మల, కథారచయిత దాసరి, సంగీతం ఆదినారాయణరావు, సంభాషణల రచయిత జాన్సన్, పాటల రచయిత దాశరథి, గాయకుడు ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, గాయని జానకి, సాంకేతిక విలువలు గల చిత్రం దేశోద్ధారకులు, హాస్యనటుడు అల్లురామలింగయ్య, నటనలో ప్రత్యేక బహుమతి రోజారమణి, నూతన నటుడు లక్ష్మీకాంత్, నూతననటి ప్రమీల, చిత్రసమీక్షకుడు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సమీక్షకుడు ఎన్నికైనారు.

ఇట్లు,

డా. పి. దక్షిణామూర్తి (తెనాలి)

విషయానుక్రమణిక





మరో తెలుగోడి గోడు

'మరో తెలుగోడు'

"దేశంలోని వివిధ భాగాల ప్రజలు, ప్రత్యేకంగా దక్షిణాదివారు, బొంబాయి (నగరం) అభివృద్ధికి కృషి చేశారు, అందు చేత అక్కడ నివసించి, పని చేసుకునేందుకు వారికి హక్కు ఉంది," అని కేరళ ముఖ్య మంత్రి శ్రీ అచ్యుతమీనన్ తమ శాసనసభలో అన్నారుట.

"మహారాష్ట్ర ప్రభుత్వం ఈ హక్కుని రక్షించలేక పోయింది. ఈ విషయాన్ని ప్రధాన మంత్రికి తెలియ చెయ్యటం జరిగింది," అని కూడా శ్రీ మీనన్ అన్నారుట.

1969 లో తెలంగాణా ప్రాంతంలోని ఆంధ్రులని కొందరు తరిమివేసినప్పుడు ఇటువంటి ఆదుర్దా ఎందరు వెలిబుచ్చారని ఇప్పుడు గుర్తుచేసుకుంటే విషాదం కలుగక మానదు. ఆంధ్రులు తమ రాష్ట్రంలోనే ఒక భాగంలో ఉండరాదన్న వాదాన్ని సమర్థించటానికి జరిగిన ప్రయత్నాలు అప్పుడు విషాదంతోబాటు ఆశ్చర్యం కూడా కలిగించేవి; వాటిని గురించి ఇప్పుడు తలుచుకున్నా తిరిగి విషాదం, ఆశ్చర్యం కలిగి తీరుతాయి.

బొంబాయిలో ఉడిపీవారు కొందరు హోటళ్ళు నడుపుతున్నారు. ఇటువంటివారి వలన నే మామూలు జనానికి చవుకగా, శుభ్రంగా తినేందుకు ఎన్నో రకాలు దొరుకుతున్నాయి.

ఉడిపీనుంచి వచ్చి చిన్న హోటలు వ్యాపారాలు నడుపుకునేవారు చేసిన నేరం ఏమిటి?

★ వారు ఆస్తిని తాకట్టు పెట్టించుకుని అక్రమమయిన వడ్డీలకి అప్పులు ఇస్తున్నారా?

★ పెద్ద వ్యాపారాలని నెలకొల్పి తమ సిబ్బందికి తక్కువ జీతాలు ఇస్తూ తాము ఎంతో చాటుగా పెద్ద లాభాలతో జేబులు నింపుకుంటున్నారా?

★ అల్ప సంఖ్యాకులయి ఉండీ కూడా స్థానికులయిన వారికి నష్టం కలిగే విధంగా రాజకీయాలలో జోక్యం చేసుకుంటున్నారా?

★ స్థానికుల మాతృ భాషని అణచివేసి అల్ప సంఖ్యాకులయిన తమ భాషని వారి తలల మీద రుద్దటానికి పూనుకున్నారా?

(ఈ ఏడు ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవాలలో పాలుగొన్న ఆంధ్ర ప్రదేశ్ శకటం మీది అక్షరాలన్నీ ఇంగ్లీషు—హిందీ అక్షరాలలోనే ఉన్నాయని 7—2—74 తేది ఆంధ్ర పత్రికలో పడిన శ్రీ బాబు రాసిన లేఖలో ఉంది. తమిళనాడు శకటం మీద ఇంగ్లీషు— అరవం అక్షరాలు మాత్రమే— ఉన్నాయట. తెలుగువారు దాస్యాన్ని ఎంత తేలికగా పుచ్చుకుంటున్నారో తెలుపటానికి ఇదొక నిదర్శనం మాత్రమే!)

ఉడిపి
బొంబాయి
హైదరాబాద్

హోటలు వ్యాపారం నడుపుకునే ఉడిపీ వారు ఇటువంటి పనులేవీ చెయ్యటంలేదు.

కేవలం దక్షిణాది వారని వారి మీద అఘాయిత్యాలు చేస్తున్నారు కొందరు.

(బొంబాయిలో ఉండే మలయాళీలు కొందరు దొంగ రవాణా లేక స్మగ్లింగ్ చేస్తున్నారని దక్షిణ భారతీయుల మీద ద్వేషాలని రేపేవారు అంటూ ఉంటారు.

★ అందుకని, దక్షిణాది వారందరినీ హింస పెట్టటం న్యాయమేనా?

★ దొంగ రవాణా చేసేవారిలో దక్షిణ భారత దేశం నుంచి రానివారు లేరా?)

దక్షిణ భారతదేశం అంటే ఏమిటి?


ఎవరో కొందరు దక్షిణ భారతదేశం ఇది, అని నిర్ణయించుకుని అక్కడి నుంచి వచ్చే వారికి బొంబాయిలో జీవించే హక్కు లేదంటే న్యాయమేనా?

అంతేకాక, సమాజానికి ఏ విధంగానూ హాని చెయ్యని వారిని మాత్రం హింసించి; ఏ విధంగా చూసినా ఆధునిక కాలాలలో అందరూ న్యాయమని నమ్మే విలువలకి వ్యతిరేకంగా నడుచుకుంటున్న వారిని వదిలి వెయ్యటం న్యాయమేనా?

ఒక దక్షిణ ప్రాంతం (ఎరికి ఎక్కడ?) వాడికి బొంబాయిలో జరుగుతున్న దంతా కొన్ని సంవత్సరాల క్రితం హైదరాబాదులో జరిగినది గుర్తుకి తెస్తోంది.




మరో తెలుగోడి గోడు



అలాగ గుర్తుకి తెచ్చినప్పుడు దక్షిణ భారతదేశం భాషలలో ఒకటయిన తెలుగుకి తెలుగువారి రాజధానిలోనే గౌరవం లేక పోయింది, ఇంకా లేకపోతోంది కదా, అప్పు బాధ మరింత ఎక్కువ అవుతుంది !

ఎప్పుడూ తెలుగోడు గానే ఉండాలనుకునే మరో తెలుగోడి గోడు ఇదంతా !



హైదరాబాద్‌లోని సంఘటనలు.. బొంబాయిలో జరుగుతున్నవాటికి పూర్తి విరుద్ధంగా వున్నాయి—
కడుపునెప్పిగా వున్నది నీ కొక్కడికే కాదు!
ఈ టార్పెడో ప్రయోగాలు మనశ్శాంతి లేకుండా చేస్తున్నాయి!
హిందూ మహా సముద్రం
చట్టాన్ని మోసం చేసే.. పద్ధతులు—
OOMMEN

మనసున ముగ్గులు

బి.లలిత



రాజా ఇల్లున్న కాలనీ ఎప్పుడూ నిశ్శబ్దంగా వుంటుంది. ప్రొద్దుట అయిదున్నర అయితే—మరీను. అందుకే హరి కాలనీ మొదట్లోనే మోటారు బైక్ ఇంజనాపేసి తోసుకుంటూ నడిచాడు. చిరు చీకట్లు, అక్కడక్కడా వెలుగు చారలు, ఆకాశంలో నక్షత్రాలు పాలిపోతున్నాయి.

చీపుళ్ల చప్పుడు, అక్కడక్కడా కుక్కల అరుపులు దూరంలో స్టేషను నుండి బయలుదేరిన ఎలక్ట్రిక్ ట్రైన్ కూత—రాజా యింటి కాంపౌండు గేటు తెరిచే వుంది. లోపలికి "మోటార్ బైక్"తో సహా ప్రవేశించి వాహానికి స్టాండ్ వేసి ఇంటివైపు తిరిగి—ఆగిపోయాడు.

గుమ్మం ముందు అందంగా కళ్లాపి చల్లి వుంది. పొడుగాటి, తలంటు పోసుకున్న వెంట్రుకలని వేలు ముడేసుకుని, తెల్లటి ఎర్రంచు చీర, తెల్లరవికలతో మునివేళ్ల మీద కూర్చుని, సన్నటి తెల్లటి వేళ్లనుంచి ముగ్గు జారుతుంటే కళ్లాపి చల్లిన నేలమీద అందాల ముగ్గులకి రూపం పోస్తున్న అమ్మాయి—అందమైన అమ్మాయి వుంది.

పొడుగ్గా, హుందాగా కన్పిస్తున్న కంఠం నుంచి తమిళగీతం, 'మార్గళి' మీద ఆండాళ్ పాట వెలువడుతోంది. వుండి వుండి పాట వాపేసి రాగం తీస్తూ ముగ్గు వేస్తోంది ఆ అమ్మాయి.

చెయ్యి జాపి ఆ చివరికి గీతని గియ్యడంలో ముందుకి వంగుతూ—రాగంలో ఊపిరందక ఆయాసపడి తలెత్తి చూసింది. ఆ పెద్ద పెద్ద కళ్లని, వాటిమధ్య పొడుగైన ముక్కు—మీద మెరిసిన ముక్కుపుడకని—దానికింద ముద్దు పెట్టుకోవాలనిపించచేసే చిన్న నోరుని చూసి ఏం మాట్లాడాలో తెలీక, తెలిసినా కొయ్యబారిపోయి అలా మోటారు బైక్ నానుకుని నిలబడిపోయాడు హరి.

ఆ అమ్మాయి ముందుకు పడ్డ పొడుగాటి వెంద్రుకలని బుగ్గ మీద నుంచి మణికట్టుతో తోసుకుంటూ లేచి నిలబడింది.

"అన్నయ్య లోపలున్నాడు." అంది, ఇంగ్లీషులో! హరి అలాగే నిలబడ్డాడు. ఆ కంఠం ఎంతబాగుంది, శ్రావ్యంగా, మెత్తగా, తియ్యగా... ఆ చిన్న పై పెదవిని కొరుక్కుంటూ, ముగ్గు గిన్నె దాచేస్తున్నట్టు వెనకగా పట్టుకుని—మణికట్టుతో ఆ నల్లటి జుత్తుని వెనక్కి తోసుకుంటూ, దేవతలా తోచింది.

"రాజాకోసమేగా వచ్చారు?" ఆ కంఠంలో విసుగు, ఆశ్చర్యంతోబాటు. ఉలిక్కిపడి—తలూపి లోపలికి కదిలాడు. ఆమె పక్కనుంచి వెళ్తుంటే వొక వింత పరిమళం తోచింది. ఇంటి మెట్లెక్కుతూ వెనక్కి తిరిగాడు హరి.

తనవైపే చూస్తోంది — ముగ్గుగిన్నెలో వ్రేళ్ళున్నాయి. మళ్లీ మునివేళ్ల మీద కూర్చుంది. ఆ నల్లటి నేలమీద తెల్లటి ముగ్గులూ, అంతకంటే బాగున్న అమ్మాయీ — హరికిదేదో గొప్ప అనుభవమనిపించింది—యింకేదో గొప్ప విషయానికి నాందిగా తోచింది.

"మీ ముగ్గూ, మీ పాటా, మీరూ చాలా బాగున్నారు" అన్నాడు లోపలికివెళ్తూ

...అంగ. రాజా గదిలో సోఫాలో, తన ఆరడుగుల శరీరాన్ని పడవేస్తూ అన్నాడు "రాజా–నీకు తెల్లారగట్టే లేచి ముగ్గులెట్టే చెల్లెలుందని తెలీదురా" రాజు తల దువ్వు కుంటూ వెనక్కి తిరిగాడు. "మహి యేనా? అదో సరదా దానికి ఇల్లంతా సర్దడం – పనిలేనపుడు వీణ ప్రాక్టీసు, కాలేజి మానే సింది – ఏదో పని చెయ్యాలిగా..."

"కాలేజి చదువయిపోయిందా? పది హేడేళ్లు కూడా వున్నట్టు లేవు?" హరి కుతూహలంగా అడిగాడు. "నాన్నగారు పోయినపుడు – వేసంగి సెలవుల్లో పోయా రుగా – పి.యూ.సీ అయింది. బి. ఏ. లో చేరలేదు. నాకిష్టం లేదంది. నేనూ సరే నన్నాను. వచ్చేఏడాది చూసుకోవచ్చుని. ట్రైవూ, షార్ట్‌హాండూ, ఫ్రెంచ్ వగైరా వగైరా వెలిగిస్తోంది."

"కంఠం బాగుందిరా – చాలా బాగా పాడుతోంది–" హరి మెల్లిగా అన్నాడు. "మా మహి కంఠం కేరా – అచ్చం లతా మంగేష్కర్..." రాజు లేచి నిలబడ్డాడు "నేను రడీ" అంటూ. హరి లేచాడు, "మహి దేనికిరా షార్టు?" రాజు హరికేసి పరిశీలనగా చూసాడు. "నీకెందుకు?" అన్నాడు సూటిగా.

హరి తికమక పడ్డాడు.

ఆ ముగ్గుల మధ్య దేవతలాగ కన్పిం చిందిరా – ముక్కుపుడకతో సహా... చాలా అందంగా వుంది-పుట్టినే...కుతూహలం..."

"ఆ ముక్కు పుడక దేవత..." మహి పూర్తి పేరు ఉమామహేశ్వరి. ఏదో చీరకడితే ఆ భారత నారి వేషం వేస్తుంది – లేకుంటే అదీ–పాంట్, సూట్స్ – యాక్సీలు – నాన్న గారు పోకముందు హాట్ పాంట్స్ కూడా ట్రై చేసింది..." రాజా హరి ముఖంలోని అప నమ్మకాన్ని చూసి నవ్వుకున్నాడు.

"మా చెల్లెలిని డిస్కస్ చేస్తూ యిక్కడే వుండిపోదామా – కదిలే ఆలోచనేమన్నా వుందా?" హరి అయిష్టంగా కదిలాడు.

వాకిట్లో ముగ్గులు పూర్తయ్యాయి – బంతి పువ్వులున్న గొబ్బెమ్మలు – "మీ చెల్లి చాలా తెలివియన్నా?" అడిగేసి నాలిక్కరు చుకున్నాడు హరి. "అదో ఫోజు" రాజా ...పిక్ మార్చేశాడు.

రోజంతా కంచిలో స్నేహితుడి పెళ్లి హడావుడిలో గడిపి రాత్రి పదింటికి తిరిగి వచ్చారిద్దరూ. "నువ్విపుడు మీ ఇంటికెళ్ళి ఏంచేస్తావు – ఎవరేనా కాచుకునుంటారా అంటే అదీలేదుగా – యిక్కడే పడుకో" అన్నాడు రాజు. హరి మోటార్ బైక్‌ని ఆపుతుండగా "అన్నయ్యా వచ్చేశావా" అన్న సంతోషమైన పలకరింపు వినబడింది.

రాజా లోపలికి నడిచాడు. "మహీ హరి యిక్కడే పడుకుంటాడు–గెస్టురూం సర్ది పెట్టు." అంటూ. మహి మొహం ఆమాటలు వింటూ ఎలా అయిందో, అని ఆత్రపడ్డాడు హరి. ఏమనుకుంటుందో, మోటార్ బైక్‌కి స్టాండ్ వేసి లోనికి నడిచాడు.

"పూర్తి భోజనం ఎలాగూ చెయ్యలేం, సాండ్ విచెస్ తిని టీ తాగుదాం." రాజా సజెషను యిట్టే ఒప్పుకున్నాడు హరి–పాపం లేకుంటే ఇపుడు-వండాలి కాబోలు మహి. మహిని కష్టపెట్టడం ఇష్టం లేకపోయింది హరికి.

కిచెన్‌లో టేబిలు చుట్టూ కూర్చుని టొమోటా సాండ్ విచెస్ తింటూ వేడివేడి టీ తాగుతుంటే అంతవరకూ మాట్లాడక పోయినా మహి తనకి చాలా దగ్గరయినట్టు తోచింది హరికి. మహి చేసినవి కాబట్టి, నాలుగు సాండ్ విచెస్ తిని, పంచదార ఎక్కు వయినా–టీ తాగేసి-బాగుందని యథాంతికంగా మెచ్చుకున్నాడు.

రాజా, "మహీ నో పాట పాడరాదూ" అంటే మహి ఎర్రబడింది. "నేపాడ"నంది తర్వాత, ఖచ్చితంగా. హరి కో క్షణం మహి తను అక్కడ వున్నందువల్లే పాడనంది అని పించి బాధ కలిగింది.

"రాజా, పడుకుంటానిక" అన్నాడు. మహి కళ్ళు చిత్రంగా చూసాయి హరి వైపు. హరి వాటిని చూడలేదు.

రాత్రంతా హరి కళ్లముందు చీరంతు తెల్లచీరలోనూ, లేత కుపచ్చ డ్రెసింగ్ గౌనులో, మెత్తటి వెంట్రుకలు కలగా పులగంగా మొహాన్ని కప్పేస్తుంటే టీ కలుపు తున్న అమ్మాయి నిలిచింది.


ఆరింటికి– నిన్నటి కంఠమే– కలల్లోకి చీల్చుకుని వినిపించింది– "ఖిల్‌తేహై గుల్ యహా" అంటూ. రెండో పక్కకి దొర్లి, మోచేతిమీద ఆనుకుని కిటికీలోంచి క్రిందికి చూశాడు. నందివర్ధనాలని కోసుకుంటోంది మహి–జుట్టు వీపునంతా పరదాలా కప్పేసింది. లేత నీలం మీద పువ్వులు కుట్టిన గరారా మీద వోణీ వేసుకుంది. అంత దూరానకూడా కదిలి నపుడల్లా ముక్కు పుడక మెరుస్తోంది. ముస్లిము పిల్లలాగుంది.

తోటలోకి అడుగు పెడుతూ చలికి వణి కాడు హరి– మహికోసం కళ్లతో వెతికాడు. "గుడ్ మార్నింగ్" వెనుక నుంచి విన్పించింది మహి కంఠం. "వో–హల్లో" అన్నాడు–మహి పెదవులమీద చిర్నవ్వు వెలిసింది– "మీరు త్వరగా లేచేశారు– అన్నయ్య ఎనిమిదింటికి గాని మంచం దిగడు..." మహి కంఠంలో స్నేహం ధ్వనించింది.

హరికి చాలా ఆనందంగా వుంది. చలి చలిగా, చిరు చీకట్లింకా వున్న ఉదయం–సజీవ శిల్పం లాంటి ఆ మ్మాయి, ఆ అమ్మాయి ముఖ కవళికల్లో, మాటల్లో స్నేహం...

"నాకూ అలవాటు లేదు ఎర్లీగాలేవడం– మీ పాటే లేపేసింది" చిర్నవ్వుతో అన్నాడు "సారీ చెప్పనా?" మహి కొంచెం ఎత్తుగా కొమ్మ అందక అవస్థపడుతూ అంది.

హరి చేతితో అందుకుని రెమ్మని వంచాడు. మహికి "థాంక్స్ చెప్పాలి" అన్నా... వెంట్రుకల పరదానుంచిహరిని ...



"చెప్పాలా ?" అంది జుట్టు వెనక్కి తోసు కుంటూ. హరి "వద్దులెండి" అన్నాడు.

"పెళ్ళిలా జరిగింది ?" మహి పూలు

మనసున ముగ్గులు

కొయ్యడంలో మునిగిపోయింది. "నిన్న రాజు చెప్పలేదూ?" హరి అన్నాడు— తనూ కొయ్య డానికి ప్రయత్నిస్తూ. "ఉహూఁ మీరూ వడు కుందుకు వెళ్ళారు— రెణ్నిమిషాలలో తనూ వెళ్లిపోయాడు. అలిసిపోయాననీ."

మహి, హరి పూలు కొయ్యడాన్ని పరీక్షగా చూస్తూ నిలుచుంది. తను కోస్తున్న రెమ్మని వదిలేసి "బాగుంది—మీరలా కోస్తే, నేను నందివర్ధనం రేకలు మాలకట్టాలి. చాల్చాలు. తెంపినన్ని తెంపారుగాని" అంది. హరినవ్వాడు పూలు కోసే ప్రయత్నాన్ని వదిలేసి. మహీ నవ్వింది. తెల్లటి పలువరస తళుక్కున మెరిసింది.

హరి తోటంతా కలయ చూసాడు. "అప్పుడెప్పుడో యిక్కడే పౌర్ణమినాడు పార్టీ యిచ్చాడు రాజా. రాత్రేమో, ఏం మొక్కలున్నాయో తెలియలేదు" అంటూ.

"రాజా పార్టీలు ఘనంగా యిచ్చేవాడటగా— నేనా రోజుల్లో చిన్నపిల్లని – బోర్డింగ్‌లో వుండేదాన్ని. పి. యూ. సి.లో చేరేముందరే ఇంటికి వచ్చేసాను — నిజానికి రెండేళ్లక్రితం వరకూ మా ఇల్లు యిదని, యిలాగుంటుదని తెలీదు నాకు." మహి కంఠంలో బాధ ధ్వనించింది.

"సెలవుల్లో ఇంటికి వచ్చేవారుకారా ?" హరి మృదువుగా అడిగాడు. "ఉహూఁ నాన్నారు స్కూలుకి వచ్చి తీసికెళ్ళేవారు — ఊటీ, కొడై, సిమ్లా — అన్ని వూళ్లూ తిప్పేవారు — అన్నీ చూపించేవారు. ఇంటికి మటుకు తీసికెళ్ళేవారుకాదు. కాలేజీలో చేరే ముందు సమ్మర్లో యింటికి తీసుకొచ్చారు. అంతవరకూ నాకీ యింటి గురించి ఏమీ తెలీదు — అన్నయ్య కూడా స్కూలుకే వచ్చి చూసి వెళ్ళేవాడు ..." మహి హఠాత్తుగా టాపిక్ మార్చేసింది—

"పెళ్ళిలా జరిగింది ?" అడిగింది మహి. "పెళ్లికేం బాగానే జరిగింది—పెళ్లికూతుర్ని చూస్తే విజయ్ మీద జాలేసింది — చేసుకోక చేసుకోక ఆ అమ్మాయినే చేసుకోవాలా అని.." హరి పెళ్లి విశేషాలు చెప్పసాగాడు. కాసేవ ట్లోనే యిద్దరు చిరస్నేహితుల్లా నవ్వుకో సాగారు —పెళ్లిలోని జోక్స్‌మీద.

మాట్లాడుతునే మామిడిచెట్టు కింద గచ్చుమీద సర్దుకుని కూర్చున్నారు. మహి పూలు కట్టసాగింది. మాటలాపేసి మహి వేళ్ల కదలికని గమనించసాగాడు హరి. అంత త్వర త్వరగా చకచకా కదులుతున్న ఆ సన్నటి వేళ్లని, నిముషాల్లో పెరిగిపోతున్న మాలని చూసి ఆశ్చర్యపడ్డాడు.

"నేనూ కట్టనా ?" దారాన్ని తీసుకుని రెండు పూలు ఏరాడు హరి — "వద్దులెండి పూలు కొయ్యడం చూసానుగా — పూలు ఎలా కడతారో ఊహించగలను..." కొంటె నవ్వులు చిందించింది మహి. "వద్దంటారా?" నిరాశ నిస్పృహ నటిస్తూ దారాన్ని వదిలేసాడు హరి.

"వేసంగిలో అయితే మల్లెపూలు చాలా పూస్తాయి. మాల కట్టలేక చేతులు నొప్పెట్టేవి." మహి కొనకళ్లతో హరికేసి చూసింది. పూలచుట్టూ దారాన్ని ముడి వేస్తున్న కుడిచెయ్యి ఆగిపోయింది.

హరి ప్రొఫైల్ చాలా అందమైనది. గ్రీకుల ముక్కు, పట్టుదల సూచించే, ఎపుడూ నవ్వడానికి సిద్ధంగా వుండే పెదవులు, కోపం గాని బాధగాని కలిగితే వింతగా బిగుసుకునే దవడఎముకలూ, చిన్న సొట్టతో వినోద్‌ఖన్నా లాంటి గడ్డం, తిన్నగా కూర్చున్న ఎథ్లెట్ శరీరం — హరి చాలా అందమైనవాడు, అబ్బాయిలే ఒప్పుకుంటారది.

హఠాత్తుగా మహికేసి తిరిగిన హరి ఆశ్చర్యపోయాడు, మహి మొహంలోని చదవ బడని భావాలనిచూసి. నిన్ననూ ముగ్గు పెడుతూ యిలాగే చూసింది. ఈ పదహారేళ్ల అమ్మాయి ఎందుకు తనలో ఇంత కుతూహలాన్ని, ఏ అమ్మాయిని చూసినా కలగని వింత అనుభూతిని రేకెత్తిస్తోంది?

హరి యింతవరకూ చాలా అమ్మాయిలతో తిరిగాడు. వాళ్లందరి కంటే వేరులా తోచింది మహి. వయసు, అమాయకత్వం — మహిలోని స్త్రీత్వం యింకా నిద్రాణమై వుంది ఆమె యింతవరకూ ఏ మగాడి గురించీ సన్నిహితంగా ఆలోచించి వుండదు అసలామెకి బాయ్ ఫ్రెండ్సుండి వుండరు ఉలిక్కిపడుతూ తల తిప్పేసుకుంది మహి హరి మొహంలో ఆశ్చర్యం కంటే వేరే భావమేదో తోచింది మహికి తెల్లటి శంఖంలాంటి మెడనుండి మొదలయి, చెవుల చివర్లవరకూ ఎరుపురంగు పాకింది — వణికే చేతులతో మూలని పూర్తి చేసింది మహి.

కిటికీలోంచి తొంగిచూస్తూ కేకవేశాడు రాజు, "మీ రిద్దరూ రహస్యాలు చెప్పుకోడం పూర్తయితే కాఫీ తాగడానికి రండి "


టిఫిను తింటుంటే హరి స్నానం చేసి వెళ్లి పోతానన్నాడు రాజు "మధ్యాహ్నం వెళ్ళొచ్చు లేవోయ్—మహి వంట యీ రోజు, మిస్సయితే బాధపడతావు" అన్నాడు. తోటలోంచి తిరిగి వచ్చాక మొదటసారిగా మాట్లాడింది మహి.

"అవును టీ అయినాక వెళ్దురుగాని "

ఇద్దరూ మెట్లెక్కుతుంటే రాజు అడిగాడు "హరీ! మహి ఏం మాట్లాడుతోంది అంత సీరియస్‌గా?" హరి చెప్పాడు.

"మహి నా స్వంత చెల్లెలు కాదురా—పిన్ని కూతురు. నాన్నగారు రెండో పెళ్లి చేసు కున్నారు పిన్ని పోయేనాటికి మహికి ఆరేళ్లు కూడాలేవు నాకదంటే పిచ్చి జెలసీ—అదింట్లో వుంటే నేనుండనని పట్టుపట్టాను నాన్న గారు దాన్ని బోర్డింగులో పెట్టారు. కాని— ఆశ్చర్యంగా బోర్డింగు—నుంచి వచ్చేశాక, మహి నాకు ప్రాణమయిపోయిందిరా ఇపుడు నా జెలసీని తల్చుకుంటే ఆశ్చర్యం వేస్తుంది" రాజుకీ మహికీ పోలికలెందుకు లేవో అర్ధ మయింది హరికి

భోజనాలయేంతవరకూ కారమ్స్ ఆడారు మహి వంట ప్రయత్నంలో వున్నపుడు మటుకు పేకాడుకున్నారు రాజూ హరీ. మహికి పేకాట రాదు! కారమ్స్ మటుకు ఎక్స్‌పర్ట్. సింగిల్ హాండెడ్‌గా నాలుగు గేములు గెల్చింది. వేడి వేడిగా సాంబారూ, బంగాళాదుంపల వేపుడూ తింటూ హరి నిట్టూర్చాడు.



నేనూ నీలాగే వెంట్రుకలను పెంచా నోయ్!! కాని మా అమ్మ "ఆడపిల్లలు లేని లోటును తీర్చావురా!" అని తన కోర్కెను తీర్చుకుంది...

"ఇలాంటి భోజనం అలవాటయితే కష్టం ఢిల్లీలో నాకు చప్పిడి తిండే "

"రేపు కదూ—నీ ప్రయాణం? మళ్లా వో రెండేళ్లు మొహం చూపించవు— ఉత్తరాలు రాసే సద్గుణం అసలే లేదు. అవునుగానీ హరీ. పెళ్లి వగైరా గురించి ఆలోచించావా? పాతి కేళ్లు దాటేసాయి గదా .." రాజు చేయి కడుక్కుంటూ అన్నాడు

"విజయ్ పెళ్లి తర్వాత నీకూ పెళ్లి మీద కోరికా?" హరి నవ్వేసాడు. గిన్నెలని సద్దు తున్న మహి వేళ్లు వణికాయి యధాలాపంగా మహికేసి చూసిన హరికామె మొహం పాలి పోయినట్టనిపించింది

"నేను పోయి పడుకుంటాను మహీ— మూడింటికి టీ పెట్టి లేపు, హరీ! మహి చద రంగం బాగా ఆడుతుందిరా, కావాలంటే ఆడుకోండి "

మహి చదరంగ బలాలు సద్దుతూ హరి కేసి చూసింది. " రేపెళ్ళి పోతున్నారా ? " హరి తలూపాడు "ఢిల్లీలో ఏం పని మీకు?" మహి ఎత్తు వేసింది.

"బిజినెస్ — బాబయ్యగారిది మేనేజ్ చేస్తాను ." హరి ఎత్తు వేసాడు. ఇద్దరూ మాటలాపేసి ఆటమీదే దృష్టి నిలిపారు. మహి నిజంగానే మంచి ప్లేయర్—జాగ్రత్తగా ఆడేరకం. హరి రాష్. డేర్ డెవిల్ ఎత్తులు వేసే ఆటగాడు. మూడవుతుంటే బలాలు కలిపేసారు నాలుగాటల తర్వాత మూడిం టిని హరి గెలిచాడు. 'మహి సుపీరియర్ ప్లేయర్ అయినా మహి కావాలని చాలా తప్పులు చిన్నచిన్నవి చేసింది. హరి కది తెలియలేదు.

ఇంతలో ఫోన్ మోగింది. మహి రిసీవర్‌ని అందుకుంది. "హల్లో ... పిలుస్తా నుం డండి ..." రిసీవర్‌ని చేత్తో మూస్తూ అంది "మీకే".

మహి చేతుల్లోంచి రిసీవర్‌ని అందుకుం టుంటే ఆమె వేళ్లు తగిలి ఉలిక్కిపడ్డాడు హరి. ఒక అమ్మాయి స్పర్శకి తన నరాలలాగ స్పందించి చాలా రోజులయింది...యిన్‌ఫాక్ట్— కొన్నేళ్లు అయింది...

రెండు నిమిషాలలో ఫోన్ పెట్టేసి మహి కేసి తిరిగాడు. "నాకేదో టెలిగ్రామ్ వచ్చిం దట, నేవెళ్ళి పోతున్నాను..." అన్నాడు.

"రాజుని లేపుతానుండండి ..." మహిని వారిస్తూ అన్నాడు హరి — " వాడి నిద్ర నాకు తెలుసు—లేపకండి—నేను..."

"పోనీ టీ తాగి వెళ్దురుగాని. అయిదు నిముషాల్లో పెడతాను ..." వద్దన్నాడు హరి...గుమ్మంవైపు కదిలాడు...మహి కూడా నడిచింది ... "మళ్లీ ఎపుడొస్తారు మద్రాసు ?" అంది.

"ఏమో . మహి — నన్ను గుర్తుంచుకుం టారా మీరు?" హరి కంఠం గంభీరంగా అయింది... మహి మౌనంగా తలాపింది.

"ప్రామిస్?" చిరునవ్వుతో అడిగాడుహరి.

"ప్రామిస్" చాచిన హరి చేతిలో తన చేతి నుంచింది మహి " థాంక్స్ " మహి చేతిని మృదువుగా నొక్కి వెళ్లిపోయాడుహరి.

హరి వెళ్లిపోయి చాలసేపయ్యాక కూడా మహి తన చేతిని వింతగా చూసుకుంటూ గుమ్మందగ్గరే నిలబడి పోయింది * *

ఢిల్లీలో కాలు పెట్టిన మరుక్షణం మహిని-ఆమె ప్రామిస్‌నీ హరిమరచిపోయాడు.

పాంగా బిజినెస్ గొడవలూ, సాయం త్రాలు సోషలైట్స్ ఎఫైర్లూ - అతనికి

మద్రాసుని గుర్తు చేసుకునేంత తీరిక లేదు—రాత్రిళ్ళు కలల్లో దూరంగా కనిపించే— వింత పేరుగల లేత నీలం గరారా అమ్మాయిరూపం అతనికి తెల్లవారగానే దూరమయి[illegible]ది.

జూన్‌లో – మృణాళిని అమెరికన్ ప్రొఫెసరుతో వెళ్ళిపోయింది — "నీకర్థమవుతుంది కదూ హరీ — నాకు నువ్వంటే యిష్టమే — కాని— అతను మిలియనీరు." అంది సింపిల్‌గా. హరికి అర్థమయింది. సుడిగాలి లాంటి ప్రేమ వ్యవహారం అంతమయిపోయింది. మృణాళిని స్వభావమే అంత అని హరికి తెలును. చీకాకుగా తోచింది జీవితం. మన శ్శాంతి కోసం మద్రాసు ట్రిప్ పెట్టుకున్నాడు...

తలుపు తెరిచిన మహి కేసి మొదటిసారిగా చూస్తున్నట్టు చూసాడు హరి... పాలిపోయిన మొహం... కళ్ళకింద నీలినీడలు... చిక్కిపోయింది. ఈ ఆర్నెల్లలో వొంట్లో బాగుండ లేదా ?

తనకేసి చూపిన మొహంలో విచారం — కళ్ళల్లో నిరాసక్తి — నిరాశ — గులాబీరంగు 'ఎలిఫెంటాలలో' చిక్కిపోయిన మహి చాలా అందంగా వుంది. వెనక్కి తిరిగి లోపలికి దారితీస్తున్న మహి మెడదగ్గర నుంచీ — ఎర్రబడిపోయాయి...హరి అది గమనించాడు..

విశ్శబ్దంగా వొకరి నొకరు చూసుకున్నారు... హరికి యిన్నాళ్ళకి తన జీవితానికో గమ్యం దొరికినట్టయింది. యిన్నాళ్ళూ ఎందుకు తెలియలేదా అనిపించింది— ఆర్నెల్లు వృధా చేసినందుకు తనమీద తనకే కోపం వచ్చింది. ఇప్పటికైనా తెలిసినందుకు ఆనంద మనిపించింది. మహి కిచెన్‌లోకి వెళ్ళిపోయింది...

హరికి మృణాళినీ — బిజినెస్‌లో సమస్యలు, అన్నీ దూరమయిపోయాయి. మహి అన్న పేరు ఉచ్చరించడానికి హరిలోని ప్రత్యణువూ తపించి పోతోంది. చాలా సంవత్సరాల తర్వాత— ఒక అమ్మాయిని తాకడానికీ — పిలవడానికి — యింత బాధపడ్డాడు హరి... ఈ ఆర్నెల్లలో అసలు మహిని తలచలేదనే ఆలోచన హరికి ఆశ్చర్యమని పించలేదు. రాత్రిళ్లు కలల్లో కన్పించడమూ ఆశ్చర్య మన్పించలేదు. తన లాంటి రాతిని—యింత విచిత్రంగా కదిలించగల శక్తి మహి కెలా కలిగిందా అన్న ఆశ్చర్యమూ కలగలేదు — ఇదంతా ముందే ఇలా జరుగుతుందని తెలిసినట్టు — ఇలాగే జరగాలని విధి

శాసించినట్టు తోచింది.

కాఫీ అందిస్తున్న మహి చేతులు వణకడం తృప్తితో గమనించాడు హరి. ఒక చేత్తో కప్పు అందుకుని, టేబిలు మీద పెడుతూ రెండో చేత్తో మహి చేతులని పట్టుకున్నాడు.

హరి గుప్పెటలోని మహి చేతులు వణుకుతున్నాయి- మహి కళ్ళలోని భావాల్ని చదివాడు హరి. ఆ ముక్కున మెరిసిన ముక్కు పుడకని, వణుకుతున్న పెదవుల్ని నొక్కిపెడుతున్న పంటిని పరిశీలించాడు.

"మహీ—ఐ హావ్ కమ్‌బాక్" ఆవేశంతో బొంగురు పోయింది హరి కంఠం.

మహి తలూపింది.

"మహీ—మహీ" .యింకో మాట రాలేదు హరినోట. మహి చేతుల్ని ముద్దు పెట్టుకుంటూ, ఆమె పేరుని వుచ్చరిస్తూ హరి— తను వెతుకుతున్న మనశ్శాంతిని పొందాడు— తుఫానుని క్షణాల్లో తప్పించుకుని. రేవుచేరిన నావ లాగుంది అతని మనసు.

"మహీ—ఐ లవ్‌యూ" అన్నాడు చాలా సేపయ్యాక. మహి హరి మెడ చుట్టు వున్న తన చేతుల్ని తీసే ప్రయత్నం చెయ్యలేదు—హరి భుజంలో మొహం దాచుకుని ఈ నిజాన్ని కల కాదని నమ్మించే ప్రయత్నం చేసింది.

ఈ ఆర్నెల్లూ—ప్రతిరోజూ, ప్రతిక్షణమూ హరిని తల్చుకుని, హరి తనని మరిచి పోయాడని బాధపడి, హరిని ఆధునాతనంగా ఉన్న అమ్మాయిల చేతులలో ఊహించుకొని తనని తను చిత్రవధ చేసుకుంది వ్వూ వచ్చినపుడు— హరి పేరు కలవరించి—అన్నగారికి దొరికి పోయింది.

రాజు గంభీరంగా అన్న మాటలు గుర్తుకొచ్చాయి. "మహీ—హరి మంచివాడే—కాని అనుభవమున్నవాడు—ఒక అమ్మాయితో స్థిర పడే రకంకాదు—నువ్వింకా చాలా చిన్నపిల్లవి— నీ ముందర చాలా జీవితం పరుచుకుని వుంది. హరికంటే అందమైన వాళ్ళూ చాలా మంది వున్నారు. హరిని మరిచిపోమ్మా నిజంగా ప్రేమలో పడే వయసు కాదు నీది..."

తర్వాత మహి కోసం పార్టీలు యివ్వసాగాడు రాజు. ఎందరెందరో అబ్బాయిలు — రెండుసార్లు డేటింగ్ ప్రయత్నించింది—ప్రతి అబ్బాయీ అతడి కాంప్లిమెంట్లూ — మహి హృదయంలోని హరి రూపాన్ని మరింత బలంగా ముద్రించారు—లోకమంతా హరి—హరి —హరిగా — యింకో ప్రపంచమే లేకుండా పోయింది—ఇపుడు—ఇపుడేమో--ఇది

"ఈ ఆర్నెల్లలో నేను గుర్తు కొచ్చానా మీకు?" మహి మృదువుగా అడిగింది — హరి భుజం మీది తలని తియ్యకుండా "ప్రతిరాత్రి కల్లో కొచ్చేదానివి" నిజం చెప్పాడు హరి. "మహీ—నన్ను పెళ్ళి చేసుకుంటావా ?"

మహి బుగ్గ లెర్రబడాయి. "అన్నయ్య నడగండి" అంది.

వెనక్కి తిరిగి వెళ్ళిపోబోయిన రాజు — "ఏమిటి నన్నడగడం?" అన్నాడు. మహి హరి చేతుల్ని విడిపించుకో బోయింది. హరి వదల్లేదు. "మా పెళ్ళికి పర్మిషను"అన్నాడు మహి గడ్డంమీద తలానృకుని రాజు కేసి చూస్తూ.

"ఇచ్చేశాను." రాజు వెళ్ళిపోయాడు "ఐదు నిముషాలు టైమిస్తున్నాను" అంటూ "థాంక్స్ రాజూ." అనేసి— వంగి మహిని ముద్దు పెట్టుకున్నాడు హరి. "మహీ ! ఐ హావ్ కమ్ హోమ్. నే తిరిగి వచ్చాశానోచ్" అన్నాడు — మహి చెవిలో.

"వెల్కమ్ హోమ్" అంది మహి. వంగి మెడచుట్టూరా తిరిగేలా చేతులు చాచుతూ !

*

ఫౌంటెన్ పెన్ సిరా

సిరా తయారు చేయుటానికి కావలసిన వస్తువులు.

ఇండిగో కార్మిను రంగు $\frac{1}{2}$ అవున్సు, ఫెర్రసు సల్ఫేటు $1\frac{1}{2}$ అవున్సులు, అమ్లా 9 అవున్సులు, సల్ఫ్యూరికామ్లము 25 చుక్కలు, నీరు 40 అవున్సులు, లవంగ చూర్ణము 1 డ్రాము

తయారుచేయు విధానము.-అమ్లా, లవంగ చూర్ణమును ఒక పాత్రలో వేసి 40 అవున్సుల నీటిని దాంట్లో పోసి కలపాలి. ఈ ద్రవాన్ని జాగ్రత్తగ ఇంకొకపాత్ర లోనికి వడపోయాలి. ఈ వడపోసిన ద్రావణమునకు $1\frac{1}{2}$ అవున్సుల ఫెర్రసు సల్ఫేటు ద్రావణమును పోసి బాగ కలియపెట్టాలి. కొన్ని నిమిషములు అయిన తరువాత 25 చుక్కల సల్ఫ్యూరికామ్లమును చుక్కలు చుక్కలుగ ఈ ద్రావణములో పోసి కలియపెట్టాలి. చివరకు $\frac{1}{2}$ అవున్సు ఇండిగో కార్మిను రంగు కలిపి రెండు మూడువారాలు కలుపకుండా మూతవేసి ఉంచాలి. తరువాత ఆ ద్రావణమును వడబోసినచో నిర్మలమైన సిరా వస్తుంది.

ఇ. శివుడు.


దళిత్ పాంథర్‌లు

'దళిత్' ఏమిటి? 'పాంథర్' ఏమిటి? 'పథేర్ పాంచాలీ' లో 'పథేర్' లాగ 'పాంథేర్' అనే మాటని ఇంగ్లీషులో తప్పుగా చదువుతున్నామా?

ఇటువంటి సందేహాలు, ఈ మధ్య బొంబాయి నుంచి వచ్చే వార్తలని చదివిన వారికి కలుగుతూనే ఉంటాయి!

'దళిత్' అంటే అంత కష్టం లేదు. అణచి వెయ్యబడిన, అన్యాయానికి గురి అయిన అని ఈ మాట సూచిస్తుంది.

'పాంథర్' అనేది ఇంగ్లీషు మాట. దీనికి 'పులి' అని అర్థం చెప్పవచ్చు.



'దళిత పులుల' రాజాదాలే

అమెరికాలో 'బ్లాక్ పాంథర్'లు లేక 'నల్ల పులు'లనే పేరుగల నీగ్రో 'సంఘం' ఉంది. అది నీగ్రోల హక్కుల కోసం పోట్లాడుతుంది.

పులుల సంఘం

ఈ పేరుని చూసి ఆకర్షింపబడిన రాజా ధాలె, నామ్‌దేవ్ ధాసాల్ జె. ఎస్. పవార్‌లు భారతదేశంలో కూడా 'దళిత' జాతుల కోసం ఒక 'పులుల' సంఘాన్ని మొదలుపెట్టటానికి నిశ్చయించుకున్నారు. వారి నిర్ణయం ఫలితమే 'దళిత్ పాంథర్' లేక 'దళిత – పులుల' సంఘం.

ఇది వడాలాలోని సిద్దార్థా హాస్టలులో 1971 లో జన్మించింది. ఈ సంఘానికి 'వాణి'గా 'విరోధ్' అనే పత్రిక ఒకటి అవతరించింది. దీనిని శ్రీ నామ్‌దేవ్ ధాసాల్ స్థాపించారు.

దళిత పులులకి అయిదుగురు 'మంత్రులు' ఉన్నారు. పయిన చెప్పిన ముగ్గురు కాక శ్రీయుతులు భాయి సంగాలె, అవినాష్ మహాత్ కర్‌లు కూడా మంత్రులే.

జనవరి 5 వ తారీఖునాడు బొంబాయిలోని వోర్లీలో పులులు ఒక సభ జరుపుకుంటూ ఉండగా పోలీసు దావాలలో నుంచి రాళ్ళు వచ్చి వాళ్ళమీద పడ్డాయట; అసలు సభ ఎందుకు జరిగిందంటే, బొంబాయి ఉప ఎన్నికని బహిష్కరించాలని దళిత వ్యాఘ్ర ప్రముఖులు అన్నారుట; రాళ్ళు ఎందుకు పడ్డాయంటే, రాజాథాలె కొందరు 'హిందూ' దేవుళ్ళని అవమానపరుస్తూ మాట్లాడారుట...

ఈ సంఘటనతో 'దళిత్ పాంథర్' లు వార్తలలోకి ఎక్కారు.

దళిత్ సత్తా

వాళ్ల ఆశయాలు, ఆదర్శాలు, లక్ష్యాలు ఏమిటి?

* కుల వ్యవస్థని నిర్మూలించటం

* అణచి వెయ్యబడిన వారితో సమయిక్యతని తీసుకురావటం

* ఇటువంటి వారిని ఉద్ధరించటం

* 'దళిత్ సత్తా' అనే పేర పిలి ప్రభుత్వం నెలకొల్పటానికి పూనుకొనటం

దళిత్ పులుల సంఘంలో 90,000 మంది సభ్యులు ఉన్నారుట. (వీరిలో 80 శాతం బుద్ధ భగవానుడి మతస్థులు) ఒక్కొక్కరూ ఒకరూపాయి చందా ఇస్తారుట.

(48వ పేజీ చూడండి)

మినీ ఇంటర్వ్యూ



'నన్ను మీారు గుర్తుపట్టలేదా? ...' అంటూ ఆశ్చర్యపడింది ఓ అమ్మాయి. ఆ మధ్య జరిగిన పాటల పోటీలలో బహుమతులు అందుకొన్న ఆ అమ్మాయిపేరు వాణీ మిత్రభాను. కళాశాలలో బి. యస్‌సి. చదువుతోంది.

'నాకు హిందీ సినిమాలంటేనే యిష్టం! తెలుగు సినిమాలు మరీ చెత్తగా వుంటున్నాయి!... కాపీసినిమాలు మరీ ఎక్కువై పోతున్నాయి!' అంది సినిమాలగురించి మాట్లాడుతూ.

'మనదారిన మనంపోతే ... ఎడ్‌సైడ్ రోమియోలు ఏంచేస్తారు?...' అని అడిగింది.

'పిల్లల అభిరుచులు, ఆశయాలు తెలుసుకొని వారి యిష్టప్రకారం పెద్దలు నడిస్తే... చాలా బాగుంటుంది! విద్యార్థీ, విద్యార్థినుల మధ్య స్నేహం పెరగాలంటే... కో ఎడ్యుకేషన్ చాలా అవసరం!' అనుకుంటున్నది 'మంచి గాయని' కావాలన్నదే నా కోరిక! పై చదువులు చదవాలన్నదే నా ఆశయం! సిలన్ రేడియోలో సినిమాపాటలు వినడం నా హాబీ!' అని చెప్పిన వాణీమిత్రభానుకి హేమమాలినీ, ధర్మేంద్ర అభిమానతారలు.

(గీతా ఫీచర్స్)



పైసా

అసల్నిద్రెరుగని పట్నం బద్ధకంగా లేచింది!

మొదటి ట్రిప్పు సిటీబస్సులు బర్ బర్రున గలీజుగా వున్న వీధులను అలవాటుగా త్రొక్కుకుంటూ, గోతులను ధైర్యంగా దాటుకుంటూ బయలుదేరాయి!

సూర్యుడు ఛండాలంగా వున్న రోడ్ల మీద తన కిరణాలను ప్రసరించడానికి బద్ధకిస్తున్నట్లు యింకా — లేవలేదు...

పాలసీసాతో— "మిల్క్ బూత్" చేరాడు శివం — అప్పుడే 'బూతుల' గోల వినబడుతున్నది. కొట్టుకు ఛస్తున్నారు చూడటానికి ఛస్తున్నట్లున్న బక్కజనం — "క్యూలాంటి" గుంపుగా నిలబడి, కలబడి, ఎగబడి — పాల సీసాల కోసం యిద్దైపోతున్నారు.

పాల కుర్రాడు ఏమీ ఇద్దైపోకుండా తాపీగా డబ్బులు, సీసాలు కూడా యిటువి అటూ, అటువి యిటూ మార్చుతున్నాడు.

శివం — 65 పైసలిచ్చి రెండు పైసలు కావాలన్నాడు. ఇది మామూలే. పాల కుర్రాడు రెండు పైసలకి కక్కుర్తిపడే శివాన్ని చూట్టానికి యిష్టపడక — తతిమ్మా బేరాలకు చెయి చాచాడు. శివం రెండు పైసలు వదల్లేదు—యిదీ మామూలే!

"లెగుబాబూ! పైసాదేంటి! దాంతో ఏవరు మాత్రం మేడలు గట్టాలా?" అంటూ పని మనిషి అప్పాయమ్మో, సూర్యకాంతమో, చంద్రరేఖో, ఎవరో ఒకరు శివాన్ని యీసడించి, అరుసీసాలో, పది సీసాలో తీసుకునేందుకు ముందుకు తోసుకురావటం కూడా మామూలే..."

కక్కుర్తి 'శివం'గా పదిమంది కళ్లలో పడ్డ శివం కూడ పాలసీసాతో తిరిగిపోతూ —

"అవును పైసాలతో మేడలు గట్టార్రా? ఏం? ఎవరు మాత్రం?" అనుకుంటూ యింటి మొహం పట్టాడు

కిళ్లీ కొట్టుమీద పేపర్లప్పుడే వ్రేలాడదీస్తున్నాడు సోంబాబు. రాత్రి ఓపెనింగ్, క్లోజింగుల మీద చాలా అర్జంటుగా మాట్లాడుతున్న సోంబాబుకి శివం లాంటి మనుషుల మీద పెద్ద యింట్రస్టు లేదు- ఒక పేపరు తీసుకుని తిరగేసి సగం చదివేసి కాని యిప్పుడు శివం అదో "జబ్బు".

మళ్లీ యిక్కడా అంతే శివం — హెడ్ లైన్సు చూసి నచ్చితేనే కొంటాడు పేపరు; కాని యిరవై పైసలిస్తే రెండు పైసలు తిరిగిరావనే భయంతోనే ..డబ్బులు తీసిస్తాడు. — సోంబాబుకి. రెండు పైసల్లాంటి చిన్న చిల్లర యివ్వాలంటే బద్ధకం ... దాంతో మేడలేం కట్టాడా? ఏం? కానీ శివం కక్కుర్తి శివం కక్కుర్తేగా ... ఖారాకిల్లీ సొంతంగా కట్టుకుని అప్పుడే వేసుకున్న సోంబాబు దాన్ని తాపీగా నములుతూ "లేదు చిల్లర... పోనీ... యిల్దామంటే చాకలేట్ లైదు పైసలే,వొక్క పోళీ అంతే..." నని ఉమిసి అటు తిరిగి మరో పనిలో మునిగిపోతాడు.

దుఃఖపడుతూ శివం యింటికి చేరుకుని "పైసాలెలాగా పోతాయి పాలకి మనిషిని పెట్టుకుందామే...అంటే వినవు. రోజూ నన్నే తోలుతావు" అని భార్యమీద అలవాటుగా విసుక్కుని పేపరు తుణ్ణంగా చదవటానికి — వీలైన చోటుకు 'చెంబట్టుకొని' పోతాడు.

సిగరెట్లు కొనుక్కుందికి భయం — పైసా పోతుందనే ... అగ్గిపెట్టె కొనాలన్నా హడలే, చిల్లర దగ్గర మోసంచేసి ఓ రెండు పైసలు దిగవిడ్చుకుంటారేమోనని! శివానికి! "పైసాలతో మేడలు కట్టుకుంటారా? ఏం?" అనుకుంటూనే బస్ కండక్టర్ని రావలసిన మూడు పైసలు అడక్కుండానే దిగిపోయి బస్సు...దుఃఖపడుతూనే ఆఫీసులో కూలబడ్డాడు. మూడు పైసలు అడిగివుంటే పోయేది ... అని పశ్చాత్తాప పడతాడు. అడిగితేకండక్టర్ విసుక్కుంటాడు—"నీ పైసాలతో మేం మారాజుల మవుతామటయ్యా" అంటాడు...సణుక్కుంటాడు ... "కక్కుర్తి రాస్కెల్! యీ దేశానికి నువ్వే చీడపురుగువి" అన్నట్లు చూస్తాడు...భయపడి శివం ఇక చిల్లర అడగడు ...

పోనీ చిల్లరే వుంచుకుందామా? అంటే ...ఏదీ వేంకటేశ్వరస్వామి హుండీలో కూడా మూడుపైసలు, రెండుపైసలు లేకుండా పోయాయ్. పైసలే లేవు! వాటిని ఎవరికైనా యివ్వాలన్నా "ముష్టి పైసలా?" అంటారని భయం!

శివం రైలుస్టేషన్కెళ్లి వాళ్ల శ్రద్ధకున్ని రిసీవ్ చేసుకోడానికి పర్మిషన్ కాగితం పారేసాడు. చిల్లర జేబులో వుందాని తడుముకున్నాడు...లేదు అటెండర్ నడిగాడు."కాఫీ త్రాగితే హోటల్ వాడ యిస్తాడు సార్!" అన్నాడు వాడు— రెండు పైసల అదాకోసం ముప్పైయిపైసలు క్షవరమా?—వద్దులే" అనుకుని—రైల్వేబుకింగ్ కౌంటర్లోనే అడిగేడు... "చిల్లర తీసుకురావాలి... ఆ మాత్రం తెలీదా? అన్నాడు క్లార్కు. లెంపలు వేసుకోడం మినహా తతిమ్మా వినయమంతా ప్రదర్శించి, సామాన్యుని పోట బ్రిటిష్ వాళ్లు వొదిలిపోయిన స్టాటస్ సింబల్ అయిన 'ఇంగ్లీషులో' "సారీసార్! ఐ యామి నే హర్రీ" అన్నాడు శివం. "ప్లాట్ఫారం టిక్కెట్ ఒక్కటే పారేశాడు క్లర్క్—నీ హర్రీ ఖరీదు 5 పైసలు ఫో! అన్నట్టు...

సీరియస్గా 5 పైసలు బాకీ ఆ టిక్కెట్ మీద రాయి అనాలనుకుని— ఛీ! ఛీ! నా 5 పైసలతో ప్రొద్దున అప్పాయమ్మ చెప్పినట్లు వాడేం మేడలు కట్టుకుంటాడా? అనుకొని; రైలింకా రాకపోయినా —పరిగెత్తి, పరిగెత్తి పోయి ప్లాట్ఫారమ్ మీద రొప్పుకుంటూ ఆగాడు శివం — లేకపోతే

మాణిక్యం లాంటి ఫ్రెండు ఎవడైనా 'పిరికి సన్యాసీ! 5 పైసలు వసూలు చేయ లేకపోయావా ?'' అవి నిలదీసి వేళాకోళ మాడితే!— అబ్బే! అవతల రైలుకోసం తప్ప, ధైర్యం లేక కాదు అని చెప్పొద్దూ?...

రైలు లేటుగా వచ్చింది. అదృష్టం బాగుంది షఁడకుడు రాలేదు... శివం కొంచెం ఆనందంగా బయటకొచ్చాడు! అందరూ అన్నివేపులా పరిగెడుతున్నారు... పగిలి పోయిన దీపాలున్నచోట చీకటి చార లెక్కువవు తున్నాయి!—

శివాని కన్నీ మేడలే కనపడుతున్నాయి ... ప్రొద్దున్నే ఆఫీసుకొస్తున్నప్పుడు వాళ్లపాప ''లిటిల్ డ్రాప్స్ ఆఫ్ వాటర్ మేక్‌ద మైటీ ఓషన్'' అని చదువుతున్న పద్యం అప్పు డసలు విన్నట్లేలేదు ... గాని యిప్పుడు — పాప తన చెవిలోనే చదువుతున్నట్లు వినపడు తున్నది...ప్రొద్దున్న అయిదు నిమిషాలు అల వాటు ప్రకారం ''ఆలీసంగా'' బయలు దేర్తాడు కనుక మనసంతా గడియారం ముళ్లమీదే వుంటుంది—ప్రతికొట్టు గడియా రం—ప్రతివాడి చేతి గడియారం చూస్తూం టాయ్ కళ్లు ... తాపీగా వెళ్లే గడియారాలు రైటువిపిస్తాయి కూడా! — ''పైస కోసం కక్కుర్తిపడకపోతే ... మరి యీ మేడలన్నీ కటే వాళ్లు ఎలాకడ్తారేప్? — ఛ! ఛ! ఎన్ని పైసలైతే యింతలేసి మేడలు ?'' కాని — తన క్లాస్‌మేట్ లెనిన్‌బాబు అన్నట్లు—తాజ మహల్‌కి [శ్రీ శ్రీ అన్నాడా ? ... ఏమో శివంతో మాత్రం వాళ్ల ఫ్రెండ్ లెనిన్‌బాబే అన్నాడు — లెనిన్‌బాబు అప్పట్లో సి. పి. ఐ. నాయకుని కొడుకు... యిప్పటి వైనం తెలీదు] రాళ్లెత్తిన కూలీలెవరోయ్?— అనుకున్నాడు శివం. ''అట్లాగ యీ మేడలకి పైసలెత్తిన అర్భకులెవరోయ్?''

''కరప్షన్'' అనుకున్నాడు కోపంగా... ప్రతి మేడలోనూ యిన్నో అన్నో అక్రమంగా మిగుల్చుకున్న దమ్మిడీలుండాలని పించింది!

శివం పెదాలమీద — వోహో! పరమ రహస్యం కనిపెట్టిన బోధిసత్వుని మొహం లాంటి చిరునవ్వు వెలసింది! ''యురేకా!'' ఈ మేడలన్నీ మిగుల్చుకున్న పైసాలతో కట్టారన్నాడు బైటకే... మళ్ళీ తన మాట లెవడూ వినలేదు కదా! అని చుట్టూరా చూసుకున్నాడు శివం. ఎవడిక్కావాలీ మాటలు? సినిమాకి టైమైపోతోంది — మూడు చక్రాల బండ్లమీద పబ్లిసిటీ ''లౌడ్ స్పీకర్‌లు —'' రాహో! రాహో! లేత వయసు గల సిన్నవాడా ?...'' అన్నీ హొత్తమన్నావా? కత్తుల రత్తయ్యా!'' అని దంచేస్తుంటే యీ 'శివం' గాడి మాటలు! ఎవడిక్కావాలి?


శివం యిల్లు తాపీగా చేరుకున్నాడు — సూర్యుడరజంటుగా అస్తమించేపొడవి విసు క్కుంటూ!

ఇల్లాలు మరికొంచెం పచ్చడి వడ్డిస్తూ ''యీ పద్దెనిమిది పైసలు, 63 పైసలు, 8 పైసలు, 17 పైసలు లాంటివన్నీ ఎత్తి పారేసి సుబ్బరంగా పావలాలు, యిరవై పైసలు చేస్తేతప్ప మీకు పైసాలతో దొంగ మేడలు కడ్తారన్న వర్రీ పోదండీ!'' అన్నది—


తథాస్తు అన్నారెక్కడో సోషలిస్టు దేవ తలు! కూరలేని పచ్చడి మెతుకులు తిన్న శివం ''పొదుపు'' 'పొదుపు' — అంటున్న రేడియో నోరు మూసేస్తాడు — కాని ప్రక్క వాళ్ల రేడియో నోరెలా కడ్తాడు ?

పాప '' లిటిల్ డ్రాప్స్ ఆఫ్ వాటర్ '' పద్యం దంచేస్తున్నది.

శివం—కలత నిద్దర్నుంచి, నగరం దొంగ నిద్ర నుంచి మేల్కొనేసరికి—అబ్బబ్బ ''రోత







పైసా

రోత", "కొరత కొరత" అలాగే వున్నాయి గాని! సోషలిస్టు దేవతలు కనికరించారు! — శివం పాలకి, పత్రిక్కి, ప్లాట్‌ఫారమ్ టిక్కెట్‌కి, అగ్గిపెట్టెకి, సిగరెట్‌కి, బస్‌కి — బ్రతుకులో దేనికీ డబ్బులిచ్చి రెండు పైసలు



లేదా ఒక పైసా కోసం చేజాచనక్కర లేకుండా, అన్నీ దగ్గరగావున్న రౌండ్ ఫిగర్స్ లోకి పర్దేశారు "గవర్నమెంటోరు". వాళ్లకి పూర్ణాంకాలంటే యిష్టం.

శివం మరో సోషలిష్టు సాయంకాలం — సూర్యకిరణాలలో సంధ్యాక్రీడలాడుతున్న మేడలవేపు చూస్తూ —"పోనీలే యికమీదట దొంగ చిల్లర పైసలు, అందులోకీ నా చిల్లర పైసలతో యెవ్వరూ మేడలు కట్టక్కర్లేదు" అనుకున్నాడు! మళ్లీ అతని పెదాలపైగల చిరునవ్వులోని మెరుపు యీ సారి కూడా తళుక్కుమందిగాని దాన్నెవడూ చూడలేదు. సినిమా బ్యానర్‌మీద కొండంత సెక్సప్పీలు గల వాల్‌పోస్టర్‌నే ట్యూబ్‌లైట్‌ల కాంతిలో అంతా చూస్తున్నారు. శివంకూడా యింతో అంతో సోషలిష్టే కనుక—పైసాలివ్వకుండా దొరికే — ఎంటర్‌టైన్‌మెంటు టేక్సు లేకుండా దొరికే ఆ 'బ్యానర్ సుందరి'ని చూడ్డానికి నడక సాపీ చేశాడు...

ఒక గొప్ప అమెరికా న్యాయమూర్తిని ఒక స్నేహితుడు తన పెళ్లి జరిపించమన్నాడుట. జడ్జిగారు తనకి అధికారం లేదన్నాడుట.

"జడ్జికి అధికారం లేదా? అదేమిటి?" అని ఆశ్చర్యపోయాడు స్నేహితుడు.

"అవునుమరి, చట్టం ప్రకారం వివాహం నేరం!" అని న్యాయమూర్తి నవ్వుతూ సమాధానం ఇచ్చాడు.


నేను, గోపాలం బాల్య స్నేహితులం.

ఒకే ఊరిలో పుట్టి పెరిగాం. గోపాలం విజయవాడలో గుమాస్తాగా పనిచేస్తున్నాడు. ఇద్దరం ఒకే స్కూల్లో ఎస్. ఎస్. ఎల్. సి. వరకు చదివిన తరువాత, వాడికి గుమాస్తాగా విజయవాడలో ఉద్యోగం లభించడం, నేను చదువు మానుకొని, మా గ్రామంలోనే పొలాలు చూసుకుంటూ స్థిరపడి పోవడం జరిగింది. వాడికి నెలకోమారు మా ఊరొచ్చి, రెండు మూడు రోజులు గ్రామంలో గడిపి వెళ్ళటం పరిపాటి

మాది ఏలూరు దగ్గర దెందులూరు గ్రామం. ఏలూరుకి నాలుగు మైళ్ళదూరంలో ఉన్న దెందులూరుకి, జి టి. రోడ్ మీదనే ప్రయాణం. డైరెక్టు బస్సు కాకపోతే, రోడ్డు మీద బస్సు దిగగానే, ఇంకోమైలు, మైలు న్నర వూర్లోకి నడవాలి. ఏలూరు టౌన్ నుండి బస్ సర్వీసు గంట గంటకీ వున్నా, రాత్రి తొమ్మిది గంటలకే ఆఖరిబస్సు బస్సుల కంటే, ఆ గ్రామస్థులు సైకిళ్ళ ఎక్కువగా ఉపయోగించుతారు. ఆ రోజు ఉగాది పండుగ. ఉదయం 9 గంటలకల్లా పొలం వెళ్దాం అని బయలుదేరుతుండగా, గోపాలం వచ్చాడని తెలిసి, వాడ్ని చూసి వెళ్దాం అని వాళ్ళింటి కెళ్ళాను.

నేను వాళ్ళ ఇల్లు చేరేసరికి, వాళ్ళ నాన్న బయటికివెళ్తూ ఎదురయ్యాడు. "ఏమండీ మామయ్యగారూ, గోపాలం వచ్చాడటగా" అంటూ లోపలికి వెళ్ళాను. వాడు మంచం మీద పడుకుని, ముఖం వరకు దుప్పటి కప్పుకుని ఉన్నాడు. "ఏరా తొమ్మిది గంటలయినా ఇంకా పడుకొనే ఉన్నావ్" వాడి కెదురుగా ఉన్న కుర్చీలో కూర్చుంటూ అడిగాను. "ఇవేళ ఉదయమే ఐదు గంటల కొచ్చాను. కొంచెం జ్వరం తగిలినట్లుందిరా" అని జవాబిచ్చాడు గోపాలం. వాడి మాటవిని ఒళ్ళు ముట్టుకుని చూశాను. జ్వరం తీవ్రంగాఉంది. వాడిమాట నూతి అడుగునుంచి వచ్చినట్లు చాలా నెమ్మదిగాఉంది చలికిలాగుంది కొంచెం వణుకుతున్నాడు! వాడి చూపుల్లో కనిపించిన భయాన్ని కనిపెట్టిన నేను "ఏరా అసలేం జరిగింది"? అడిగాను, అసలు సంగతేమిటో తెలుసుకోవాలని. వాడు చెప్పింది విని అంతులేని ఆశ్చర్య పడ్డాను.

గోపాలం ఆఫీసులో పని ఎక్కువ ఉండటం వలన, సాయంత్రం 8 గంటల వరకు ఆఫీసులో పనిజేసి, స్నానం భోజనం వగైరా ముగించి, రాత్రి విజయవాడలో బసెక్కి ఏలూరు చేరేసరికి రాత్రి 12. 30 గంటలయింది. ఆ ఊళ్ళోనే ఉన్న వాళ్ళ బాబాయ్ గారింటికి వెళ్ళి, ఆయన సైకిలు తీసుకొని, ఏలూరు పట్టణ సరిహద్దులు దాటగానే, సైకిలు వేగంగా నడపడం మొదలు పెట్టాడు. అదిరాత్రి ఇంచుమించు ఒంటిగంట ప్రాంతం. అమావాశ్య దాటి 7, 8 రోజులు కావడం వలన సన్నటి వెన్నెల దారి సరిగానే కనిపించేలా చేస్తుంది. కాని ఎదురుగాలి. గోపాలం సైకిలు ప్రయాణానికి కొంచెం ఇబ్బంది అయింది. సైకిలు త్రొక్కడం వలన కలిగే శ్రమ వలన



ఆ రాత్రి ఉండి వెళ్ళమని ఆయన చెప్తున్నా వినిపించు కోకుండా, ఉగాది పండుగకు ఉదయమే ఇంటిదగ్గర ఉందామనే ఉద్దేశ్యంతో రాత్రికి రాత్రే దెందులూరికి బయలుదేరాడు

గోపాలం సహజంగా పిరికి వాడు కాదు వాడికి దెయ్యాలన్నా, గియ్యాలన్నా నమ్మకం లేదు సరికదా, "ఏడిశావ్, దెయ్యాలా? ఇంకేమైనానా?" అంటూ ఎదురుప్రశ్న వేస్తాడు. అలాంటి గోపాలం సైకిలుమీద బయలుదేరి, చిరుచెమట పట్టింది.

నోరు కొంచెం ఎండి, మంచినీళ్ళయినా త్రాగి బయలు దేరాను కాదు, అనుకుంటున్న గోపాలానికి, సైకిలు వెనుక క్యారియర్ సీట్ మీద ఎవరో కూర్చుని ఉన్నట్లు అనిపించింది.

సైకిలు మరింత ఇబ్బందిగా కదులుతున్నట్లు గ్రహించాడు. ఏమిటా అని వెనుకకు చూసిన గోపాలం గుండె ఒక క్షణం

దెయ్యం మంచి

ఆగి కొట్టుకోవడం మొదలయింది !! ఆ క్షణంలోనే గోపాలం వళ్లంతా చెమటలు పట్టేసింది. ఒక నల్లని ఛాయ, ఎర్రని కనుగుడ్లతో తీక్షణమైన వాడి చూపుల్తో, తన ముఖం ముందుకి దాని ఇనుప హస్తం లాటి చేతిని చాపింది ! ఇనుప అరచెయ్యి, ఉక్కుగోళ్లా అదీ... భయంతో గుండెలు జారిపోయాయి !

అది మరి ఆడదో, మగదో, దయ్యం మాత్రం అయివుంటుందనిపించింది గోపాలానికి ! తనకు తెలియకుండానే సైకిల్ వేగం హెచ్చింది. కొంచెం దూరంలో, రోడ్డు ప్రక్కనే ఒక చిన్న బుడ్డిదీపం కనిపించింది. అక్కడ ఒక గుడిశ, దాని ప్రక్కన ఒక చిన్న కొట్టు ఉన్నట్లు జ్ఞాపకం. సిగరెట్లు, సోడాలు అక్కడ దారిని పోయేవారి నిమిత్తం అమ్మబడతాయి. ఆ అర్ధరాత్రి సమయంలో, ఆ కొట్టు తెరిచి వుంటుందనే ఆశ ఎవరికీ కలగదు. అయినా, కూడదీసుకున్న ధైర్యంతో, గోపాలం ఆ గుడిశదగ్గరకు చేరాడు. ఆశ్చర్యం, కొట్టు తెరిచేవుంది. గోపాలం గుండె కొంచెం కుదుటపడింది. గుడిసెలో, బుడ్డిదీపం ముందు కూర్చున్న ఒక ముసలి తాతను చూసి. "తాతా సోడా ఒకటి ఇవ్వు" అంటూ సైకిల్ స్టాండ్ వేశాడు గోపాలం. సోడా త్రాగి, తనకి కలిగిన భయాన్ని పోగొట్టుకోవాలనేమొ, తాతకి తాను చూసిన విశేషం పూర్తిగా చెప్పి, జేబులోని చిల్లర ఐదు పైసలు తీసి ఇవ్వబోయాడు. అంతలో, అదే భయం కలిగించే ఎర్రని కళ్లు, అదే తీక్షణమైన వాడి చూపుతో, తాత "ఇందాక నీవు చూసింది ఈ చెయ్యేనా ?"

అంటూ తన హస్తాన్ని గోపాలం ముఖం ముందు పెట్టాడు. గోపాలం గుండె ఝల్లుమంది. కాళ్ళు వణికాయి అనుమానం లేదు అదే చెయ్యి; తనని మింగవస్తున్నట్లున్న చెయ్యి...దాంతో కళ్ళు తిరిగి సొమ్మసిల్లిపోయాడు భయంతో. మెలుకువ వచ్చి చూసేసరికి టైము సుమారు ఉదయం నాలుగు గంటలయింది అక్కడ గుడిసె లేదు, ఏమీలేదు అటుగా వెళ్తున్న ఒక లారీ డ్రైవరు, క్లీనరు, వివరాలడిగి తెలుసుకొని ఆశ్చర్య పోయారు. ఇదీ గోపాలానికి జ్వరం రావడానికి కారణం !!

ఆ తరువాత రెండు రోజులకి గోపాలం జ్వరం తగ్గింది. ఒంట్లో స్వస్థత చేకూరిన తరువాత, ఐదు రోజులకి గోపాలం తిరిగి విజయవాడ బస్సులో వెళ్లి పోయాడు వాడున్న ఆ ఐదురోజులు, ఎప్పటి మాదిరిగానే మేము మా పొలాల్లో, తోటల్లో తిరిగాం ఈ ఐదు రోజులూ, మేము ఈ దెయ్యం విషయంలో అనేకమైన చర్చలు చేసుకున్నాం. గోపాలానికి ఈ అనుభవం కలగక పూర్వం మాదిరి, "దెయ్యాలు లేవు" అని గట్టిగా చెప్పలేక పోయాడు. వసగటం ప్రారంభించాడు.

అసలు దెయ్యాలు ఉన్నాయో లేదో ఎవరికీ సరిగ్గా తెలియదు. ఈ విషయాన్ని సైన్సు కూడా పూర్తిగా ఈ నాటికీ తేర్చి చెప్పలేదు. రాత్రులు గజ్జెల మోత, లంకెబిందెలు కథలు, మొదలైనవి చాలా భయం కలిగిస్తాయి

రాత్రులు ఒకోసారి వినవచ్చే గజ్జెలచప్పుడు, పురుగులు చేసే చప్పుడు మాత్రమే అంటుంది సైన్సు. గ్రామాల్లో, దెయ్యం పట్టి చచ్చిపోవడం గురించి కథలు కథలుగా చెప్పుకుంటారు అదేంకాదు, బ్రెయిన్ ఫీవర్ వల్ల ఒక వ్యక్తి అదోక తీరులో ప్రవర్తించడం, ఆఖరికి చచ్చిపోతే, దయ్యం పట్టి చచ్చిపోయాడు అనుకోవడం, పొరపాటు అంటుంది సైన్సు. ఇలా సాగాయి మా చర్చలు. ఏది ఏమైనా, ప్రతి మనిషి పైకి "దయ్యాలా ? సింగినాదమా??" అంటూ చీకట్లో, మానవ సంచారానికి దూరంలో ఉన్నట్లయితే, దెయ్యాల ఊహల్తో భయపడుతూనే ఉంటాడు ! చీకట్లో చిన్న చెట్టే రాక్షసిలాగ, లేక ఏ రాయిగానీ, ఒక వింత వస్తువులాగ అగుపిస్తుంది — ఒప్పుకున్నాడు గోపాలం. ఆఖరికి వాడు విజయవాడ వెళ్లిపోయే రోజు వరకూ ఇవే విషయాలు మళ్లీ మళ్లీ మాట్లాడుకున్నాం !.

ఆ తర్వాత సుమారు నాలుగు నెలలకు నేను ఏలూరు వెళ్దాం అని బస్సుకోసం ఎదురు చూస్తున్నాను. సాయంకాలం ఇంచుమించు ఆరు గంటలు కావచ్చింది. ఒకే సమయంలో రెండు బస్సులు వచ్చి ఆగాయి. ఒకటి పైనుంచి వస్తూ ఏలూరు పోయేది. రెండోది ఏలూరు నుంచి వస్తూ, తాడేపల్లి గూడెం పోయేది. నేను ఏలూరు వెళ్తున్న బస్సు దగ్గరికి పరుగెత్తి ఎక్కబోతున్నంతలో "ఒరేయ్ శంకరం"–అని పిలిచాడు గోపాలం ఏలూరు నుండి వచ్చిన బస్సు దిగుతూ. నేను బస్సు ఎక్కడం ఆగి "ఏరా ? ఏమిటి సంగతులు, ఇదేనా రావడం ?" ప్రశ్నించాను. బస్సు రెండు నిముషాలు ఆగుతుంది ఆ రెండు నిముషాల్లో ఏలూరు వెళ్లి సినిమా చూద్దాం అనుకున్న నా మనసు మార్చి గోపాలం నన్ను తిరిగి వూర్లోకి తీసుకుపోబోయాడు, "రేపు వెళ్దాం లేరా ! ఇద్దరం కలిసి" అంటూ.

"శంకరం గారూ బస్సు కదుల్తుంది వస్తారా?" అడిగాడు ఎరిగున్న బస్సు డ్రైవరు. ఆ డ్రైవరు మా ఊరివాడే "అబ్బే లేదండీ, మా గోపాలం వచ్చాడు రేపు వెళ్దాం అనుకుంటున్నాం" చెప్పి వచ్చేశాం.

గ్రామానికి వస్తూ, దారిలో మా పొలం దగ్గర కూర్చొని ఇద్దరం కాసేపు మాట్లాడుకున్నాం. మాటల్లో "ఒరేయ్ శంకరం, ఈ మధ్య ఒక ఇంగ్లీషు పత్రికలో ప్రచురించ

(34 వ పేజీ చూడండి)




మీ గోళ్లు ప్రకాశవంతగా
మెరియునట్లు చేయండి
బాగుగా మిశ్రితం చేయబడిన
స్టెప్ నెయిల్ పాలిష్‌తో
మునివ్రేళ్లకు
తేజోవంతం
Step®
Step
Pearl
నెయిల్ పాలిష్
దివ్యమైన రంగులలో ఒకటిగాని ఎక్కువగాని ఎంచుకోండి

పెద్దపులి

"ఊర్వశి"

చిక్కని చీకటి. చుక్కల వెలుగే శరణ్యం. ఆ చుక్కల వెలుగు దట్టంగా వ్యాపించి ఉన్న చెట్ల క్రింద వ్యాపించి క్రిందకు చేరని చోట, పులివాతపడిన బ్రతి కళేబరానికి సుమారు నూరు అడుగుల దూరంలో ఉన్న గుగ్గిలం చెట్టు కొమ్మల మధ్య మెణుకులమీద రైఫిల్ సుంచుకొని, చెట్టుకు చేరగిలావడి ఆ''నిశి''లో కూర్చున్నాను. 'నా, విరీక్షణ శార్దూలరాజం కోసం.' ఈ శార్దూలం కోసం నిరీక్షించటంలో నేను గడుపుతున్నది రెండవ రాత్రి.

బహుశా ఈ రాత్రే చివరి రాత్రి కావచ్చు లేదా క్రిందటి రోజు రాత్రి మాదిరిగానే ఏ మార్పూ లేకుండ తెల్లారి పోవచ్చు నిజంగా ఈ రాత్రే ఏ మార్పూ లేకుండా తెల్లారిపోతే పులి బ్రతుకు తెల్లవారకపోతే, మూడవరోజున కూడ నే వేచి ఉండక తప్పదు నిరంజన్‌కి కూడ అవకాశా న్నివ్వక తప్పదు

నిరంజన్ నామిత్రుడే అంతేకాదు వేటలో కొద్దో గొప్పో మెలకువలు తెలిసినవాడు కాని రాంజీని మించిన ఘనుడని నలుగురిలో చెప్పు కోవటం మాత్రం క్షంతవ్యం అని నేననుకోను ఇంతవరకూ ఏ 'మేన్ ఈటర్' ఈతని తుపాకీకి గురి కానప్పటికి అదృష్టం వరిస్తే ఈ 'మేన్ ఈటర్' ఈతని తుపాకి గుండుకు బలికాక తప్పదు ఈ అవకాశం అతనికి మాత్రం రాకూడదు నిరంజన్ రేపుదయం రెస్టు హౌసులో కాలు పెట్టక పూర్వమే ఈ రాత్రే నా రైఫిల్ పేలిన ధ్వని ఈ అడవిలో ప్రతిధ్వనించాలి .

''కాని 'ఈ అవకాశాన్ని నాకియ్యి' అని నిరంజన్ అడిగితే కాదనగలవా ?''–చీకటిలోకి చూస్తున్న నన్నెవరో ప్రశ్నించారు నిజమే! నిరంజన్ నన్ను ప్రాధేయపడితే నేను కాదనలేను అంతవరకూ పోనక్కరలేదు చచ్చిపడి ఉన్న 'పెద్దపులి' వెనుక రైఫిల్ పట్టుకుని ఫోటో తీయుంచుకునే హక్కు నాకియ్యి అని అడిగితే కాదనగలనా?– ఏ నాటికీ కాదనలేను ఆ ఫోటోను చూపించి తెచ్చుకున్న గర్వంతో ఎవరిముందు నిలబడగలడో ఆమె కోసమైనా నేను ఈ పనిని చేయక తప్పదు కాని సుజాత మాత్రం నమ్ముతుందని అనుకోను అయి నప్పటికి సుజాతకోసం ఈకీర్తిని ధారాదత్తం చేయక తప్పదు సుజాతే దూరమై పోయిన తరువాత ఈ కీర్తిమాత్రం నాకెందుకు ? అతనికే ఇచ్చేస్తాను. ఇక నేను పులికోసం నిరీక్షించ నవసరంలేదు. చెట్టు దిగి రెస్టు హౌసుకు చేరుకుంటాను కాని అనుకున్నంత వేగంగా నేను చెట్టును దిగే ప్రయత్నాన్ని దేవినీ చేయలేదు ఆ పనిని చేయటం ఏమాత్రం క్షేమకరం కాదని నాకు తెలుసు.

అయిదారు సంవత్సరాల క్రితం నేను నైనిటాల్ ప్రాంతంలో, కోసీనదీ తీరంలో, పాల్‌గార్, చంపావతి అడవులలో బస్తర్‌లో ఎన్నో రాత్రులు, కొండల నడుమ చెట్లమీద, ఇసుక పర్రలమీద ఏకాకిగా నే గడిపిన రోజులు



లకవాలేదు కాని ఏరోజునకూడ నేను తెలివి తక్కువగా ప్రవర్తించలేదు అక్కడే వేటగాడికి, సామాన్య మానవునికి ఉండే తేడా పులి సామాన్య మానవుని అనుసరిస్తుంది వేటగాడు పులి అడుగు జాడల్లో పోతాడు అందుచేత నా లాంటి వేటగాడు ఏనాడూ పులి నుండి మృత్యువు దాపురిస్తుందని భయపడనవసరంలేదు కాని 'జాగ్రతో భయంనాస్తి' అన్నారు పెద్దలు పులి ఏ సమయంలోనైనా బత్తె సమీపానికి రావచ్చు ఈవేళప్పుడు ఎక్కడో అక్కడ నక్కిఉండవచ్చు ఏ వేటగాడూ కాదనలేని సత్యమది జిత్తులమారిగా నక్కపేరు చెప్తారే గాని పులిపేరు ఎవరూ చెప్పరు పులి, అందునా దెబ్బతిన్న పులి వేసినన్ని టక్కులు ఊహాతీతాలు దెబ్బతిన్న పులి – వేటగాడు తన్ను అనుసరిస్తున్నాడని తెలిసికున్నదంటే ఒక ఏడుపు ఏడిపిస్తుంది కిక్కురుమనకుండ ఏ పొదలోనో చచ్చినట్టుపడి ఉండి శరీరాన్ని తన స్వాధీనంలోకి తెచ్చుకుంటుంది అది చచ్చిందని దగ్గరికెడితే మాత్రం . . అందుచేతనే పులి చర్మాన్ని ఒలిచేంతవరకూ అది చచ్చిందని నమ్మకూడదని మాలో ఒక సామెత

రేడియమ్ డయల్ వాచీ చూచుకున్నాను పన్నెండు దాటింది నేను చెట్టు దిగటానికి యింకా నాలుగు గంటల కాలవ్యవధి ఉంది ఈ వ్యవధిలో పులి నా కంట పడకూడదు నా దృష్టిలో పడితే మాత్రం, నిరంజనేకాదు, సుజాత కూడ నాకు గుర్తుకు రాదు నా చేతి వేళ్ళు అప్రయత్నంగా ట్రిగ్గర్ మీదికి పోతాయి

నే నూహించనంత తక్కువ వ్యవధిలో బారల్ నుండి గుండు గురి చూచుకొని ముందు కురుకుతుంది అవకాశమనిపిస్తే అవసరమొస్తే రెండోదెబ్బ పులి చావక తప్పదు ఒకే సమయంలో ఒక పులి కోసం రెండు గుళ్ళ కన్నా ఎక్కువ నేను వాడలేదు లోడ్‌చేసినప్పుడు మాత్రం అయిదు గుళ్ళను లోడ్ చేయటం అలవాటు అలా అయిదు గుళ్ళను లోడ్ చేయటంలో నా కొక నమ్మక ముంది పులి నాకు తారసపడేంతవరకూ నా రైఫిల్లో అయిదుగుళ్ళు క్షేమంగా ఉన్నాయంటే పులిని చంపకపోయినా గాయపర్చగలనని నా నమ్మకం గాయపడిన పులి ఏ నాడూ నా రైఫిల్ నుండి దెబ్బను తప్పించుకుని బ్రతకలేదు అది నిజం

ఈ ప్రాంతం నాకేమాత్రం కొత్తదికాదు నలుగురు కోయవాళ్లను చంపి అరడజను మందిని గాయపరిచిన మేన్ ఈటర్ని తెల్లతెల్లవారుతున్న వేళ నిర్దాక్షిణ్యంగా కాల్చివేసింది ఈ అడవిలోనే అదే నా మొదటి హోణి ఈ అడవిలో తరువాత తుని చెరువు ప్రాంతంలో రెండు వేసవి కాలాలలో రెండింటిని వరుసగా చంపటం జరిగింది ఆనాటి నుండి ఈ ప్రాంత మంతా నాకు కొట్టిన పిండే

పదిహేను రోజులక్రితం అనుకుంటాను శ్యామసుందర్ ఉత్తరం వ్రాసాడు " ఇక్కడ నీ కొక అవకాశముంది రాకూడదూ కలక్టర్ క్యాష్ ప్రైజు కూడ ఎనౌన్సు చేశాడు సైదిబై ఇటీజ్ ఏ 'మేన్ ఈటర్' నీవు ఈ వేటను యిష్టపడతావనే అనుకుంటాను " అని భద్రాచలం నుండి శ్యామ్ ఉత్తరం నాకెంతో ఆనందాన్ని కలుగజేసింది కారణం కలక్టర యిచ్చే ప్రైజ్ కాదు అది 'మేన్ ఈటర్' అవటమే

అడవి జంతువులు దాట్లువేసి పరుగెత్తిపోయినంత వేగంగా మనిషి పారిపోలేడు అందుచేత మనిషిని వేటాడటం తేలిక అయితే బస్తర్ అడవుల్లో ఒక పెద్ద పులి పదిహేను మందిని పొట్టపెట్టుకున్న విషయాన్ని, ఈ మేన్ ఈటర్సు గురించి చెప్తూ నాకు పరిచితుడైన షికారీ, ఆ పదిహేడులో పదిమంది స్త్రీలే అని చెప్తూ మేన్ఈటర్ స్త్రీని యిష్టపడినంతగా పురుషుని వేటాడటం యిష్టపడదని, రికార్డు తిరగేసి చెప్పాడు చంపిన తరువాత ఏ కొండరాళ్ళ మధ్యకో, చెఱువు ప్రక్క పొదలలోకో, బండరాళ్ళమీదకో తరలించికో పోబడిన స్త్రీల శరీరాలు పూర్తిగా నగ్నంగాఉన్న విషయాన్ని కొన్నింటిని ఫొటోల తోను, మరి కొన్నింటిని గ్రామాధికారుల నుండి తీసికొన్న వ్రాతమూలమైన సాక్ష్యాల తోనూ నాకు తెలియపరుస్తూ ఈ సందర్భంగా మేన్ ఈటర్ యొక్క సైకాలజీని ఎంతైనా పరిశీలించవలసి ఉందని చెప్పాడు' అతని సైకాలజీ నాకు అర్థమైంది కనుక అతని వాదానికి నే ప్రాముఖ్యత నివ్వలేదు అయినప్పటికీ అతను అన్నదానికి సమాధానం యివ్వాలి కనుక చెప్పాను "స్త్రీ అందినంత తేలిగ్గా మగాడు అందడు! అందుచేతనే స్త్రీలు అధికభాగం మరణించటం జరుగుతోంది మనిషి రక్తంలో ఉన్న రుచి రక్తంతో తడిసిన బట్టల్నికూడ విడిచిపెట్టనీదు పులిచేత రక్తంతో తడిసిన బట్టల్ని కూడ నమిలేస్తుంది పులి మరి ఆ మాత్రం ఆచ్ఛాదనకూడ లేంపోతే శరీరం నగ్నంకాక ఏమవుతుంది?–" అన్నాను "అరకోడిపెట్ట రుచిగా ఉన్నట్టు పుంజు ఉండదు కనుకనేకదా మనం పెట్టను యిష్టపడుతున్నాం తినటానికి అలానే స్త్రీ శరీరం పురుషుడి శరీరంకన్నా రుచిగా ఉంటుందని మనం ఎందుకు ఊహించకూడదు?" అన్నాడతను

'ఊహించటానికేం?' అన్నాను

"అలానే స్త్రీ శరీరాలు పడిఉండటలో కారణం ఉంటుందని మనం ఊహించవచ్చు కదా?"

"నిరభ్యంతరంగా" అన్నాను – అతను నాకు కనిపించి నాలుగు సంవత్సరాలు అయిపోయింది అతని రిసెర్చి ఏమయిందో నాకు తెలీదు చెట్టుమీద కదలకండ కూర్చోటం నాకు బాధగానే ఉంది కాని సహించక తప్పదు

బత్తె ఉన్న రేగుపొద వెనుక ఏ కదలికా లేదు చీకటిలో నాకేదీ కనిపించటంలేదు. నా దృష్టి శ్యామసుందర్ ఉత్తరంమీదికి పోయింది ఉత్తరం అందినరోజున నిరంజన్ నాతోనే ఉన్నాడు

"అయితే ఛాన్సు కొట్టేవన్నమాట!" అన్నాడు

"పోనీ ఛాన్సు నీకు వదలమన్నావా?" అడిగాను

"పైకలా అంటావు ఛాన్సును లక్ష రూపాయలకైనా వదలవు అది సరే నేనూ సుజాత ఆ ప్రాంతానికి రావాలనుకుంటున్నాం నీ వెలాగూ ఉంటావు కాబట్టి మమ్మల్ని గైడ్ చేద్దువుగాని నీ వెనుకనే మర్నాడే బయలుదేరి వస్తాం!" అన్నాడు నిరంజన్

భద్రాచలానికి బయలుదేరే రోజు ఉదయమే నిరంజన్ ఇంటికి వెళ్ళాను, అతని కార్యక్రమం గురించి తెలిసికుందామని నే వెళ్ళేసరికి నిరంజన్ లేడు సుజాతే నన్ను పలకరించింది.

"నేనివాళే బయలుదేరుతున్నాను మీరు బయలుదేరేదెప్పుడు?" అన్నాను తల నుదించుకునే

"ఆయనేమీ ఫిక్సు చేయలేదు, రాంజీ! ఏమిటో ఆయన ఉత్సాహమేగాని నాకంత ఉత్సాహంలేదు నాకంతగా రావాలని లేదు"

"ఏమలా?" తలఎత్తి అడిగాడు

"ఏమో నాకే తెలియదు" అంటూ నా వైపు నాలుగడుగులు వేసి దగ్గరకొచ్చి, నా ముఖంవైపు చూస్తూ అంది

'నీకింగా అడవులు – పులులు – ఈ పిచ్చి వదలలేదా రామ్?"

"ఏమిటో ఈ రోజున నీకీ సంశయం వచ్చింది?" అడిగాను

"కొత్తగా వచ్చిన సంశయంకాదు రాంజీ! నిన్ను చూచినప్పుడల్లా అనిపిస్తుంది నీకు అడవులు పులులు అంటే భయంలేదూ? ఎంత రాత్రయినా ఒంటరిగా వెళ్ళిపోతావు ఏ పులో ఏ మూలనుంచో వచ్చి మీదపడితే ,"

"ఏ పులీ నా దగ్గరకూ రాదు వచ్చినా మీద పడదు మీద పడ్డా ఫరవాలేదు"

"ఏంటి రాం? అలా అంటావు? పులి మీద పడి ముద్దు పెట్టుకుంటుందని అనుకుంటున్నావా?"

"ఆహా! మనసారా కౌగలించుకుని ముద్దే పెట్టుకుంటుంది దంతక్షతాలను మెడ మీద, ముఖం మీద, పొట్ట మీద చక్కగా ముద్రిస్తుంది పువ్వులోని మకరందాన్ని తేనెటీగ గ్రోలినట్లు రక్తాన్ని పీల్చుకుంటుంది ఈ అవకాశం ఒకే ఒక పులికేఉంది అది జరిగేది జన్మకు ఒకసారే అందుకు భయమెందుకు?"

"రాంజీ! నాకింకేమీ చెప్పకు నా కళ్ల ముందు పులులే వున్నాయి రాంజీ! నీవీ మాటలు ఎందుకంటున్నావో నాకు తెలుసు నీకు తల్లీ, తండ్రి, అన్నా, చెల్లెలు, ఎవరూ లేకపోవచ్చు కాని అందరి పెట్టు బాధపడటానికి ఒకరున్నారు మరచిపోయావా?" సుజాత గొంతు బొంగురు పోయింది

"సుజాతా! రాంజీ కేదో అయిపోతుందని భయపడుతున్నావే గాని నిరంజన్‌కి మాత్రం వేట పిచ్చిలేదా? అతని గురించి ఆలోచించవేం?"

"అడగవలసిన ప్రశ్నే అడిగావు రాం! కాని ఆయన కబుర్లు చెప్పేనంత ధైర్యవంతులు కారు కీర్తిదానంతట అది వస్తే సంతోషమే గాని, దానికోసమని ప్రాణాలనొడ్డి ఆపదలు తెచ్చుకోరు పెళ్ళయిన తరువాత ఆ ధ్యాస చాల తగ్గిపోయింది కాని నీవలా కాదు నీకు మొండితనం ఎక్కువ నీ మొండితనం నీ ప్రాణాన్ని ఎక్కడ తీస్తుందో అని నాభయం!"

"అలాంటి భయాలుంటాయని ఆ నాడు తోటలో ఆ రాత్రి ఏం చెప్పాను? ఈ రాంజీని మరచిపోరామ్మనలేదూ? అసలు బ్రతికి లేడనే అనుకోమనలేదూ! ఈ రాంజీని మరచిపో సుజాతా! ఈ రాంజీ లేడనీ అనుకో!"

"రాంజీ!"


"సుజాతా! చివరిసారిగా అదే మాటను చెప్తున్నాను. మరచిపోటానికి ప్రయత్నించు మరచి పోగలవు? నేను కనిపిస్తే జ్ఞాపకాలు తిరిగి వస్తాయని తెలిసే యింతకాలం నీకు కనపడకండ తప్పించుకుంటునే ఉన్నాను ఈ రోజు ఇటు రాకూడదనే అనుకున్నాను కాని వెర్రిఆశ నిరంజన్ ఉన్నా నీకు తెలియకండ, నిన్ను దొంగతనంగా చూచి పోలేనా అని బయలుదేరి వచ్చాను నిరంజన్ లేడు ఈరోజు ప్రసంగం ఇలా తిరుగుతుందని అనుకోలేదు. ఎలాగూ ప్రసంగం వచ్చింది కాబట్టి అడుగుతున్నాను బస్తర్‌లో మేనీటర్‌తో తీయించుకున్న ఫొటో నీదగ్గరుంది దానిని యిచ్చేయవూ?"

"దాన్ని మాత్రం అడగవద్దు రాం! దాన్ని నే నివ్వను కనీసం దానినైనా, నా దగ్గరుండనియ్యి..."

"వద్దు సుజాతా! నీకు తెలియదు అందువలన నీకు చాల ప్రమాదం ఉంది ప్లీజ్! యిచ్చెయి"

"నాకు తెలుసు రాం! కాని అది ఎవరికీ చిక్కదు కంటికి కనిపించే నీవు దూరమైనా, నిన్నుకాదని పెళ్ళి నాన్న జరిపించినా, ఏడ్వటం తప్ప ఏం చేశాను? ఏం చేయగలను? నిన్న ఎప్పుడైనా చూడవచ్చని ఆశ నీవు నెలల తరబడి నా చూపుకందక తిరిగినప్పుడు ఈ ఫొటోలోనైనా నిన్ను చూడవద్దా! ఫొటోను తప్ప నిన్ను నేను ఏమిటి అడిగాను? చెప్పు"

చీకటిలో అలజడి ఆలోచనలనుండి తేరుకొని-రైఫిల్‌ను సర్దుకున్నాను తెల్ల తెల్లవారుతున్న వెలుగులో బత్తె శరీరంమీద ఏదో ఆకారం గుర్తుపట్టాను పొదవైనతోక చివర్ని–బత్తె మీద పులి–స్పష్టంగా కనిపించింది రైఫిల్‌ని కుడిభుజానికి దగ్గరగా తెచ్చుకుని గురిచూచి కొట్టాను బులెట్ గాలిలోకి దూకిన వెంటనే ఎడమ భుజంలో దెబ్బతిన్న పులి గాలిలోకి ఒక్క ఎగురు ఎగిరి, వెంటనే లేచి బాధతో బొబ్బ లెడుతూ, ఆహారంచుట్టూ ఒకసారి తిరిగి నేనున్న చెట్టువైపొకసారి చూచి అరుస్తూ పారిపోయింది రెండోదెబ్బ అవస



రం అవుతుందని నేననుక్కోలేదు నేను గురి చూసేలోగా పులి అదృశ్యమైంది చెట్టుపై నుండిదృష్టిపోయినంత దూరం చూశాను. పులి ఎక్కడా కనిపించలేదు చెట్టుదిగి 'బెయిట్' పడిఉన్న చోటునుండి పులి రక్తపు ధారల ననుసరించి ముందుకు నడిచాను చాలా జాగ్రత్తగ విశాలంగా ఉన్న చెరువు వరకూ వచ్చిన జాడలు దట్టంగాఉన్న పొదలలోకి మాయమైనాయి పొదలో గాలింపు అంత సుకరం కాదు వెనుతిరిగి వచ్చిన దారినే పట్టాను ఆశ్చర్యం! నేను చెరువు వైపు వెళ్ళినపుడు ఏర్పడ్డ నా అడుగు జాడలలో పులి పాదాలు ఏ నాడూ నేను పొందని అనుభవం ఒళ్లు గగుర్పొడిచింది రైఫిల్‌ను సర్దుకొని పట్టుకుని రాతిగుట్ట ప్రక్కనుండి రెస్టుహౌసుకు చేరాను అప్పటికే సూర్యుడు హౌరైజన్ దాటివచ్చేశాడు

* * *

నేను రెస్టుహౌసును చేరేసరికి రెస్టుహౌసు ముందు జీపుంది వరండాలో నిరంజన్, శ్యామసుందర్, కుర్చీలలో కూర్చుని ఉదయకాలపు ప్రకృతి శోభను తిలకిస్తు టీ తీసికుంటున్నారు మూడో కుర్చీ ఖాళీగా ఉంది బహుశా సుజాత అందులో కూర్చుని ఉండి ఉండాలి నా రాకను గమనించి లోపలికి వెళ్ళిపోయి ఉండాలి శ్యామ్ ఇంతకు పూర్వం ఎప్పుడూ నిరంజన్‌ని, చూడలేదు కాని నేనిచ్చిన గుర్తులపట్టి చక్కగా రిసీవ్ చేసికున్నాడని గ్రహించాను దూరం నుండే యిద్దరూ విష్ చేశారు

'ఒంటరిగా వచ్చేరేం? మేం జీపులో వస్తూ షాట్ విన్నాం మీగురించి వద్దామనుకుంటూ ఉండగా మీరేవచ్చారు ఇంతకీ మేన్ ఈటర్ ఎక్కడ?'' అడిగాడు శ్యామ్ అతను అసిస్టెంటు ఇంజనీరు అతనికి వేటంటే ఏమీ తెలియదు కాని అతనికి నాకు మిత్రత్వం కలిసింది అతను నన్నెంతో యిష్టపడతాడు ఆ కారణంచేత నావేట అన్నా అతనికి యిష్టమే జరిగినదంతా చెప్పాను

'అయితే ఈ రాత్రి దానిపని ఆఖరన్న మాట'' అన్నాడు శ్యామ్

''అంతకన్నా ముందే ముగించాలని ప్లాను'' అని చెప్పి నిరంజన్ భుజంమీద చెయ్యివేసి ''సారీ నిరంజన్! ఈ ఛాన్సును నీకే ఇద్దామనుకున్నాను పులి కనిపించకపోతే అవకాశం నీకే దక్కేది కాని నేను ఫైర్ చెయ్యక తప్పలేదు'' అని అన్నాను.

''డోంట్ వర్రీ రాంజీ! నే నందుకోసం యిక్కడికి రాలేదు సుజాతకు ఈ పరిసరాలు చూపిద్దామనే వచ్చాను రైఫిల్ను మరచి పోలేదనుకో అవసరం పడితే ఉపయోగిద్దామనే తెచ్చాను'' అన్నాడు నిరంజన్

అంతలో నాకు టీ వచ్చింది నేను టీ తీసికుని స్నానానికని లేచాను అంతవరకూ కిటికి ప్రక్కగా మా మాటలు వింటున్న సుజాత నన్నుచూచి తలను ప్రక్కకు తిప్పకొని నా చూపు కందక వెళ్లిపోయింది

కొద్దిసేపు, విశ్రాంతి తీసికొని మేనీటర్ గురించి వెళ్ళాలని నా ఆలోచన కాని నిరంజన్ నా ఆలోచనను సాగనివ్వలేదు. ''ఎండ ముదరక ముందే ప్రకృతి శోభ నొకసారి చూదాం అంటోంది సుజాత పద'' అంటూ తొందరచేశాడు నిరంజన్

''దెబ్బతిన్న పులి ఉన్నచోట వనవిహారమా? వద్దు ఈవాళ్టికి ఎటూ కదిలే

పెద్ద పులి

ప్రయత్నం చేయవద్దు రేపు తప్పక తీసికొని వెళ్తాను'' అన్నాను

''నీవుండగా, నేనుండగా మనకు భయమేమిటి? నా దగ్గర రైఫిల్ ఉంది పద'' అన్నాడు నిరంజన్ బయలదేరక తప్పలేదు నాకు సుజాత నిరంజన్ వచ్చారు నావెంట శ్యామ్‌సుందర్ మా పని కుర్రవాడు మా వెనుకనేవచ్చి కలిశారు పులికి మాటు కట్టిన ప్రాంతాన్ని, పులి దెబ్బతిని పారి పోయిన ప్రాంతాన్ని వదలివేసి రెస్టుహౌసుకు సమీపంలో ఉండే రాళ్ళగుట్ట వైపు వాళ్ళను తీసికుని బయలుదేరాను దారిలో చాల విషయాలు సుజాతకు చెప్పటంకోసం మొదలుపెట్టి, తనకేదో తెలిసినట్టు చెప్ప బోయేవాడు నే నప్పడప్పుడు శ్యామ్‌వేసే ప్రశ్నలకు కలుగజేసికుని జవాబు చెప్పవలసి వచ్చేది అప్పుడప్పుడు సుజాత నిరంజన్నే అడుగుతున్నట్టు ప్రశ్నలడిగేది నన్ను నిరంజన్‌కే చెప్తున్నట్టు సమాధానాలు చెప్పేవాడిని దారిలో కనిపించిన తంగేడు, తురాయి పూలను తలలో పెట్టుకుంటూ మమ్మనుసరించింది సుజాత

నాకన్నా రెండడుగులు ముందువెడుతున్న నిరంజన్ ఆగి రైఫిల్‌ను సర్దుకుని ఎటో గురిచూడబోయాడు నేనటు చూశాను పచ్చిక మేస్తున్న పసిప్రాయంలో ఉన్న లేడి పిల్ల నేను రైఫిల్‌పై చెయ్యివేసి అతని ప్రయత్నాన్ని వారించాను

''ప్రకృతిశోభను చూదాం అని వచ్చానన్నావు మరి ఆ లేడి కూడా ప్రకృతిలో ఒక భాగమే'' అన్నాను నిరంజన్ నా వైపు అదోలా చూశాడు నేను లేడివైపు చప్పట్లు చరిచాను అది తుళుక్కుపడి మా వైపు బేలచూపులు చూసి చెంగున గెంతుకుని పారి పోయింది

''చూశావా! ఆ తుప్పలమీదుగా ఎంత అందంగా దాటుకుంటూ పారిపోయిందో ఆ సన్నని కాళ్ళలో ఆ జవం ఎలా వచ్చిందో అబ్బురం కలగటంలేదూ?'' అన్నాను నిరంజన్ మాటాడలేదు

''ఈ అడవిలో యిన్ని క్రూరమృగాల మధ్యన తిరిగే మీకీ రకమైన హృదయం ఉండటం ఆశ్చర్యకరం'' అన్నాడు శ్యామ్.

''అది నా దురదృష్టం'' అన్నాను.

సుజాత తల దించుకుంది

''ఇంతకీ మాటుకట్టినదెక్కడ?''అడిగాడు నిరంజన్ ''ఇక్కడికి చాల దూరంలో ఉంది'' అన్నాను నేను ''పద! అటు వెడదాం!'' అన్నాడు నిరంజన్

''నో! అటువెళ్ళటం అంత క్షేమకరం కాదు''

''ఫరవాలేదు. పద'' అన్నాడు నిరంజన్.

''ఆమె ఏమంటారో'' అన్నాను కనీసం సుజాత అయినా వారిస్తుందేమో అని

'సుజాతకు యిలాంటివి చూడటమంటే సరదా పద'' అన్నాడు సుజాతకు బదులుగా బయలదేరక తప్పలేదు ''అయితే కొన్ని షరతులు'' అన్నాను

''ఏమిటి?'' అన్నాడు నిరంజన్.

''నేను నడచిన దారినే నడవాలి పులి అడుగుజాడలు చూపిస్తాను కాని మీారు వాటిని డిస్టర్బు చేయకూడదు ప్రాణం మీాదికి వచ్చినపుడుగాని రైఫిల్‌ని తీయకూడదు సాధ్యమయినంత తక్కువ స్వరంలో మాటాడటం మంచిది'' అన్నాను తలలూపారంతా

నేను ముందు నడిచాను నా వెనుక సుజాత సుజాతకు మరీ దగ్గరగా నిరంజన్ అతని వెనుక శ్యామ్, అతని వెనుక మా పని కుర్రవాడు వాడిదగ్గర గన్ ఉంది దారిలో పులి అడుగుజాడల చూపించాను అవి సుమారు రెండు రోజుల పాతవి దెబ్బతిన్న తరువాత పులి అటురాలేదని అర్థమైంది పులి అటువచ్చి ఉంటే రక్తపుజాడలు ఎక్కడోచోట కనిపించేవి అదే విషయాన్ని శ్యామ్ తో చెప్పాను ''ఎగ్జాట్లీ!'' అన్నాడు శ్యామ్ తానూ, ఆవిషయాన్ని గమనించినట్టు

''ఎర'' పడిఉన్న చోటుకి నూరడుగుల దూరంలో ఆగిపోయాను నా వెనుక నాతో పాటూ అందరూ ఆగిపోయారు బెయిట్ పడిఉన్న చోట చెట్టుమీద, పశులు చేరి ఉన్నాయి క్రిందికిమాత్రం దిగిరావటం లేదు అంటే తప్పనిసరిగా పులి ఆ ప్రాంతంలో ఆ పొద దగ్గరే ఉండి ఉండాలి

''మీరు చెట్టెక్కగలరా?'' చెట్టును చూపిస్తూ అడిగాను నాకు తెలుసు సుజాతకు చెట్టెక్కటం తెలియదని తెలియదన్నట్టు తలూపింది

''ఏం?'' అన్నాడు నిరంజన్ ''మేనీటర్ ఈ సమీపంలోనే ఉంది'' అన్నాను సుజాతను ఎలా దాటించటమా అని ఆలోచనలోపడుతూ సుజాత ముఖం ఒక్కసారి పాలిపోయింది

''ఏం భయంలేదు ఎవరికీ ప్రమాదం రాదు నిరంజన్ అవకాశాన్ని యిస్తున్నాను ట్రై చేయగలవా?'' అన్నాను

''నో! నో! యిప్పుడు ఎవరూ ప్రయత్నించటమూ మంచిదికాదు మనం తొందరగా యిక్కడనుండి వెళ్ళిపోవటం మంచిది సుజాతగారు నెర్వస్ అవుతున్నారు'' అన్నాడు శ్యామ్ నేను సుజాత ముఖంలోకి చూశాను మేనీటర్ మీద దాడి చేసే ప్రయత్నాన్ని విరమించి ఆ డేంజరస్ జోన్ నుండి వెనుకకు నడిపించానందర్నీ మా పనివాడు, శ్యామ్, సుజాత, నిరంజన్, నేనూ నడిచాం సేఫ్టీ జోన్‌లోకి ప్రవేశించి వారందర్నీ రెస్టుహౌసుకు దిగబెట్టి ''నిరంజన్ మీరిక రెస్టు తీసికోండి నేను మేనీటర్‌ని ఫాలో అయి 'స్పాట్'ను లొకేట్ చేసికుని అవకాశం దొరికితే పని ముగించే వస్తాను'' అన్నాను

''మీరా? ఒంటరిగానా? అమ్మో! వద్దు వద్దు''అంది సుజాత చుట్టూ ఉన్న మనుషుల మరచిపోతూ ఆమె అకస్మాత్తుగ మాటాడటం చూచి వింతపోలేదు అదోలా నవ్వాడు నిరంజన్

''ఆయన కలవాటేనమ్మా వెళ్ళి రానీండి రాంజీ! వెళ్లిరండి'' అన్నాడు శ్యామ్ ''థాంక్సు! నాకోసం వేచి ఉండకండి. మీ టయిము కి డిన్నర్‌ను తీసికోండి'' అని చెప్పి బయలుదేరాను నే వెళ్లేసరికి బెయిట్ నుండి పులి తప్పకుంది బహుశా మేము వెళ్లిన తరువాతే అది వెనకదారి పట్టి ఉండాలి మళ్ళా అక్కడికి వస్తుందేమో అని చాలసేపు నిరీక్షించాను కాని రాలేదు బెయిట్ ఉన్న చోటునుండి బయలుదేరి ముందుకు వెళ్లాను ఉదయంనేను చూచిన అడుగులే తప్ప క్రొత్త అడుగులు కనిపించలేదు అంటే నిరంజన్‌తో వచ్చినప్పుడు 'బెయిట్' దగ్గర ఉన్నది మేనీటర్ కాదని నక్కలాంటి ఏ జంతువైనా అయివుండాలని అర్థమైంది మరి ఏ దారిని అనుసరించాలో తెలియని పరిస్థితి నాకు ఏర్పడింది ఉదయం దెబ్బతిన్న తరువాత పులి అటురాని కారణంచేత ఏచోటనైనా నాకోసం వేచి ఉన్నదని నాకర్థమైంది నేనున్న చోటు నుండి ఏభై అడుగులు కుడివైపుగా, పులి ఉన్న చోటు కనిపించింది రైఫిల్‌ను తీసికుని నడిచాను తలను నేనున్న వైపుంచింది దెబ్బ తగిలిన భుజం నాకు కనిపిస్తోంది అదినిద్రను నటించటంలేదు నిజంగానే నిద్ర పోతున్నాది షూట్ చెయ్యాలంటే చాలచక్కటి అవకాశం. కాని దెబ్బతిని నిద్రపోతున్న పులిమీద ప్రతాపం చూపటం న్యాయమనిపించలేదు నాకు వెను తిరిగాను

నన్ను చూడగానే

''ఏం జరిగింది?'' అని అడిగాడు శ్యామ్ ఆత్రుతగా జరిగింది చెప్పాను గట్టిగా నవ్వాడు నిరంజన్ ''చక్కటి అవకాశాన్ని విడిచేశావు రాంజీ! నేనైతేనా అప్పుడే కాల్చి పారేసేవాడిని'' అన్నాడు

''అదేమిటో చంపటానికి నాకు మనసు కాలేదు అది న్యాయం అని అనిపించలేదు'' అన్నాను

''చంపటంలో కూడా న్యాయాన్యాయాలున్నాయన్నమాట'' అన్నాడు శ్యామ్ సరదాగా నవ్వుతూ సుజాత నావైపు ఏదో తృప్తితో చూచింది

అందరం కలిసి డిన్నర్ తీసికున్నాం శ్యామ్ ఫ్యూన్‌ని తీసికుని హెడ్‌క్వార్టర్సుకు వెళ్ళిపోయాడు నిరంజన్ని సుజాతను రెస్టుహౌసులో వదలి నేను సమీపంలో ఉన్న టేకి చెట్ల నీడకు చేరాను చాల కాలంగా రాత్రనక పగలనక అడవిలో తిరగటమే పనిగాఉన్న నాకు నిద్ర ఏ నాడూ ఆటంకం కాలేదు కావలసినపుడు నిద్రపోగలను చెట్లక్రింద గంటసేపు గాఢ నిద్ర పోయాను పగటిపూట నిద్రలేచిన తరువాత టీ పుచ్చుకుంటే మంచి రిలీఫ్ లభిస్తుంది నాకు రైఫిల్‌ని భుజానికి తగుల్చుకొని రెస్టుహౌసు వైపు నడిచాను మెట్లెక్కబోతున్న నాకు లోపలినుంచి నిరంజన్ గొంతు వినిపించ సాగింది నిరంజన్ తీవ్రంగా ఏమో అంటున్నాడు సుజాత బలహీన స్వరంలో ఏదో సమాధానం చెపుతోంది ఏడుస్తున్నదేమో అని నాకు అనుమానం కలిగింది నా గురించి అతనికి తెలిసినట్టుంది నా పేరు అతని మాటల్లో వినిపిస్తున్నది

''ఫొటోలో గడ్డాలు మీసాలు ఉన్నంత మాత్రాన నేను రాంజీని గుర్తుపట్టలేనని అనుకోకు. ఇద్దరూ అంత 'అపరిచితుల్లా'' ఎందుకు ప్రవర్తిస్తున్నారు?''

'' ... ''

''ఏం? సమాధానం చెప్పవేం? ఇద్దరూ పెళ్ళి చేసికుందామనుకున్నారా? అయితే పెళ్ళెందుకు చేసికోలేదు?''

'' . . .. ''

''ఇదేదో క్రొత్తగా నాకు తెలిసిన సత్యమనక్కోకు నాకేనాడో తెలుసు ఆ ఫోటోను నీ పెట్టెలో నేనేనాడో చూశాను కాని లాంగ్

''ఒరేయ్, నువ్వు తిరిగివచ్చే టయిముకి హాల్లో గడియారం రెండు గంటలు కొట్టింది తెలుసా?'' అని అడిగాడు రామారావు కొడుకుని

''అదికాదు నాన్నగారూ,అది పది కొట్టటం మొదలుపెట్టింది – రెండుసార్లు కొట్టగానే మీా నిద్ర చెడుతుందని నేనే ఆపేశా,'' అన్నాడు రా రా కొ.

ండే సిచ్చాను సుజాతా! నిన్ను నేను గాఢంగా ప్రేమించాను ప్రేమిస్తున్నాను కూడ కాని నీవు యింకొరి నారాధించటం నేను సహించలేను "

ఇంక నేను వినలేకపోయాను నెమ్మదిగా మెట్లుదిగి అవుట్ హౌసువైపు వెళ్ళాను నే వెళ్ళేసరికి మా పనివాడు టీ తయారు చేస్తున్నాడు చల్లని నీళ్ళతో ముఖం కడుక్కుని యాంత్రికంగా టీ త్రాగి రైఫిల్ నందుకొని 'బెయిట్' ఉన్నవైపే బయలుదేరాను ముందుకు నడుస్తున్నానేగాని అతని మాటలు నా చెవుల్లో రింగు మంటునే ఉన్నాయి అన్యమనస్కంగానే నడుస్తూ బెయిట్ ఉన్నచోటుకు కొద్ది అడుగుల దూరంలో ఉన్న ఎత్తయిన బండ రాయిని సమీపించి ఆగిపోయాను ముందుకు అడుగు పడలేదు రాతిమీద కూర్చున్నాను నా జీవితం నా కళ్ళ ముందు కదిలింది

సుజాత నాకు బంధువుకాదు చుట్టమూ కాదు మాది ఒక కులము కాదు కాని మా రెండు కుటుంబాలు ఆంధ్ర రాష్ట్రానికి దూరంగా పర రాష్ట్రంలో ఉండివచ్చిన కారణంగా, అక్కడ ఏర్పడిన పరిచయం బంధుత్వంకన్నా మిన్నదిగా ఏర్పడ్డ తరుణంలో సుజాతకుగాని నాకుగాని మా కులాలు గుర్తుకు రాలేదు వాళ్ళ సాంప్రదాయాలు ఆచారాలు వేరయినప్పటికీ అవి మా స్నేహానికడ్డురాలేదు కాని పెద్దయిన తరువాత మా కులాలు వేరన్న విషయాన్ని పెద్దలే గుర్తు చేశారు

నేను ఆటలలో మేటిగాడనే గాని నాకు చదువు అబ్బలేదు నాకన్నా నాలుగు సంవత్సరాలు చిన్నదైన సుజాత నాతో స్కూలు ఫైనల్లో వచ్చి చేరితే సంతోషించానేగాని, నా ఈడువాళ్ళు ఎంత ముందుకు వెళ్ళినదీ ఆలోచించలేదు ఆ రోజుల్లో కూడ ఎంతటి త్యాగాన్నైనా చేయాలనిపించేది ఆమె కోరిన దానిని దేనినైనాతెచ్చి ఆమె పాదాక్రాంతం చేయాలనిపించేది 'ఆమె కనిపిస్తే చాలు' అనిపించేది సుజాత కనిపించని రోజు నాకు దుర్దినం సుజాత మాటలు వినిపించనిరోజు నాకు యుగతుల్యం ఈ విధంగా మనసు ప్రవర్తించటాన్ని ఏమంటారో, ఏమనుకోవాలో నాకు తెలియలేదు సుజాత మనసు కూడ ఈ రకంగానే స్పందించేది

నా పరీక్ష పోయింది సుజాత ప్యాసు అయింది ఆనాడు నాకు తెలిసింది సుజాత కన్నా నేనెంత వెనుకబడి ఉన్నదీ చదువులోనే కాదు, కులంలోనేకాదు, ఆర్థికంగా కూడ ఆమె యింటి నౌకరు హోదాకు సరికానన్న విషయం నాకర్థమైన తరువాత, ఆ యింటిలో నన్ను పలకరించి కూర్చోమనే వ్యక్తి సుజాత తప్ప మరెవరూ లేనప్పుడు, అకస్మాత్తుగ వీరిలో యింతటి మార్పు ఎందుకొచ్చిందో అర్థంచేసికోలేని నేను, 'ఏ ప్రత్యేకతలూ లేని నన్ను, సుజాత ఎందుకంతగా అభిమానిస్తున్నదో తెలిసికోలేక తికమక పడ్డాను కంచుకోటలోనున్న సుజాతను చూడాలని, ఆమెతో మాటాడాలని నేను పడే తాపత్రయాన్ని అమ్మ గుర్తించి నా మనసును, ఆమెనుండి మళ్ళించటానికి ప్రయత్నాలు చేసింది అందులో ఒకటి గాఢమైన ప్రభావాన్ని చూపింది నా మీద నేను తలవంచక తప్పలేదు అమ్మ అంది

బాబూ! మీ నాన్నగారు బ్రతికున్న కాలంలో, మన ఆర్థిక పరిస్థితి యింత దిగజారనప్పుడు వాళ్ళు మనతో మనసుకు మనసిచ్చినట్టు ప్రవర్తించినమాట వాస్తవమే కాని ఆయన పోయినతరువాత మన పరిస్థితి వారికర్థమైంది దూరంచేశారు మనలను అందుచేత యింతకాలం వాళ్ళు మనలో దేనిని చూచి అభిమానించారో అర్థంకావటం లేదూ! సుజాత కారుల్లోనూ, మేడల్లోనూ తిరిగే పిల్ల సుజాతను ప్రేమించానని నీవు మొండిగా వాదించి, మీరు మూర్ఖంగా మా మాటల కాదని, మా కెవ్వరికీ తెలియని చోటుకు పోయి వివాహం చేసికున్నా, సుజాతకు ఏమి యిచ్చి పోషించగలవు ఆలోచించు ఏమంత పెద్ద ఉద్యోగస్థుడవని సుజాత నీ వెనుక రావాలి? ధనం మూలం అన్నింటికి అది నీ దగ్గరలేదు నీ వెందుకూ కొరగావు. డబ్బుంటే అన్నిలోపాలనదే కప్పిపుచ్చుతుంది అప్పుడు నీ చదువుగానీ, కులంగాని నీ ప్రేమకు అడ్డురావు యౌవ్వనంలోఉన్న మీకీ విషయాలు అర్థంకావు నీవు జాగ్రత్తగా ఆలోచించగలవు ప్రేమత్యాగాన్ని కోరుతుంది నీవు సుజాత సుఖాన్నికోరు సుజాత జీవితాన్ని కాపాడు" అని

అమ్మమాటలు నాకర్థమయినాయి నేనేమీ మాటాడలేక పోయాను రాత్రంతా కన్నీరు మున్నీరుగా ఏడ్చాను గుండె తేలిక పడిన తరువాత ఒక నిర్ణయానికి వచ్చాను. 'డబ్బు సంపాదించుకుని వచ్చి నిన్ను పెళ్ళి చేసుకుంటాను' అని సుజాతకు చిన్న ఉత్తరం వ్రాసి అమ్మ తలదగ్గరుంచి వచ్చేశాను అమ్మ యిచ్చినదీ లేనిది, సుజాత ఉత్తరాన్ని చూచినదీ లేనిదీ నాకీనాటివరకూ తెలియదు

నే చదివిన చదువుకు నాకెక్కడా ఉద్యోగం దొరకలేదు కాని నా శరీరధారుఢ్యత, ఆటలలో ప్రావీణ్యత నాకు ఒక మిలటరీ ఆఫీసరు దగ్గర ఉద్యోగాన్ని తెచ్చిపెట్టాయి అతని వెంట తిరగటమే నా పని ఆ రోజుల్లోనే వేటయందాశక్తి ఏర్పడింది డబ్బు అందగానే అమ్మకు కొంత పంపాను వీలయినప్పుడల్లా పంపేవాడిని ఒక సంవత్సరంవరకూ సుజాత చేత నా ఉత్తరానికి జవాబు రాయించి పంపేది అమ్మ తరువాత ఉత్తరాలు రావటం మానేశాయి డబ్బు మాత్రం అమ్మకందినట్టు రసీదులు వచ్చేవి కోరి సుజాతను ఈ ఉద్యోగం నుండి ఎవరో తొలగించారని అర్థమైంది నాకు సుజాత నా కోసం వేచిఉంటుందని నా కెందుకో నమ్మకం ఉండేది అడవిలో తిరగటంలో, వేటలో, నాకు ఆకర్షణ కనిపించింది అడవుల్లో నిర్భయంగా తిరిగేవారం అతని దగ్గరనుండి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను అతని రికమెండేషన్మీదే మిలటరీలో ఉద్యోగం దొరికింది ఏడు సంవత్సరాల తరువాత డబ్బుతో తిరిగి వచ్చాను. కాని తిరిగివచ్చిన నాకేం మిగిలింది? అమ్మ రెండు సంవత్సరముల క్రితమే మరణించిందట మామయ్యే ఆమెను బూడిదచేశాడు అమ్మ పోయిన తరువాతే సుజాతకు వివాహమై పరాధీన అయింది నాకు మిగిలిందేదీ కనిపించలేదు ఏడ్వాలనిపించింది కాని ఏడుపు రాలేదు సుజాతను కలిసి నన్నుమరచిపొమ్మని చెప్పి అక్కడనుండి మకాం మార్చాను అనంతగిరిలో ఉండగా నిరంజన్తో నాకు పరిచయం కలిగింది విశాఖపట్నంలో మేము తరచుగా కలిసేవారం కాని అతనే సుజాత భర్త అని నాకు తెలియదు కాని తెలిసిన తరువాత మరి అక్కడా ఉండ మనసు కాలేదు. కాని వెర్రిఆశ సుజాతను చూడగలనని ఆ విధంగా నా మనసు పూర్వ పరిధిలోనే తిరగటం నాకు అశాంతి నిచ్చింది సుజాత ఎదురుగా ఉన్నంత కాలం, ఆనందం, బాధ, రెండు సమపాళ్ళలో నన్ను బాధించసాగాయి. అందుచేత చాలమట్టుకు నా కాలాన్ని అరకు, అనంతగిరి అడవుల్లో గడుపసాగాను అక్కడ ఉన్నంతకాలం నాకెవరూ గుర్తుకొచ్చే వారు కారు

జీవితం ఒక రంగుల కల. కలకంటున్నంత



జనవరి నెలలో మద్రాసులో నృత్య ప్రదర్శన లిచ్చిన అమెరికా బృందం డాన్ వాగనర్' ట్రూప్ ప్రదర్శించిన మీాట్స్ అండ్ బవుండ్స్ నృత్యనాటికలో శాలీహెస్ మరియు కారెన్ లీపీ

సెపే దాని ఆనందం తరువాత ఎదురయ్యేది విలక్షణ జీవితమే జీవితంలో ఏది మనల వరిస్తుందో, జీవితంలో దేనిని మనం కోరాలో మనకు తెలియదు

నేను కోరినదేదీ నాకు దొరకలేదు నేనూహించని జీవితాన్ని నేను భరిస్తున్నాను ఈ అడవి జీవితం నన్నువరించింది కాబట్టి నేను దానిని వరించాను నేను అడవి మనిషిని నా జీవితం అడవిలోనే ముగిసిపోవచ్చు నాకేమైన అయితే సుజాత ఏడుస్తుంది ఆమె కన్నీరు పెట్టటం నేను సహించలేను నేను చనిపోతే ఆమె ఏడుస్తుంది నేపోయిన తరువాత ఆమె కన్నీటిని చూడకపోయినా ఊహించగలను కాబట్టి ఆమె కన్నీరు నన్ను బ్రతకమంటుంది నేను చచ్చి పోవాలా? ఎందుకని? అసలు ఈ రోజున చావుమీద ఎందుకు నా ఆలోచనలు ముసురుకుంటున్నాయి బహుశా త్వరలో నేను చచ్చిపోతానేమో! అసంభవం! మేనీటర్ని చంపకండానా?'- నా ఆలోచనలు తెగలేదు లేచినిలబడ్డాను ఒక అడుగు ముందుకువేయబోతూంటే మా పని కుర్రవాడు పరిగెత్తుకుంటూ వచ్చి నా ఎదుట పడ్డాడు

"అమ్మగారూ! అయ్యగారు తగవుపడ్డారు అతనెక్కడికో వెళ్లిపోయారు అమ్మగారు కంగారు పడుతున్నారు అయ్యగార్ని ఎతకండి బాబూ!" లన్నాడు

విషయం అర్థమైంది నాకు

"అయ్యగారెక్కడికీ వెళ్లడు తిరిగివస్తాడు అమ్మగారుమాత్రం తొందరపడి ఇటురాకండ మూడు అయ్యగార్ని వెతికి తెస్తాను అమ్మగారికి చెప్పు వెళ్లు" అన్నాను, వాడు అదే పరుగుతో వెళ్లిపోయాడు

ముందుకు నడిచాను బెయిట్‌వున్న వైపు పులిరాదు అది అచోటనే దెబ్బతిన్నది కనుక మధ్యాహ్నం అది నిదురించిన చోటనే దానిని నేను చూడగలనని ముందుకు వెళ్లాను చెట్టుక్రింద, గుంటప్రక్క, పొదల వెనుకలేదు పులి కాని దాని ఉడుగుజాడలు అది ఏదారిని వెళ్లినదీ తెలియజేశాయి దిక్కును మార్చింది పులి కొండరాళ్ల ప్రక్కనున్న మెత్తని యిసుక వైపు సాగాయి జాడలు అది చాల ప్రమాదకరమైన ప్రదేశం ఆ కొండరాళ్ల వెనుక ఎక్కడైనాదాగి నాకై వేచి ఉండవచ్చు కొండరాళ్ల వెనుక నుండి వెళ్లినా అదే ప్రమాదముంది రైఫిల్‌నందుకుని జాగ్రత్తగ నడుస్తున్నాను నా వెనుక ఏదో కదలిక రైఫిల్ నందుకుని వెనుతిరగబోయాను వెనుక నుండి ఎవరో నన్నుపట్టి రెండు కాళ్లను నాస్వాధీనం

పెద్దపులి

నుండి తప్పించి ముందుకు పడద్రోశారు నే వెనుక తిరిగే అవకాశాన్ని నాకివ్వక నా మీద కూర్చుని నా మెడ చుట్టూ చేతులబిగించి- నాకు ఊపిరి ఆడటం మానేసింది వాడియైన గోళ్లు నా మెడను బిగించి (అవి పులిగోళ్లు కావు కాని అంత తీవ్రంగానే నన్ను బాధిస్తున్నాయి) నా మెడ మీద గాయం చేస్తు-ఇది ఎవరి పని? నాఊహ కందటంలేదు ఊహించినదానిని నమ్మశక్యం కావటం లేదు -ఒక కాలు నా నడుమును బలంగా నొక్కిపట్టి ఉంది నాకు ఊపిరి ఆడటంలేదు కానిరెండు చేతులను నేలకు అదిమిపట్టి గుండె నిండుగ శక్తిని పుంజుకుని, శ్వాసకోశాలలోని గాలిని బిగబట్టి, తిరగబడ్డాను నా నుండి తుళ్లిపోయిన ఆకారం నా దృష్టికి గోచరమైంది ముఖం మీద యిసుకను దులుపుకుంటూ చూశాను నా ఎదురుగా నిరంజన్ నేనులేస్తానేమో అని భయపడుతూ, నాకన్నా ముందుగా రైఫిల్ నందుకుని

"యూ! బ్లడీఫెలో యూ మస్టు డై నీవు బ్రతికి ఉండకూడదు సుజాతను నేను గాఢంగా ప్రేమించాను ఆమె కోసం వేటలో ఆసక్తి పెంచుకున్నాను ఆమెను ఇంకోరు ప్రేమించటం కూడ నేను సహించలేను నీవు చావాలి నిన్నామె ప్రేమించకూడదు నీవు చస్తేనే గాని సుజాత నిన్ను మరచిపోలేదు కాచుకో " అంటూ రైఫిల్ బైనెట్‌తో నా పొట్టలో ఒక పోటు పొడవ బోయాడు

"సుజాతా! ఇటురాకు వెళ్లిపో!"అంటూ కేకవేశాను నన్ను పొడవబోతున్న నిరంజన్ వెనుతిరిగాడు నేను లేచి సర్దుకుని, రైఫిల్‌ని అందుకున్నా

"మోసం!" అంటూ నా వైపు తిరిగి నా చేతిలోని రైఫిల్‌ను చూచి వెనక్కి అడుగేశాడు రైఫిల్‌ను పొజిషన్‌లోకి తెచ్చుకోలేని పరిస్థితిలో నిలబడిపోయాడు

"నిరంజన్! భయపడకు నిన్ను నేను చంపను నీవు బ్రతికిఉండాలి నీ కోసంకాదు, సుజాతకోసం, నాకోసం సుజాతను నేను ప్రేమించాను ఇప్పటికీ, ఎప్పటికైనా ప్రేమించగలను కామించనంతవరకూ నాకా హక్కు ఉంది సుజాత నిన్ను తన భర్తగ ప్రేమిస్తుంది పూజిస్తోంది గౌరవిస్తోంది ఆమెను అనుమానించి జీవితాన్ని నాశనం చేసికోకు స్త్రీ గృహిణిగా తన భర్తనే ప్రేమించగలదు గౌరవించగలదు దొంగచాటుగావచ్చి మీదపడే నీలాంటివాని చేతిలో చావాలనిలేదు నాకు నా చావునే నీవు కోరుకుంటే నే తప్పక చస్తాను నీవు ప్రస్తుతానికి వెళ్ళిపో" అన్నాను అతనిలో కదిలికను గమనించి రైఫిల్‌ను భుజానికి తగుల్చుకొని నొప్పిపెడుతున్న మెడను ఒకసారి సవరించుకొని నాలుగడుగులువేసి ఎందుకో అనుమానంవచ్చి వెనుతిరిగాను అదేసమయంలో నాభుజం ప్రక్కనుండి దూసుకుపోయింది బులెట్ ఆ సమయంలో ఏంచేయాలో నాకు తెలుసు నిరంజన్ నేనారకంగా తప్పుకుంటా ననుక్కోలేదు రెండోది, మూడోది అలానే వ్యర్థమైనాయి. నాలుగోసారి ట్రిగ్గర్ నొక్కాడు కాని ఫలితం లేకపోయింది నిరంజన్ ముఖం వెలవెలబోయింది నేను తప్పనిసరిగా ప్రతీకారం తీర్చుకుంటానని అతనికి తోచింది. వెనుకకు పరుగెత్తాలని తోచక రాళ్ళగుట్టకు, రాళ్ళకు రెండోవైపు పరుగుతీయ సాగాడు నిరంజన్.

"నిరంజన్! ఆగు ప్లీజ్! నిన్నేమీ చేయను" అంటూ కేకళ్ళువేశాను అతనికి నా మాటలు వినిపించలేదు రాళ్ళగుట్ట మీద నుండి బండరాయి క్రిందికి దొర్లింది గుట్టమీదున్న పెద్ద బండరాయి వెనుకనుండి విశాలమైన ముఖం – మెరుస్తున్న కళ్ళు కనిపించాయి నిరంజన్ పరిగెడుతున్నవైపున ఒడుపు చూచుకొని, శరీరాన్ని సాగదీసికుని ఒక్క ఉరుకు ఉరికింది మానీటర్ ఈ హఠాత్పరిణామాన్ని ఊహించని నిరంజన్ తత్తరపోవటం, అదే సెకెనులో నా రైఫిల్‌నుండి బులెట్ నిరంజన్ భుజం మీదనుండి దూకుతున్న మేనీటర్ పొట్టలోకి దూసుకుపోయింది నేలమీదపడి, రెండు కాళ్ళమీద లేచిన మేనీటర్‌వైపు గురిచూచి ట్రిగ్గర్ నొక్కాను బులెట్ మెడక్రింద నుండి వెన్నెముకలోకి దూసుకు పోయింది ముగ్గుర్ని పొట్టపెట్టుకుని, ఎనమండుగుర్ని గాయపరచిన మేనీటర్ నేలకూలింది నిరంజన్ నివ్వెరపోతూ నిలబడ్డాడు

"నిరంజన్ కదలకు' అంటూ రైఫిల్‌ని పట్టుకుని అతనిముందుకు వెళ్ళాను అతని కాళ్ళకు ఒకప్రక్కగా రక్తపు మడుగులోఉంది మేనీటర్ నిరంజన్ కళ్ళలో భయాన్నిచూచి చిరునవ్వు నవ్వుతు నా కెమారానుండి రెండు షెల్సుతీసి 'రీలు'ను కెమారానుండి బయటకు లాగి అతని కాళ్ళముందుకు గిరవాటువేస్తూ

"నిరంజన్ ఈ మేన్‌ఈటర్ని చంపిన ఖ్యాతి నీది చూపించు సుజాతకు గర్వపడుతుంది మరెప్పడూ అడవుల్లోకి రాకు నీలాంటి మేన్‌ఈటర్సుకి యిక్కడ తిండి దొరకదు ఈ మేన్‌ఈటర్ని మాత్రం యిక్కడనుండి రెస్టుహౌసుకు తీసికెళ్లే ప్రయత్నం చేసికో నీవు మళ్ళా యిక్కడికొచ్చే సరికి నేనుండను జీపు తిరిగి వచ్చే ఉంటుంది రేపుదయంలోగా నీవూ సుజాతా ఈ ప్రదేశాన్ని వదలిపొండి ఎప్పుడూ నాకంట పడకండి గోయవే!" అంటూ అరిచాను

నిరంజన్ పిచ్చిగా చూస్తూ రీలునందుకున్నాడు

"త్వరగా యిక్కడనుండి వెళ్లు. ప్లీజ్! గోయవే!" అంటూ అరిచాను నిరంజన్ తల వంచుకుని వెనుతిరిగాడు

రక్తంతో తడిసిపోయిన మేన్‌ఈటర్ రక్తం మడుగులో ఉంది ఇసుకమీగ మానీటర్ ప్రక్కగా పడుకుని దెబ్బతగలని భుజం మీద మెతారంగా రాస్తూ చుక్కలకేసి చూశాను ఒక్కటొక్కటే నెమ్మ నెమ్మదిగా ఉదయించే చుక్కలకి కూడ 'ఇది నా చివరి పులివేట' అనే విషయం తెలసిందని నేననుకోను వెచ్చని రక్తం నా పాదాలక్రింద వేడిగా తగులుతూంటే కొద్దిసేపు విశ్రాంతి కోసం నెమ్మదిగా కళ్లు మూశాను.

గృహిణులకు చిట్కాలు

★ కృష్ణతులసి ఆకులను మెత్తగా నూరి కొన్నాళ్ల పూస్తే తామర తగ్గుతుంది

★ బోడతరం ఆకులను మెత్తగా నూరి ఐదారురోజులు కట్టుకట్టినయితే — చనుకుదురు తగ్గిపోతుంది

★ ప్రతిరోజూ పడుకోబోయేముందు పాలలో రెండుచెంచాల తేనె కలుపుకుని త్రాగాలి భోజనం తర్వాత చక్కెరకేళీ తిని పరగడుపున ఉసిరికాయా, సాయంత్రం వెలగపండూ కొన్నాళ్ల తింటుంటే సన్నగా వుండే వాళ్ల లావెక్కే అవకాశాలున్నాయి

★ పిల్లల చెవులు కుట్టించినప్పుడు అవి మానక వాస్తాయి వాటిని 'కొయ్యకండల'ని అంటారు ఉప్పులోవుండే మట్టిబెడ్డలను నీళ్లతో అరగదీసి వాపుమీద వేస్తే త్వరగా తగ్గుతాయి

★ చక్కెరకేళీ అరటిపండుతో పంచదార కూడా కలుపుకుని తింటుంటే విరోచనాలు త్వరగా తగ్గిపోతాయి


★ వంటనూనెలో ఉమ్మెత్తఆకు రసం కలిపి తలకురాస్తే సేళ్ళు, ఈళ్ళు, చుండ్రు పోతాయి

★ బాదాంపప్పు పాలు పూస్తుంటే మొటిమలు పోతాయి

★ జాజికాయను నీటిలో చిక్కగా అరగదీసి బొడ్డుచుట్టూ, బొడ్డుమీదా పట్టిస్తూవుంటే నీళ్ల విరేచనాలు తగ్గుతాయి

★ తలకు రోజుకోసారి నిమ్మరసం పట్టించి, తలంటుపోసుకుంటే చుండ్రు మాయమవుతుంది

—శ్రీ రామలక్ష్మీ నారాయణమూర్తి





అజీర్ణం వల్ల మీరు భయపడుతున్నారా? హ్యాలెట్స్ మిక్స్చర్ తీసుకొని - తిరిగి తినడం ప్రారంభించండి!

జీర్ణశక్తికి తగిన జాగ్రత్త వహించక పోవడంవల్లే ఏమీ
తినలేక పోవడం. బద్ధకంగా ఉండటము — విసుగదల కోపం.
కడుపునొప్పి కూడాను.

హ్యాలెట్స్ మిక్స్చర్ శరణ్యాన్ని పొందండి. అతి
శీఘ్రంగా పనిచేస్తుంది. కడుపులో సంరక్షక పొరగా ఏర్పడు
తుంది. అదనంగా ఉండే అమ్లాలను హరించి సరిపరచును
నొప్పిని నివారిస్తుంది

విరేచనములకు నల్లమందు చేర్చిన హ్యాలెట్స్ మిక్స్చర్‌ను అడగండి



సి జె హ్యాలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

మద్రాసు 600 002, కలకత్తా 700 001

SAA/CJH/1192 TEL

సినిమా

విశ్వ (ఈశ్వర) రూపం !

విశ్వశాంతి పిక్చర్స్ అంతా కొత్తవాళ్లతో నిర్మిస్తున్న ''తీర్పు'' చిత్రం షూటింగు ఆరంభమైంది. వాళ్లకు విశ్వేశ్వరరావు గారిచ్చిన శిక్షణ నిష్ణాతులైన కళాకారులుగా రూపొందించే విధంగా వున్నది. వాళ్లచేత ఆయన నడక, వాచికం, అభినయం, భావ ప్రకటన చేయిస్తున్న పద్ధతి ప్రశంసనీయ ముగా వున్నది. ఆయన ఎన్నుకొన్నవాళ్ళు, పాత్రలకు నూరుశాతం న్యాయం చెయ్యడానికి చేస్తున్న కృషి అభినందనీయముగా వున్నది. నటీనటు లందరికీ నేర్చుకోవాలన్న తపన, బాగాచేసి మెప్పించాలన్న తాపత్రయం ఏర్పడ డానికి, కథకుడు విశ్వేశ్వరరావు తీసుకొన్న శ్రద్ధ, ఆసక్తి ప్రతి ఫ్రేములో కనిపిస్తుంది. ఈ చిత్రానికి ఆయనే దర్శకుడు గావడం ఎంత సమంజసమో, షూటింగు చూచిన నాకు బోధపడింది

కొత్తవాళ్ల పేర్లు

''తీర్పు'' చిత్రానికి విశ్వేశ్వరరావు సంభాషణలనుకూడా సమకూర్చారు.

ఈ చిత్రంలో నటిస్తున్న కొత్తవాళ్లు అందరూ సినిమాలలో రంగు పూయనివాళ్లే. వాళ్ల పేర్లు. సురేష్‌కుమార్, మనో రంజన్, కృష్ణాజీ, సంగీతా, సుజాతా, భగత్, వి కె. విశ్వేశ్వరరావు, సుబ్బారావు మున్నగు వారు ఈ చిత్రానికి చక్రవర్తి సంగీతాన్ని, మోహన్‌కృష్ణ ఛాయాగ్రహణాన్ని, హనుమంత రావు కూర్పును, మోహన సుబ్బారావులు సహ కార దర్శకత్వాన్ని చేపట్టారు.

జీవితపు చేదు నిజాలకు ప్రతిబింబమే విశ్వేశ్వరరావు వ్రాసిన ''తీర్పు'' కథ. ''ఉన్న వాడికి యింకా కావాలన్న పేరాశ, లేనివాడికి ఏమీ లేదేనన్న అసంతృప్తి నేటి సమాజంలో కనిపించే నిజాలు; అన్న అంశంపై అల్లబడి నది'' అన్నారు దర్శక, నిర్మాత విశ్వేశ్వరరావు. ''బంగారుపతకం లభించే కథ యిది'' అని నా మనసు చెప్పింది.

పండంటి సంసారం

నందినీ ఫిలింస్ నిర్మిస్తున్న మూడవ చిత్రం పేరు యిది. ఈ పేరు ఎంతవరకు సమంజసమో చెప్పగలరా అని దర్శకుడు పి. సి. రెడ్డిని ప్రశ్నించాను.

''సంసారాన్ని చక్కదిద్దే నేర్పు, ఓర్పున్న ఆడదానికి మాత్రమే చేతనవుతుంది. ఇంటికి దీపంలాంటిది యిల్లాలు మగవాడు ఎంత తెచ్చినా, ఎంత తేకపోయినా, ఇంటిగుట్టును కాపాడే శక్తి స్త్రీకి మాత్రమే వుంది. ఒక కుటుంబం యొక్క మంచిచెడ్డలు, గౌరవ మర్యాదలు కాపాడే విషయంలో స్త్రీ నిర్వ హించే పాత్ర గణనీయమైనది. అట్టి స్త్రీమూర్తి జీవిత కథ గాబట్టి పండంటి సంసారం మకుటం మా చిత్రానికి కరెక్ట్



ఎస్ కె. ఆర్. విజయవాడ

మీ దృష్టికి చాలాసార్లు తేవాలను కున్నాను. హిందూ దేవాలయాలలో మగ పూజారులే వుంటారు. స్త్రీలు ఎందుకు లేరు ?

మంచి ప్రశ్నేగాని, ఆడ పూజా రులు కూడా వుంటే యింక భక్తుల రద్దీని కంట్రోలు చేయలేమని – దేవా దాయాల శాఖవారు భయపడుతున్నా రేమో.

ఎస్ ఎస్ బి. పొద్దుటూరు

మిమ్ముల నెక్కువమంది ద్వేషిస్తా రెందుకు ?

వాళ్లకి నా పొగరు అరగదు ! అందుకని. ఇండియాకు స్వతంత్రం వచ్చిందికాని ఇండియన్స్‌కు ఎప్పుడు వస్తుంది ?

రాదు ! మనకి వ్యక్తిగత శీలమే గాని జాతీయ శీలం లేదు. మనం ఒకటి – మన దేశం ఒకటి అన్న భావన లేదు. రాష్ట్రాల వారీగా, జిల్లాలవారీగా, వూరూరుగా, పేట పేటగా – మనం గిరులు గీచుకుని...ఛస్తూ వుంటామేగాని – ఇంకోటి ఆలోచించం. ఇలాంటి జనానికి స్వాతంత్ర్యం వున్నా ఒకటే లేకున్నా ఒకటే–

జి వి ఆర్. పిఠాపురం

ఎన్నాళ్లనుంచో మిమ్మల్ని ఒక ప్రశ్న అడగాలని. స్త్రీలు ఎందుకు మారరు ? పురుషుడు అభ్యుదయ గామియై ముందుకు పోదామన్నా స్త్రీ వెనక్కి లాగుతుంది. కారణం ఏమిటి ?

ఏముంది ? బాధ్యతలూ, తరువాతి బరువులూ స్త్రీమీద వుంటాయి. అందుకే ఆమె – ఒక నిర్ణయం తీసుకుందుకు టైము తీసుకుంటుంది – ఆమె నిర్ణయం ఒక జీవిత కాలానికని తీసుకుంటుంది. మీలాగా ఆ క్షణా నికీ, ఆ రోజుకీ ... లెక్కనకాదు. ఒకసారి ప్రేమించానంటూనే పురుషుడు మళ్లీ మళ్లీ కొత్తముఖాలని ప్రేమిస్తూనే వుంటాడు. కాని ఆడది–ప్రేమించిన వ్యక్తినే ప్రేమిస్తూ– అతనివల్ల కల్గిన సంతానాన్ని అంతకంటే ప్రేమిస్తూ– బాధ్యతా శృంఖలాలకి కట్టుబడి పోతుంది. ఇది తోసిరాజని సంప్రదాయానికి ఎదురీదే స్త్రీలు యిబ్బందులు పడకా తప్పదు... సంఘంలో కించపడ్డం తప్పదు. మొగవాడు ముందడుగు పేరిట తన కిష్టమైన దేదైనా చేసేస్తాడు. (ఉదాహరణకి కాలపు ప్రేమ

బాగుంది మరింకేంటట మీ బాధ ? పోస్టులో పెళ్లి కుదరడంలేదా ? కట్నంకానుకలా ? ! శాఖా భేదాలా ? !!

అయినది'' అన్నారు పి. సి. రెడ్డి.

కథను దర్శకుని భార్య లలిత వ్రాసినప్పుడే, కథానాయిక ధనలక్ష్మి పాత్రకు మహానట భానుమతిని వూహించుకొన్నారట. ఆమె వూహమేరకు ధనలక్ష్మి పాత్రకు, భానుమతి సుందర ఆకృతిని యిస్తున్నారట. ఆమె అపూర్వ నటనకు, షూటింగు సమయాల్లో వచ్చే చూపరులు చప్పట్లు కొడుతున్నారట ఆమె భర్తగా గుమ్మడి, కుమారుడిగా శ్రీధర్ నటిస్తున్నారు





''పండంటి సంసారం''లో భానుమతి

''పండంటి సంసారం'' చిత్రంలో రాజబాబు, రమాప్రభ, సత్యనారాయణ, మణిమాల, అల్లు రామలింగయ్య, ఛాయాదేవి ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు ఈ చిత్రానికి అప్పలాచార్య రచనను, మహదేవన్ సంగీతాన్ని, సుకదేవ్ ఛాయను, బ్రహ్మం సహదర్శకత్వాన్ని చేపట్టారు. కె సుబ్బిరెడ్డి సమర్పించే యీ చిత్రాన్ని జె. ఏ రామసుబ్బయ్య నిర్మిస్తున్నారు తెలుగు సంవత్సరాదినాడు యీ చిత్రం విడుదల అవుతుంది

''అన్నదమ్ముల కథ''

నందినీ ఫిలింస్ నిర్మించబోయే నాలగవ చిత్రం 'అన్నదమ్ముల కథ' షూటింగు ఏప్రిల్‌లో ప్రారంభమవుతుంది. ఈ చిత్రంలో జయసుధ, ఆనంద్, గీతప్రసాద్, గిరిబాబు లాంటి వర్ధమాన తారలు ప్రధాన పాత్రలను పోషించగలరని కథకుడు, దర్శకుడు పి. చంద్రశేఖరరెడ్డి చెప్పారు.

''జన్మ జన్మల బంధం''

ఈ కథను తన శ్రీమతి వ్రాసినట్టు,

తారకరామా పిక్చర్స్‌లో రామారావు వాణిశ్రీ

దీనిని రంగుల చిత్రంగా నిర్మించదలచినట్టు, రాజకపూర్ సృష్టించిన 'బాబీ' తో పోటీపడే విధంగా రూపొందించదలచినట్టు నిర్మాత కాబోయే దర్శకుడు పి. సి. రెడ్డి చెప్పారు.

కొత్త కాపురం

ప్రసన్నలక్ష్మి పిక్చర్స్ నిర్మిస్తున్న యీ చిత్రం ఎనిమిది రీళ్ళవరకు వచ్చినట్టు నిర్మాత జి. వెంకటరత్నం చెప్పారు. మకుటమే సూచిస్తున్నది యిదొక ఫక్తు కుటుంబ

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

డి ఎమ్. కె ఆర్. [illegible]

ఉత్తరాల ద్వారా హృదయాలు ఏకం[illegible]

పెళ్లిళ్ల అంటూ చేసుకుంటున్న రెండో భార్యలు) కాని ఆడది అలా చేయలేదు. ఆంక్షలు ఆడదానిమీద ఎక్కువ. మగవాడికి అవేం అంత ముఖ్యమూకాదు—వాటిని త్రోసి రాజన్న పెద్దమనిషి మొనగాడనిపించుకుంటున్నాడే!!

ఎల్. కె. ఆర్ హైద్రాబాదు

ఉన్నతంగానూ వుత్తమంగానూ ఆలోచనలు పెరగాలంటే—ఎలాంటి పుస్తకాలు చదవాలి ?

చదివే పుస్తకాలలో వాటికి కిటుకులేదు. చేతలలో బ్రతకాలి—ఏళ్లలో కాదు. ఊహల్లో పెరగాలి—ఒక్క వూపిరితోకాదు. స్పందనతో మెదలాలి—ఉట్టి అంకెలతో కాదు. కాలం కొలవాలి—గుండె కొట్టుకోవడంతో—అప్పుడే, అలాంటివాడే—ఆలోచిస్తాడు. ఉన్నతంగా వూహిస్తాడు. ఉత్తమంగా ప్రవర్తిస్తాడు. కలకాలం నిలుస్తాడు.

పి పి. విశాఖపట్నం—4

కథ ఎలా రాయాలి ?

విశాఖలో వుంటూ యీ ప్రశ్న అడగడం ఏం బాగులేదు సార్. రా. వి. శాస్త్రిగారి లాంటి ఉద్దండులు పీలుస్తున్న గాలి పీలుస్తూ! అయినా మొదలు దగ్గిర మొదలుపెట్టి... ముగింపుదాకా రాస్తూ పోవాలి. అప్పుడు ఆపాలి. అదే చాలా మందికి తెలియదు!

కె ఎన్. డి. సికింద్రాబాదు

మిమ్మల్ని చాలా చాలా అడగాలని..

వద్దు. కొంచెం కొంచెం అడుగు చిట్టి తల్లీ—న్యూస్ ప్రింటు లేక పత్రికలవాళ్లు అవస్థలు పడుతున్నారు!

జి. ఎస్ పి. రాయగడ

అత్తయింటి వైపు ఎవరేనా వస్తే ముఖం మాడ్చుకుని అమర్యాద చేసే స్త్రీని ఏమనాలి ?

ఆ వచ్చిన అత్తింటి వారు మటుకేం తక్కువ తిన్నవాళ్లా యేమిటి ? ఇదేదో తమ స్వంతమైనదనీ, ఎక్కడో పుట్టి పెరిగి అదృష్టంకొద్దీ యీ కొంపలో పడ్డది—తమకి పరాయిదనీ చూడరా ?!

చిత్రమని. చిత్ర కథను కళ్యాణీ జగన్నాథ్, సినిమా అనువాదాన్ని పి. సి. రెడ్డి, సంభాషణలను బొల్లిముంత వ్రాశారు.

'కొత్త కాపురం' చిత్రంలో అయిదు జంటలు వున్నాయి. కృష్ణ – భారతి ఒకటి; ఎస్వీ రంగారావు – కృష్ణకుమారి మరొకటి; చంద్రమోహన్ – అనిత యింకొకటి; అల్లు రామలింగయ్య – హేమలత వేరొకటి; పద్మనాభం – రమాప్రభ కడపటిది ఈ చిత్రానికి మహదేవన్ సంగీతాన్ని, మహేశ్వర రావు కూర్పును, లక్ష్మణగోరే ఛాయను, చలం కళను, బ్రహ్మం సహకార దర్శకత్వాన్ని చేపట్టారు. ఈ చిత్రానికి పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు. పల్లెటూరి రైతుగా కృష్ణ వుదాత్తమైన పాత్రను పోషిస్తున్నారు "కొత్త కాపురం" చిత్రంలో. వినయం, విశ్వాసం వున్న వ్యక్తిగా ఆయన పాత్ర రూపం దాల్చింది యీ చిత్రములో.

లోకేశ్వరీ ఆర్ట్ పిక్చర్స్!

ప్రసిద్ధ నవలా రచయిత్రి మాదిరెడ్డి సులోచన విరచితమైన "సంసార నౌక" కథను ఆధారంగా గొని, చలన చిత్రంగా తయారు చేస్తున్నారు యువ నిర్మాత ఏ.కె.వి. ప్రసాద్. ఈ చిత్రానికి సి.ఎస్.రావు దర్శకుడు. మాటలను బొల్లిముంత, సంగీతాన్ని చక్రవర్తి సమకూరుస్తున్న యీ చిత్రం పది రీళ్ళు పూర్తయినట్లు నిర్మాతచెప్పారు.

పై చిత్రంలో అన్నదమ్ములుగా ప్రభాకరరెడ్డి, కృష్ణ, వారి భార్యలుగా సావిత్రి, శారద నటిస్తున్నారు. ఈ చిత్రంలో శుభ, రోజారమణి, ప్రసాద్‌బాబు, రంగారావు, రాజబాబు, రమాప్రభ, చంద్రమోహన్, విజయలలిత, కె. విజయ, వై. వి. రాజా ముఖ్య భూమికలను ధరిస్తున్నారు.

ప్రభాకరరెడ్డి, కృష్ణలకు తండ్రిగా రావు గోపాలరావు చాలా ప్రాధాన్యత వున్న పాత్రను పోషిస్తున్నారు. ఆయన నట జీవితంలో పెద్ద మలుపును తెచ్చే పాత్ర యిది అవుతుంది. ఆయనచేత అద్భుతంగా చేయిస్తున్నారు, సి. ఎస్. రావు.

మరొక దేవదాసు వస్తున్నాడు!

'నటసామ్రాట్' నాగేశ్వరరావు అద్వితీయంగా నటించిన దేవదాసు పాత్రను హిందీ అగ్రనటుడు దిలీప్ పోషించిన విషయం, వీళ్లిద్దరికీ ముందే సైగల్ ధరించిన నిజం ప్రజలకు తెలిసినదే. ఇటీవల చాలామందికి మళ్లీ దేవదాసు నిర్మిస్తే ఎలావుంటుంది



"భారతి"లో లత

అన్న ఆలోచన జనించింది. కానీ ఎవ్వరూ పూనుకోలేకపోయారు.

శ్రీ విజయ కృష్ణా మూవీస్

ఈ సంస్థ "దేవదాసు" జీవిత చరిత్రను పూర్తి రంగులలో నిర్మించడానికి నిర్ణయించింది. "దేవదాసుగా కృష్ణ, పార్వతిగా విజయనిర్మల, చంద్రముఖిగా భారతి. పార్వతికి తాళికట్టిన భర్తగా గుమ్మడి నటించగలరు" అన్న వార్తను హీరో కృష్ణ చెప్పారు. చిత్రానుకరణ, దర్శకత్వంను 'మీనా' ఫేమ్ విజయనిర్మల చేపట్టగలరని, సంగీతాన్ని రమేష్‌నాయుడు సమకూర్చగలరని ఆయన చెప్పారు. షూటింగు ఎప్పుడు ప్రారంభించినా, చిత్రం డిశంబరు యిరవై ఏడున విడుదల చెయ్యడం తథ్యము అన్నారాయన.

మట్టి గాజులు

"మాయదారి మల్లిగాడు" రంగుల చిత్రాన్ని అందించిన రవి కళామందిర్ తలపెట్టిన రెండవ చిత్రం పేరు యిది. కథను ఆదుర్తి వ్రాయ, మాటలను సత్యానంద్ సమకూర్చ, సంగీతాన్ని మహదేవన్, ఛాయను రామకృష్ణరావు, కళను తోట చేపట్ట ఈ చిత్రాన్ని ఆదుర్తి భాస్కర్, ప్రసాద్ నిర్మిస్తున్నారు. కృష్ణ, మంజుల ముఖ్యపాత్రలను పోషించే ఈ చిత్రం షూటింగు మార్చిలో ప్రారంభమవుతుంది.

ఆదుర్తి దర్శకత్వంలో రామారావు

చాలాకాలం తరువాత 'నటరత్న' రామారావునటించే చిత్రాన్ని, ఆదుర్తి సుబ్బారావు డైరెక్ట్ చేసే మంచి రోజులు వచ్చాయి. ఇటీవల ప్రత్యగాత్మ, రామారావు ఒక చిత్రంలో కలిసి పనిచెయ్యడం సంభవించింది. అతి త్వరలో 'ఆదుర్తి – నటరత్న' కలిసి పనిచేసే చిత్రం తయారు కాబోతూంది.

దేవులపల్లి రైలుబండి!

విజయలక్ష్మి మూవీస్ నిర్మిస్తున్న మూడవ చిత్రంకోసం మహాకవి దేవులపల్లి ఒక రైలుబండిపాటను వ్రాశారు. ఆ పాటను సుశీల, బాలుచేత మహదేవన్ పాడించారు. చిత్రంలో చలం, భారతిలపై ఆ పాట చిత్రీకరించబడుతుంది.

"అరె! చిక్ చిక్ చిక్ చిక్ రైలుబండీ,
అది చకచక చకచక వెళ్తుందండీ,
మైలుబండీ"

అంటూ బాలు ప్రారంభిస్తే,

"పప్పుబువ్వ తిన్నావంటే...తిన్నావంటే,
పండరిపురమే వెళ్లొచ్చు.. వెళ్లొచ్చు"

అని సుశీల ఓదారుస్తుంది.

దర్శకుని కథ

ఒరిజినాలిటీ వున్న దర్శకుడు విశ్వనాథ్. ఆర్టిస్టులను సృష్టించగల సమర్థుడు విశ్వనాథ్. కథకు, కథనానికి ముఖ్యత్వం యిచ్చే మొండివాడు విశ్వనాథ్. ఆయన్ను క్రియేటివ్ జీనియస్ అనడం న్యాయం, ఆయన వ్రాసిన కథ జి. వి. ఎస్. రాజుకు నచ్చింది. ఆ కథకు డి. వి. నరసరాజు వ్రాసిన రచన రమణీయతను యిచ్చింది. పాత్రలకు సరిపోయే ఆర్టిస్టులను ఎన్నుకొన్నారు, దర్శకుడు. చలం, భారతి, జయంతి, సత్యనారాయణ, శుభ, కె. విజయ ఎన్నుకోబడిన తారాగణం.

అల్లూరి సీతారామరాజు

తెలుగులో తొలి రంగుల సినిమాస్కోపు చిత్రంగా అల్లూరి సీతారామరాజు రూపం అందుకొన్నాడు. ఈ చిత్రం రషస్ చూచిన వాళ్లు నాతో అన్న మాటలను ప్రేక్షకుల చెవిని వెయ్యడం మంచిదనుకొంటున్నాను.

గుమ్మడి : ఇంతవరకు యింత మంచి సినిమాస్కోపు చిత్రం హాలీవుడ్‌లో కూడా రాలేదేమో అనిపిస్తుంది. కృష్ణ అసాధారణంగా నటించారు. సంచలనాన్ని సృష్టించే చిత్రంగా, ప్రజల గుండెలకు హత్తుకుపోయే చిత్రముగా సీతారామరాజు నిర్మితమైంది.

సత్యనారాయణ : అమోఘమైన నటనను ప్రదర్శించారు హీరో కృష్ణ. రెండు పుటల సంభాషణలున్న సన్నివేశాలలో ఆయన ప్రదర్శించిన హావ, భావాలు అద్వితీయంగా వున్నాయి. ఈ చిత్రం ఒక ఏడాదిపాటు ఆడేది ఖాయం.

రావుగోపాలరావు : అబ్బో, అబ్బో, హీరో కృష్ణ ఎంత అద్భుతంగా నటించారు. సీతారామరాజు పాత్రలో జీవించినట్టు నటించారు. తెలుగువాళ్ళు గర్వపడే విధంగా చిత్రం తయారైంది.

ఈ ముగ్గురు తక్కువ చెప్పారేమో అనిపించింది. చిత్ర పరిశ్రమతో సంబంధంలేని వ్యక్తులు వాళ్ళ భాష్యం కంటె వెయ్యిరెట్లు ఎక్కువ చెప్పారు. ఎవరు చెప్పినా, త్రిపురనేని మహారధి రచనా రమణీయతను మొదట చెప్పి, మిగతావి తరువాత చెప్పారు. "హ్యాట్స్ ఆఫ్ టు మహారధి".

సత్యనారాయణ పుట్టినరోజు

అదొక అందమైన భవనం. అది సత్యనారాయణకు సొంతం. ఆ భవనం దేవేంద్రుని సభామండపంవలె శోభిల్లింది. రంగు రంగుల విద్యుద్దీపాల కాంతులతో, అప్సరసలాంటి కాంతుల సమ్మేళనంతో ఆ భవనం భువనైక మోహనంగా కనిపించింది. వచ్చిన అతిథులందరూ కానుకలతో, పూలదండలతో సత్యనారాయణను సత్కరించి, శుభాశీస్సులను అందించారు. అంతలో మేనక లాంటి దేవకన్య తళుక్కున మెరిసింది. మెరిసి, తన అందచందాలను విరబోసింది. తన నృత్య కళా

"అందరూ దొంగలే"లో శోభన్, లక్ష్మి





అనుపమవారి ''భూమికోసం'' చిత్రం చేబ్రోలులో ఔట్‌డోర్ దృశ్యాలు చిత్రీకరించినప్పుడు దర్శకులు శ్రీ కె. బి తిలక్, వారికి ఇరుప్రక్కలా దేవరపెట్టి వేషంలో హీరో చలం, వర్ధమాన నూతన నటి కుమారి విజయ.

కౌశలంతో అక్కడి వాళ్లను మంత్రముగ్ధుల్ని చేసింది.

''అందాలే పుట్టినరోజు
ఆనందం మెట్టినరోజు
ఆకాశదీపాల, మేఘాల వుయ్యాల
ఊగాలి ఈ రోజు'' అంటూ ఆమె

పూగుతుంటే, అందరి కళ్ళు ఆమెనే చూడ సాగాయి ''కట్'' అన్నారు దర్శకుడు వీటూరి ఈ రసవత్తరమైన దృశ్యం మనో రంజనీ పిక్చర్స్‌వారి ''భారతి'' చిత్రంలో కన్నుల పండుగ చేస్తుంది దివినుండి భువికి దిగివచ్చిన అందగత్తెగా లత నటించింది ఈ చిత్రాన్ని కె. వెంకట మునిరెడ్డి నిర్మి స్తున్నారు. జమున, కృష్ణంరాజు ప్రధాన జంటగా నటిస్తున్నారు

''ముగ్గురు అమ్మాయిలు''లో ఒక దృశ్యం



వింతవేషాలలో రామారావు, అంజలీదేవి

ఎన్మజా మూవీస్‌వారి ''దీక్ష'' చిత్రంలో 'నటరత్న' రామారావు, అంజలీదేవి వింత వేషాలను వేస్తున్నారు. ఇంతవరకు దంపతు లుగా, నటించిన రామారావు, అంజలీదేవి తల్లీ, కొడుకుల రూపాల్లో కనిపించడం వింతకాదా? అంజలీదేవి, ఎన్టీఆర్ తండ్రికి రెండవ భార్యగా నటిస్తున్నది. ఈ చిత్రంలో రామారావు తండ్రిగా ప్రభాకరరెడ్డి, చెల్లె లుగా కె. విజయ నటిస్తున్నారు. కథా నాయికగా జమున నటించే యీ చిత్రానికి కె. ప్రత్యగాత్మ దర్శకుడు. 'మనసు — మాంగళ్యం' నిర్మించిన కుటుంబరావు దీక్షతో నిర్మిస్తున్న రెండవ చిత్రం యిది.

మంచి మనుషులులో జగ్గయ్య

జగపతి పిక్చర్స్ పంచరంగుల్లో నిర్మి స్తున్న ''మంచి మనుషులు'' చిత్రంలో శోభన్‌బాబు, మంజులతోబాటు జగ్గయ్య, సత్యనారాయణ ముఖ్య భూమికలను ధరిస్తు న్నారు. ఈ చిత్రానికి వెంకటరత్నం, కృష్ణా రావు, సంజీవి, ఆత్రేయ, మహదేవన్ లాంటి మేధావులు పనిచేస్తున్నారు. భారీ నిర్మాత వి. బి. రాజేంద్రప్రసాద్ డైరెక్ట్ చేస్తున్న (తెలుగులో) నాలగవ చిత్రం యిది

సాతనూరులో శోభన్, లక్ష్మి

పల్లవి ప్రొడక్షన్స్‌వారి ''అందరూ దొంగలే'' రంగుల చిత్రం అవుట్‌డోర్ షూటింగు సాతనూరులో జరిగింది. శోభన్ బాబు, లక్ష్మి టాంగాలో పయనిస్తూ పాడిన ప్రేమ పాట అక్కడ చిత్రీకరించబడింది. ఆచార్య ఆత్రేయ వ్రాసిన ఆ పాటను కొంత యినా మీకు తెలపడం నా ధర్మంగా భావి స్తున్నాను.

''ఓర్నాయాల! చూశావురా ఈవేళ
పిల్లంటె పిల్లకాదు, వర్ణించ వల్లకాదు
అడగొద్దురో దానందచందాలు''

అంటూ మగవేషంలో వున్న లక్ష్మిని శోభన్ బాబు వుడికించాడు. ఆమె మాత్రం తక్కువ తినిందా?

''ఓర్నాయాల, చూశావా ఈవేళ
ఏమేమి చూశావు, చూసి ఏమి చేశావు
చెప్పొద్దురో — దానందచందాలు''

అంటూ శోభన్‌బాబును ఎదురు ప్రశ్న

వేసింది. ఈ పాటను రామకృష్ణ, సుశీల పసందుగా పాడారు. మహదేవన్ సంగీతసారధి. ఈ చిత్రానికి జగపతీనాధుడు, ప్రేక్షకుల అభిమానధనుడు అయిన వి. బి రాజేంద్ర ప్రసాద్ దర్శకుడు ఈ చిత్రానికి ఎస్ వెంకట రత్నం పెద్ద యస్సెట్ అనే చెప్పాలి

తాతమ్మ కల

'నటరత్న' దర్శకత్వంలో అత్యుత్తమ చిత్రంగా తాతమ్మకల రూపొందినట్లు, అనే కులు చెప్పారు. ట్రీట్‌మెంట్ వ్రాయడంలో సిద్ధహస్తుడు రామారావు. ఆర్టిస్టులచేత సరయిన రిజల్ట్సు తెప్పించడానికి సెట్లో ఆయన తీసుకునే శ్రమ, శ్రద్ధ ప్రశంసనీయం. ఈసారి తాతమ్మకల చిత్రం చరిత్రను సృష్టించడం తథ్యం. కథను ఎన్టీఆర్ వ్రాశారు మాటలను డి వి నరసరాజు సమకూర్చారు. రాజేశ్వరరావు సంగీతాన్ని, గోఖలే శిల్పాన్ని, సత్యనారాయణ ఛాయను చేపట్టారు

'తా త మ్మ క ల' చిత్రంలో యిద్దరు ఢీకొన్నారు రామారావు, భానుమతి పోటీపడి నటించారు. ఈ పోటీలో ఎవరు నెగ్గారో నిర్ణయించవలసినది ప్రేక్షకులే. చిక్కటి కథ, చక్కటి మాటలు, అపూర్వ నటనగొన్న ఈ చిత్రం ప్రజలను ఆకట్టుకోవడంలో ఆశ్చర్యమేముంది ?

'తాతమ్మకల' చిత్రంలో నటరత్న చిరంజీవులు ప్రసాద్, హరికృష్ణ, బాలకృష్ణ ప్రధాన పాత్రలను పోషించారు చిరంజీవి బాలకృష్ణ తండ్రిని మించిన యశస్సును ఆర్జించే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో కాంచన, శుభ, రోజారమణి, రాజబాబు, రమణారెడ్డి, విజయలలిత ముఖ్య భూమికలను ధరించారు.

భార్యా భర్తలుగా పద్మశ్రీలు

భరణీ కంబైన్స్‌వారి మొదటి చిత్రం షూటింగు పూర్తయినది. ఈ చిత్రంలో వైవిధ్య స్వభావాలుగొన్న ఆలుమగలుగా భానుమతి, రామారావు నటించారు. ఇద్దరికీ సమానమైన పాత్రలు దొరికాయి. ఇద్దరూ వాటి అంతు చూశారు. 'వివాహబంధం' తర్వాత యిద్దరు పద్మశ్రీలు కలిసిన చిత్రం యిది.

ఈ చిత్రాన్ని సర్వజనరంజకంగా, ప్రేక్షకులు పదికాలాలపాటు జ్ఞాపకం వుంచుకొనే విధంగా రూపొందించడంలో భానుమతి తీసుకొన్న శ్రద్ధాసక్తులు ఆద్యంతం కనిపిస్తాయి. ఈ చిత్రంలోని పాటలు బహుళప్రచారం పొందాయి. ఏ నోట విన్నా ఈ చిత్రంలోని పాటలే వినిపిస్తున్నాయి.ఇందులో భానుమతి గానంచేసిన అష్టపదికి వాళ్లకూడా తలూపక తప్పదు బహుముఖ ప్రజ్ఞావంతురాలు అన్న ప్రయోగం ఆమెకుమాత్రమే వర్తిస్తుందని, ఈ చిత్రం చూచిన ప్రేక్షకులు ఒప్పుకొంటారు

మాసు, క్లాసు అన్న తారతమ్యం వున్నది నిజమయితే, ఆ రెండు వర్గాలకు నచ్చే విధంగా భానుమతి తన చిత్రాన్ని రూపొందించింది అనే చెప్పాలి ఈ చిత్రానికి డి. వి నరసరాజు మాటలను వ్రాశారు ప్రధాన పాత్రలను గుమ్మడి, లత, పద్మనాభం, చంద్రమోహన్, ధూళిపాళ, రావికొండలరావు, ఛాయాదేవి, రాధాకుమారి, మాడా, మమత, ప్రసన్నరాణి, విజయభాను పోషించారు. ఒక ముఖ్య భూమికను శ్రీకాంత్ ధరించారు

శ్రీకాంత్‌కి భానుమతి ప్రశంస !

"శ్రీకాంత్ మంచి నటుడు తెలుగువాడు. నేర్చుకోవాలన్న ఆసక్తి, చెప్పింది చెయ్యాలన్న భక్తి శ్రీకాంత్‌లో నాకు కనిపించాయి. సరిగ్గా వుపయోగించుకోగలిగితే, మంచి రిజల్ట్సును యివ్వగల సత్తా శ్రీకాంత్‌లో వున్నది. 'అయ్ విష్ హిమ్ ఆల్ ది బెస్ట్'" అంటూ అతగాడికి తన ఆశీస్సులను అందచేసింది, మహానటి భానుమతి

—శ్రీనివాస్



గోవా ముఖ్యమంత్రి శ్రీమతి శశికళా కాకోడ్కర్, శ్రీ నాగేశ్వరరావుకి గోవా ఆంధ్ర మహాసభ తరపున సన్మానపత్రాన్ని సమర్పిస్తున్న దృశ్యం. ఈ సభ పాంజింలో జరిగింది. చిత్రంలో తార లక్ష్మి వున్నది.

పేయింగ్ గెస్ట్

పెద్ద కథ

(గత సంచిక తరువాయి)

ఆ మర్నాడు ఆదివారం. చలపతికి సెలవుకావడంతో, సినిమా ప్రోగ్రాం వేశాడు. చలపతి భార్య కమలకూడా వస్తానందిట. మూడు టికెట్లు రిజర్వు చేయించి, వచ్చాడు చలపతి.

"మీమధ్య నేనెందుకు ... మీరు వెళ్లిరండి!" అన్నాడు సత్యం.

'మరి టికెట్లు మాటేమిటి ? పద ... పద" అంటూ కసురుకొని బలవంతంగా బయలుదేరదీశాడు చలపతి.

వరండాలో ఎదురైన వసుధను చూసి నవ్వుతూ పలకరించాడు చలపతి

"మాస్టారు వస్తున్నారా మీతో ?" అంది సత్యంతో మాట్లాడాలని వచ్చిన వసుధ సత్యం తయారవడం చూసి.

"ఆఁ.. వూరికే గదిలో కూర్చోవడం ఎందుకని . నేనే లాక్కెళ్తున్నాను ఆదివారం ఒక్కరోజు సెలవుంటే యింట్లో తోచిచావదండి. వీడు అస్తమానం గదిలోనుండి కదలకుండా విగ్రహంలా పడుకుంటాడు" అంటూ నవ్వాడు చలపతి వసుధ కూడా నవ్వి లోపలకు వెళ్లిపోయింది.

"ఆవిడ వస్తుందేమొ అడక్కపోయావా ?" అన్నాడు సత్యం

"మనతో ఎలావస్తుంది ?" అన్నాడు చలపతి

"మీఆవిడ వస్తుందికదురా! "

"కాని టికెట్లు మూడేగా ? మరి . ఆవిడకో. "

"ముందు అడగరాబాబూ! వస్తానంటే అక్కడ తీసుకోవచ్చు "

"ఇప్పుడు నేనడిగితే బావోదు. నువ్వే అడిగి థియేటర్ దగ్గరికి వచ్చెయ్ నేవెళ్తా" అన్నాడు చలపతి

"టికెట్లు తీసిపెట్టరా చలం "

"ఆవిడ వస్తుందంటావా ?"

"వస్తుంది ఎందుకురాదు ' అన్నాడు సత్యం సత్యం మొహంలోకి పరీక్షగా చూస్తూ, "దార్లో పడ్డావురా సత్యం" అంటూ వెళ్లిపోయాడు చలపతి ముసిముసిగా నవ్వుకుంటూ

చలపతి వెళ్లిపోయాకగాని వసుధను ఎలా అడగాలో తెలీలేదు సత్యానికి పిలవాలనుకున్నా, పిలవలేకపోయాడు వసుధ బయటికొస్తుందేమోనని చాలా సేపు ఎదురుచూసాడు సత్యం

"ఏంకావాలి బాబూ " అంది ఎందుకో బయటికి వచ్చిన సుభద్రమ్మ, వరండాలో తచ్చాడుతున్న సత్యాన్ని చూసి.

"వసుధగారి నోసారి పిలవండి" అంటూ నసిగాడు. ఆవిడ లోపలకు వెళ్లగానే, గదికి వేసిన తాళంతీసి లోపలికివెళ్లి కూర్చున్నాడు సత్యం.

"మీరింకా వెళ్లలేదూ మాస్టారూ ?" అంటూ వచ్చింది వసుధ.

"మరేంలేదండి. మీరు సినిమాకి వస్తారేమోనని అడగమన్నాడు చలం." అన్నాడు సత్యం చలం పైకి తోసేస్తూ.

"నేనా ?" అంది వసుధ.

"ఆఁ.. కమలకూడా వస్తోందిట. మీరు వస్తారేమోనని..." అంటూ వసుధ సూటిగా మొహంలోకి చూడ్డంతో తలవాల్చుకున్నాడు.

"నేను . నేను రానండి...నాకు కాస్త పనుంది" అంది వసుధ వెళ్లిపోబోతూ

"అహఁ మీరు. .వస్తారని తీసుకొస్తానని, టికెట్టుకూడా తీసుకోమని చెప్పాను ప్లీజ్ మీరు.. రావాలి" అన్నాడు అర్థిస్తున్నట్టుగా

"నన్ను అడగండె నేను వస్తానో రానో తెలియనిదే టికెట్టు తీసుకోమని ఎలా చెప్పారూ ?" సూటిగా అడిగింది.

"మీరు తప్పకుండా వస్తారనే అలా చెప్పాను క్షమించండి " అన్నాడు సత్యం, బుద్ధిమంతుడిలా తప్పు ఒప్పుకుంటూ. వసుధ లోపలికి వెళ్లిపోయింది. ఎలాంటి సమాధానం చెప్పకుండా లోపలికి వెళ్లిపోవడంతో, ఉస్సురంటూ కూలబడ్డాడు సత్యం. మనస్సంతా చికాకైపోయింది.

"ఆమె వస్తుందనీ, రమ్మని పిలవడం ఏం బావుంది ? ఆవిడ తనతో ఎలా వస్తుంది ? ఎలా వస్తుంది ? అసలు ఎందుకు రావాలి ? ఆమె వస్తుందని చలపతితో ఎందుకు చెప్పినట్టు తను ? అసలు .. అసలు తనలో ఏదో మార్పు వస్తోంది తను మునుపటి సత్యంలా లేడు కాదుమరి ఆవిడ రానంటె తానెందుకిలా ఆలోచిస్తూ ఏమూలో బాధపడుతున్నాడూ ?" ఆలోచనలతో చాలాసేపు, సతమతమైపోతూ, చివరికి, బరువుగా నిట్టూర్చి, నీరసంగా లేచి, చలపతి గుర్తుకురావడంతో గదికి తాళంవేసి మెట్లు దిగుతున్న సత్యం, "మాస్టారూ!" అన్న వసుధ పిలుపుకు ఆగిపోయాడు.

వసుధను చూస్తూనే సత్యం కళ్ళు మెరిసాయి. ఎంతో నిరాడంబరంగా ముస్తాబు పూర్తయిందనిపించి, తనతో రావడానికి సిద్ధమైన వసుధను క్షణంసేపు ఆనందంతో మనసు పరుగులీస్తుంటే మైమరచి చూసాడు సత్యం

వసుధ మొహంలో అమాయకత్వంతోపాటు, ఆ రెండు కళ్ళలో ఏదో నీలితెర అప్పుడప్పుడు తొంగిచూస్తూ వుంటుంది.

"పదండి మాస్టారూ !" అంది వసుధ

"థ్యాంక్స్" అన్నాడు సత్యం అడుగు ముందుకు వేస్తూ

వసుధ వెనకే వచ్చిన సుభద్రమ్మ జంటగా వెడుతున్న వారివంక చూస్తూ ఏదో ఊహ మెదలగా, "అంత అదృష్టమా . భగవాన్" అనుకుంది కళ్ళనీళ్ళు నింపుకుంటూ.

సత్యం మొహంలో, కళ్ళలో కనిపించే కాంతికి, ఆనందానికి అర్థాన్ని వెదుక్కుంటున్న వసుధ అల్లరిగా కబుర్లు చెబుతున్న సత్యాన్ని చూస్తూ "మూగి" అంటూ వకుళ విసుక్కున్న "మొద్దబ్బాయి యితనేనా" అనుకుంది

వసుధ అలా తన మాట వింటూనే, రానంటూనే రావడం, సుభద్రమ్మకూడా తన అంగీకారం తెలపడం చూసి, అలాంటి క్షణం ఊహించని సత్యం, ఎంతో సంతోష పడిపోయాడు అతనిలో ఏమూలో పెరగాలనుకుంటున్న ఆశామొలక జీవం పోసుకుంది

చలపతి మరోసారి ఉచితంగా ఓ సలహా పారేసాడు

"ఆ అమ్మాయి ఎంతో మంచిది నెమ్మదస్తురాలు నీ మూగితనాన్ని ఎంతో ఓర్పుగా భరిస్తుంది ఆలోచించు నేను సుభద్రమ్మతో మాట్లాడతాను" అంటూ

ఆలోచిస్తూ ఆ రాత్రి చాలాసేపటివరకు నిద్రపోలేదు సత్యం

'నా' అనేవారు లేని తనను మేనత్త చేరదీసి పెంచింది ఆవిడతోతప్ప మరొకరితో మాట్లాడాలంటే భయంతో వణికిపోయే తనలో ఆ పిరికితనం తనతోపాటు పెరిగింది అందుకే ఒంటరితనాన్ని ఓపిగ్గా భరించగలిగాడేతప్ప ధైర్యంగా అడుగు ముందుకు వేసి, తోడును వెదుక్కోలేకపోయాడు కాని.. ఈనాడు వసుధ తన మూగి, ఒంటరి జీవితంలోకి హఠాత్తుగా ప్రవేశించింది ఆవిడ్ని దూరం చేసుకుంటే బహుశా రోజీ మాట నిజం అవుతుందేమొ !!

మర్నాడు మూడు గంటలు దాటాకా యింటికి వచ్చిన సత్యం హడావిడిగా సూట్‌కేసు సర్దుకోవడం చూసి, "ఎక్కడికో వెడుతున్నావ్ బాబూ !" అంది సుభద్రమ్మ

"క్యాంపు కెడుతున్నానండి" అన్నాడు కాసేపటికి వసుధ వచ్చింది

"భోజనం చేసివెళ్ళండి మాస్టారూ !" అంది

"మరో అరగంటలో ట్రెయినుందండి వెళ్ళాలి" అన్నాడు

ఆలేటి నాగమణి

"మళ్ళీ ఎప్పుడొస్తారూ ?" ఈసారి వసుధ ప్రశ్నకు సర్దుకోవడం ఆపి రెండు క్షణాలు తేరిపార ఆమె మొహంలోకి చూస్తూ "నేను వచ్చేసరికి బహుశా స్కూళ్ళు తెరుస్తారనుకుంటా మీరు వెళ్ళిపోతారేమో ! అమ్మగారిని తీసికెడతారా ?" అన్నాడు

"భయపడకండి మాస్టారూ ! అమ్మ నాతో రావడంలేదు నన్నే ట్రాన్స్‌ఫర్ చేయించుకోమంటుంది మీరు బెంగ పడకండి భోజనానికి ఇబ్బంది అవుతుందని" అంది నవ్వుతూ సత్యం మాట్లాడలేదు — ఏదో హఠాత్తుగా గుర్తుకు రావడంతో టేబుల్ సొరుగు లాగి, అందులో కవర్లో భద్రంగా దాచిన వసుధ వాచీని తీసియిచ్చాడు

"ఏమిటిది" అంది కవర్లో భద్రంగా వున్న వాచీని చూస్తూ

"అది ఆడవాళ్ళు పెట్టుకునే వాచీ అని మీరే అన్నారు గుర్తుందీ కదూ ! ఒది తీసుకున్నానేకాని ఎవరి కివ్వాలో తెలీలేదు — మీకే ఇవ్వాలనిపించింది" అన్నాడు నిర్ఘాంతపోయింది వసుధ

"కాని " ఏదో అనబోయింది

"వసుధగారూ ! ఈ వాచీని తిరిగి నా కివ్వకండి ప్లీజ్ ! కనీసం నా జ్ఞాపకంగా వుంచేసుకోండి వీలైతే ట్రాన్స్‌ఫర్ చేయించుకోండి మీ అమ్మగారు చేయించుకోమన్నారని కాదు నాకు భోజనానికి ఇబ్బంది అవుతుందని కాదు. నాకోసం ఎందుకంటే ఎందుకంటే " అంటూ సూటిగా వసుధ కళ్ళల్లోకి చూస్తూ, "మీరు నాకు కావాలి" అంటూ, గదికి తాళం వేయకుండానే, సూట్‌కేసు తీసుకొని గబగబా వెళ్ళిపోయాడు సత్యం నిశ్చేష్టగా నిలబడిపోయింది వసుధ

సత్యం తిరిగివచ్చేసరికి వసుధ లేదు ఊరికి వెళ్ళిపోయింది వసుధ సుభద్రమ్మతో ఏమైనా చెప్పి వెళ్ళిందేమోనని, ఆవిడేమైనా చెబుతుందేమోనని ఆశగా ఎదురుచూశాడు సత్యం కాని ఆవిడేం చెప్పలేదు

"మీ అమ్మాయి ట్రాన్స్‌ఫర్‌కోసం ప్రయత్నిస్తుందా ?" అని అడగాలనిపించి ఆగిపోయాడు సత్యం

ఆరాత్రి భోజనం చేస్తున్నప్పుడు సత్యం అడగలేని ప్రశ్నకు, ఆశించిన సమాధానం సుభద్రమ్మ తనంతతానే చెప్పింది

"అమ్మాయి ట్రాన్స్‌ఫర్‌కోసం ప్రయత్నిస్తానని నీతో చెప్పమంది-బాబూ ?" అంది ఆప్యాయతగా సత్యం వంక చూస్తూ సత్యం కళ్ళు మెరవటం, పెదవులమీద చిరునవ్వు విరియడం చూసి, "వాళ్ళి మొహమాటస్తుడు చెప్పేవరకు అడగలేదు" అనుకుంది సుభద్రమ్మ.

మరో మూడునెలల తరువాత, వసుధ వచ్చేసింది

ఆ సాయంత్రం కాస్త ఆలస్యంగా యిల్లు చేరాడు సత్యం మొహం కడుక్కొని గదిలోకి వచ్చిన సత్యం, టేబుల్ దగ్గిరున్న కుర్చీలో కూర్చున్న



వసుధను చూస్తూనే "మీరెప్పుడు వచ్చారూ ?" అన్నాడు సంభ్రమంగా

"ఇవాళే " అంది వసుధ. ఏదో అడగా లంటూనే ఆగిపోతున్న సత్యాన్ని చూస్తూ.

"మీ రేదో మాట్లాడా లనుకుంటున్నారు ఏమిటి మాస్టారూ ?" అంది సూటిగా.

ఉలిక్కిపడిపోతూ, "మీ అమ్మగారితో మాట్లాడాలనుకుంటున్నాను" అన్నాడు. అతని అభిప్రాయాన్ని అర్థం చేసుకున్న వసుధ "మాస్టారూ! వకుళ . వకుళకు మీరంటే కోపం ఎందుకు ?" అంది

హఠాత్తుగా వచ్చిన ఆ ప్రశ్నకు ఉలిక్కి పడుతూ, "నేనంటే కోపంకాదు. నా మూగితనం అంటే కోపం" అన్నాడు

"మీరు వకుళతో మూగిగా ఎందుకు ప్రవ ర్తించారు మాస్టారూ ?"

"నేను ప్రవర్తించ లేదు నా తత్వమే అంత ." "వకుళకు నా మూగితనం అంటే కోపంతోపాటు, చలపతి అన్నట్టు నేనంటే ఇష్టం కూడా !"

సత్యం మాటలకు వసుధ ఉలిక్కిపడుతూ చూసింది

"అవును నేను నిజమే చెబుతున్నాను. నా మూగితనాన్ని ఓ ప్రక్క విసుక్కుంటూనే నేనంటే .. వ్చ్ వకుళ మామూలు ఆడపిల్ల. తనను నేను నిర్లక్ష్యంగా చూసానని తనను తన మనసును అర్థం చేసుకోలేదని నాకు సంస్కారమే లేదని నిలదీసి నా మొహమ్మీదే అనేసింది మొదట్లో నాకేం అర్థంకాలేదు చలపతి చెప్పాకే అర్థం అయింది. వకుళ నా మూగితనాన్ని విసుక్కుంటూనే నాతో స్నేహం పెంచుకోవాలనుకున్నది కాని... నా మూగితనాన్ని భరించే శక్తి వకుళకు లేదు ఒక నాడు కాకున్నా, మరోనాడు నా మూగితనాన్ని అస హ్యించుకునేది ఆ విషయం తన మాటల ద్వారే అర్థం అయింది నాకు"

నిశ్చేష్టగా నిలబడి చూస్తూ వుండిపోయింది వసుధ

"మమతకు, అభిమానానికి మొహం వాచి



రిపబ్లిక్ దినోత్సవంనాడు రవీంద్ర భారతిలో పేరిణి తాండవ నృత్యం చేసిన నృత్యకారుడు కె సుదర్శన్.

పేయింగ్ గెస్ట్

పోయాను వసుధగారూ! మీ చెల్లెళ్ళపై, ఓ విధంగా వాళ్ళు స్వార్థపరులై మీ గురించి ఒక్కసారి ఆలో చించక కనీసం మీరు చేస్తున్న మీ త్యాగాన్ని త్యాగంగా ఎంచక, మీ బాధ్యతగా తలచి, మిమ్మల్ని బాధపెడుతున్నా, ఎంతో ఓర్పుతో వాళ్ళను వాళ్ళ జీవితాలను దిద్ది, చివరికి మీకు మీ రొక్కరే మిగిలిపోయిన మిమ్మల్ని చూస్తుంటే — మీ చెల్లెళ్ళపై మీకుండే అభిమానం, ప్రేమ చూస్తుంటే, నేనుకూడా మీనుండి ఆ అనురాగ ఆప్యాయతలను ఆశించడం .. కేవలం నా స్వార్థమే కావచ్చు.. కాని ఆశించకుండా వుండలేకపోతు న్నాను"

"అందుకే . అందుకే మీరు నాకు కావా లంటున్నాను" అన్నాడు సత్యం

వసుధ మౌనంగా నిలబడిపోయింది

"నా యిష్టాన్ని యింత స్పష్టంగా, ధైర్యంగా చెప్పడానికి కారణం . ఓ విధంగా మీరు నాకు కావాలనుకోవడమే కాదు .. మరొకరు . రోజీ... రోజీ అంటే నాకిష్టం కాని నాలోని పిరికితనం రోజీతో సరిగ్గా మాట్లాడనిచ్చేదికాదు. రోజీ వెళ్ళి పోతూ నాకు ఓ మంచి సలహా యిచ్చివెళ్ళింది పిరికితనంతో పోగొట్టుకున్నదేది తిరిగి. ఎంత ప్రయత్నించినా లభించదని మిమ్మల్ని పోగొట్టు కుంటే... బహుశా జీవితంలో మరేది ఆశించి దక్కించుకునే అవకాశం నాకుండదేమో !. . మీరు. . మీరు ఒప్పుకుంటే బహుశా మీ అమ్మగారు సంతో షిస్తారనే .." వసుధ చటుక్కున తలెత్తి చూడ్డంతో ఆగిపోయాడు సత్యం.

"మాస్టారూ ! నేనంటే మీకు జాలికదూ!" హఠాత్తుగా అంది వసుధ అలా ఎందుకడిగిందో అర్థం అయింది సత్యానికి

"ఊహుఁ మీమీద జాలి చూపించాల్సిన అవసరం నాకేంలేదు వసుధా! మీరు వ్యక్తిత్వంలో నాకంటే ఎంతో వున్నతులు బాధ్యత నెరిగినవారు జీవితం అంటే అర్థం చెప్పగల అనుభవాన్ని సంపా దించుకున్నారు. ఒకరితోడు లేకుండా బ్రతగ్గల శక్తి వుంది మీకు. మీకేం లోపం వుందని నేను జాలి చూపించాలి. పోతే — మీకంటె చిన్నవాళ్ల పెళ్లిళ్లుచేసి మీరిలా మిగిలిపోయారని జాలి చూపించడానికి. మీరొక్కరెకాదు ఆంధ్రదేశంలో చాలామంది తెలుగు పడుచులు, ఈ బరువు బాధ్య తల మధ్య నలుగుతూ, జీవితాల నిలాగే ఈడుస్తు న్నారు నేనెందుకు జాలి చూపించాలి ?"

"మరి. " అంది వసుధ, ఏదో తెలియని ఆత్మాభిమానం కళ్లనీళ్లు నింపేస్తుంటె—

"ఏమీ లేనప్పుడు మీరు నాకు కావాలి అని ఎందుకన్నారూ ?" అని అడిగేయాలనిపించింది

"మీరంటే నాకిష్టం. నా మూగితనాన్ని భరించే శక్తితోపాటు, అనురాగాన్ని, ఆప్యాయతను పంచే శక్తి వుంది నాకోసం ఏలాటి త్యాగమైనా చేయగల శక్తి మీకుంది ఒక భర్త భార్యనుండి ఏం కోరుకున్నా లభించే సహృదయత మీదగ్గిర వుంది నిస్వార్థంగా నాకోసం మీరేమైనా చేయ గలరు అంతకంటె ఒక మగవాడికి ఏం కావాలి ? అందుకే మీరు నాకు కావాలి" అన్నాడు సత్యం దృఢంగా

వసుధ మాట్లాడలేదు తలవాల్చుకొని నిలబడి పోయింది

భోజనానికి రమ్మంటూ సుభద్రమ్మ పిలవ డంతో, "రండి మాస్టారూ !" అంది వసుధ

"ఇంకా నేను మాస్టారినేనా ?. " వసుధ అభిప్రాయం అర్థంకాక అడిగాడు


"ఆ మూడుముళ్లు వేసేవరకు మీరు ఉత్త పేయింగ్ గెస్ట్‌గానే ఉండిపోవాలిమరి" అంది వసుధ ఎంతో అందంగా నవ్వాడు సత్యం.

(అయిపోయింది)



ఆమె సున్నితమైంది...ఆమె అర్థంకానిది...
ఆమె మృదువైంది, దృఢమైంది, సౌందర్యం
సంతరించుకున్నది...అందుకే ఆమె పరిపూర్ణ స్త్రీ...
పట్టువంటి టాల్కు...అనురాగ పూరితమైనది.
మిమ్మల్ని అలరించేది. సరికొత్త సువాసనతో
మిమ్మల్ని రంజింపచేసేది. అదే మీ వీయిల్
ఆఫ్‌లౌ. హేలో వారు మాత్రమే సమర్పించ
గలేది. గాలిలో తేలియాడే సుఖానుభూతిని
మీకు కల్గించేది. హేలో కోసమే ప్రత్యేకించిన
సువాసనల శృంగారానుభూతిని అనుభవించండి.
ప్రతి క్షణం మరువలేని మధురానుభూతిని
కల్గించేందుకుకే. వీయిల్ ఆఫ్ లౌతో
అలంకరించుకోండి. హేలో
మాత్రమే వెదజల్లు సువాసన
గల పన్నీటిజల్లు.
హేలో వీయిల్ అఫ్ లౌ టాల్కు
హేలో మాత్రమే వెదజల్లు
సువాసనలు... అనురాగ
వల్లరులు
ఆమెకోసమే
హేలో
వీయిల్ ఆఫ్ లౌ
టాల్క్
NEW
Halo
VEIL OF LOVE
TALC

HT.G.1.TL (R)



ఉపవాసం

భోజనం చెయ్యకుండా ఉండడమే ఉపవాసమని చాలామంది అనుకుంటారు. అంతేకాదు అదివరకు అనుభవిస్తూ ఉండే పదార్థాల అనుభవాన్ని విడిచి పెట్టడం—అంటే విషయ సుఖాలను విడిచిపెట్టడం ఉపవాసం అని అనుకోవచ్చు. సుందరమైన దృశ్యాలను చూడాలనే అభిలాషను విడిచిపెట్టడమేకాక—వాటిని చూడకుండా ఉండటం చక్షురుపాసం. ఈ విధంగానే త్వక్కు, శ్రోత్రం, ఘ్రాణం, రసనలను వాటి విషయాలనుంచి మళ్లించడమున్నూ ఆ యా ఇంద్రియాల ఉపవాసాలన్నమాట.

ఇది స్థూలంగా గోచరించే విషయం.

కాని, ఉపవాస శబ్దానికి ఇది సరియైన అర్థం కానే కాదు.

ఉప—అంటే సమీపమందు వాసం—అంటే ఉండడం— సమీపంగా వర్తించడమని—దగ్గరగా ఉండడమని దీని అర్థం.

ఈ అర్థం బ్రహ్మజ్ఞానానికి సంబంధించినది సుషుమ్నానాడికి మీది చివర నున్న సహస్రారంతో మనస్సును నిలిపి ఉంచడమే ఉపవాసమని గ్రహించవలసి ఉన్నది.

ఇంద్రియ విషయాలు మనస్సునకు స్థానంగా ఉన్నవి. మనస్సు ఏ విషయాలపై పోతుందో వాటిని అనుభవించాలనే కోరిక కలుగుతుంది. అట్టి స్థితిలో మనస్సు అధోముఖమైన వ్యాప్తి కలిగి ఉంటుంది. ఆ విషయాలనుంచి దానిని తప్పించినప్పుడే అది ఊర్ధ్వముఖవ్యాప్తి పొందుతుంది. ఆ మనస్సు విషయాల తోడి సంబంధాన్ని విడిచిపెట్టి, ఊర్ధ్వముఖమైనప్పుడు సాధన మూలంగా సుషుమ్నా నాడినుంచి ఊర్ధ్వగామి అయి, సహస్రారంలో ప్రవేశిస్తుంది.

సుషుమ్నానాడి అంటే వెన్నెముక అనీ, సహస్రారమంటే శిరస్సులో మధ్యభాగమనీ, మెదడుయొక్క ముఖ్యభాగమనీ గ్రహించాలి.

మనస్సు ఇంద్రియవిషయాల సంబంధం విడిచి, పరిశుద్ధమై ఊర్ధ్వముఖమై సహస్రారంలో ప్రవేశించినప్పుడే అనిర్వచనీయమైన ఆనందానుభవం కలుగుతుంది.

సహస్రార ప్రవేశాన్ని మనస్సుకు కలిగించడమనే ఉపవాసానికి తొలికార్యం విషయాల నుండి మనస్సును మళ్లించడం. అందువల్లనే ఉపవాసమనేది ఇంద్రియ నిగ్రహం మూలంగా విషయ సంబంధాన్ని విడిచిపెట్టడంలో ఉపయోగింప బడుతున్నది.

—ఎలుసు వేంకట రమణయ్య

దెయ్యం మంచి

(16వ పేజీ తరువాయి)

బడిన 'దెయ్యాలతో అనుభవం' అనే కథ చెప్పుతాను విను'' చెప్పడం మొదలెట్టాడు గోపాలం.

దెయ్యాలు కొన్ని హానిచేసేవిగా ఉంటాయి. కొన్ని హానికరమయితే, మరికొన్ని సహాయకారిగా కూడా ఉంటాయట ఆ కథలో, ఒక ఆర్మీ మేజరు తన బంగ్లాలో, కుటుంబాన్ని ఇంటికి పంపియున్న కారణంచేత ఒంటిగా ఉన్నాడు. అది చాలా పెద్ద బంగళా. చుట్టూ, కాంపౌండు, పెద్దతోట. ఇంచుమించు రాత్రి తొమ్మిది గంటలు కావస్తున్న సమయంలో పండు వెన్నెల పిండార బోసినట్లుంది. అవి చలికాలం రోజులు కావడంచేత అప్పుడు తొమ్మిది గంటలే అయినా, జనసంచారం లేక నిశ్శబ్దం ఆవరించుకొని వుంది. ఆ మేజరు వసారాలో, భోజనం అయిం తరువాత విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో, అసహజమైన చల్లనిగాలి 'ఝుమ్మని' శబ్దంతో వీస్తున్నట్లనిపించింది. ఏదో చిన్న అలికిడికి తలెత్తి చూసిన మేజరు తన తోటలో, భయంకరంగా ఉన్న ఒక నల్లటి వ్యక్తి, శవాకారంగా ఉన్న ఒక శరీరాన్ని భుజంపై పెట్టుకొని అలా వడిచి వెళ్ళిపోవడం చూశాడు. ఇటువంటి సన్నివేశాన్ని చూసిన ఆ మేజరు మనసులో ఏదో తెలియని భయం ఆవరించింది ఆ రాత్రంతా తను భయం భయంగానే గడిపాడు. అదే ఆకారం కళ్లలో ఆ రాత్రంతా మెదిలింది.

ఇది జరిగిన రెండో రోజున ఆయన తన స్నేహితుడ్ని కలుసుకోవడానికి ''హోటల్ మధుర''కి వెళ్లి, పనిపూర్తయిన తరువాత వస్తూ, ఐదవ అంతస్థు నుండి క్రిందికి దిగడం కోసం ఎలివేటరు దగ్గరికి వెళ్లాడు అప్పటికే అందులో ముగ్గురు నలుగురు వ్యక్తులున్నారు. అందులో, ఆయనకి క్రితం రాత్రి కనిపించిన ఆకారం కలిగిన వ్యక్తి, లిఫ్ట్‌లో ప్రవేశించబోతున్న మేజర్‌ని రావద్దని వారిస్తూ, లిఫ్ట్ తలుపు మూయడం, అది క్రిందికి దిగి పోవడం జరిగింది. ఆ ఎలివేటరు పెద్ద శబ్దంతో కూలిపడి, అందులోని వ్యక్తులందరూ మరణించారు. కానీ, మేజరువెళ్ళి కూలి పడిపోయిన లిఫ్ట్ లోని వారి నందరినీ చూడగా, తను ఇంతకు క్రితం చూసిన ఆకారం కానీ, దానితాలూకా శరీరంగాని, ఆ మరణించిన వారిలోలేరు. ఆ ఆకారమే మేజరు గారి ప్రవేశం నివారించక పోయి నట్లయితే, ఆయనకూడా వారితోపాటు మరణించి ఉండేవాడు. ఆయన తనకు జరిగిన ఈ అనుభవాన్ని ఆ వారపత్రికలో వ్రాస్తూ, ''ఈ విధంగా నాకు సహాయం చేసిన ఆ ఆకారం, అంతకు ముందు రాత్రి కూడా బహుశా నాకు తెలియని, నేను తెలుసుకొన లేకపోయిన మేలు ఏదయినా చేసిందేమో'' అంటూ వ్రాశాడు

ఇలా మేము కొంత సేపు మాట్లాడి, ఎవరి ఇళ్ళకు వాళ్ళం వెళ్ళిపోయాం. ఆ రెండోరోజు నేను తెలుసుకున్నది వింటే, బహుశా ఎవరూ నమ్మరు. కాని అదినిజం, పచ్చినిజం

నేను ఎక్కి ఏలూరు వెళ్ళవలసిన బస్సు దారిలో ప్రమాదానికి గురై, ఆ బస్సులోని ప్రయాణీకులందరూ తీవ్రంగా గాయపడ్డారు. నలుగురు వ్యక్తులు, డ్రైవరుతో సహా మరణించారు. గోపాలమేవచ్చి, నా ఏలూరు ప్రయాణం అపుచేసి వుండకపోతే, నాగతి...?వాడికి కృతజ్ఞత తెలుపుకుందాం అనుకుని వాళ్ళింటికి వెళ్ళాను.

''ఏం మామయ్యా! గోపాలం ఏం జేస్తున్నాడు'' అడిగాను ఇంట్లోకి అడుగు పెడుతూ.

''ఏరా శంకరం, నికేమయినా పిచ్చా? గోపాలం ఎప్పుడొచ్చాడు? వాడు ఏదోఉద్యోగానికి సంబంధించిన పరీక్షలు వ్రాయడానికి, ఇంతకు నాలుగు రోజుల క్రితమే హైదరాబాద్ వెళ్ళాడట. ఇదిగో ఉత్తరం ... ఈవేళ వచ్చింది హైదరాబాద్ నుంచి''... అంటూ అందించా డాయన. ఆశ్చర్య పోయాడు శంకరం! మరి... తను చూసింది గోపాలాన్ని కాదన్న మాట!! అయ్య బాబోయ్!!

సీరియల్.....

పట్టిలోని కెరటాలు

ఎం.పి.ఆర్. రాధాకృష్ణ

(గత సంచిక తరువాయి)

''పెద్దదవుతూంది వరసలు చెప్దామనీ...'' సుధాకర్ నవ్వే ప్రయత్నం చేస్తూ అన్నాడు.

శాంతారాం మాట్లాడలేదు. సుధాకర్ కండ్లలోనికి సూటిగా చూసాడు.

సుధాకర్ తిన్నగా చూడలేకపోయాడు.

''బేబీ...కాఫీ తెమ్మని అమ్మతో చెప్పమ్మా!'' అంటూ జ్యోతిని దించాడు.

ఏదో మాట్లాడాలనే ప్రయత్నం. సుధాకర్‌లో స్పష్టంగా కనిపించింది.

ఇంతలో అరుణ కాఫీ కప్పులతో వచ్చింది.

శాంతారాం కాఫీ త్రాగిన తరువాత వెళ్ళిపోయాడు.

''అలా ఉన్నారేం...ఒంట్లో బాగాలేదా?'' అరుణ మళ్ళీ అడిగింది.

''కాస్త తలనొప్పిగా ఉంది. అదే తగ్గిపోతుందిలే!'' కళ్ళు మూసుకొని, సోఫాలో చారగిలబడుతూ అన్నాడు సుధాకర్.

కండ్లు మూసుకున్నాడన్న మాటే గాని, శాంతారాంతో మాట్లాడుతున్నప్పుడు అరుణ నవ్వటం, శాంతారాం అరుణవైపు ఆరాధనా భావంతో చూడటం కళ్ళముందు మెదిలి, మనసులో చెప్పలేని గుబులు బయల్దేరింది.

'అరుణా...అరుణా'అనుకున్నాడు బాధగా.

ఆధారం లేని వ్యధ...సాక్ష్యం దొరకని అసహాయత ముప్పిరిగొనగా బాధగా మూలిగింది. సుధాకర్ హృదయం.

'చేతులు కాలాక చేసేదేం లేదు...' తల్లి మాటలు పదే పదే గుర్తుకు వస్తున్నాయి.

మనసులో ఏ భావము లేనివాడు ఏమీ అనిపించలేదు. కానీ బలవంతంగా చొరబడిన ఒకే ఒక అనుమాన బీజం, వేరు తన్ని... గాలిలా పెరిగి మహా వృక్షమై పోతున్నాది.

రౌతు అదుపు తప్పిన గుర్రంలా,సుధాకర్ మనసు పరి పరి విధాల పోసాగింది.

'ఇంతేనా నీ సంస్కారం! నీప్రాణ స్నేహితుడు శాంతారాం! నీ అనురాగ వల్లరి అరుణ! వారిద్దరి పరిచయానికి నాంది పలికింది నువ్వే! అర్థంలేని నీతల్లి మాటలతో, కేవలం ఏ ఆధారమూ లేని అనుమానాన్ని పెంచి, పెద్దది చేసుకుంటావా, మూర్ఖుడా! అరుణ ఉత్తమురాలు. శాంతారాం మంచి స్నేహితుడు. నీ అవివేకానికి, మరోయిద్దరి జీవితాల్ని కూడా బలిచెయ్యకు...' అంతరాత్మ హెచ్చరించింది.

''సోఫాలోనే నిద్రపోతున్నావా?'' తల్లి వచ్చి పలకరించేవరకూ సుధాకర్ అలానే ఉండిపోయాడు.

దుర్గమ్మ కొడుకు దగ్గరకువచ్చి, పరీక్షగా చూసింది.

''ఒంట్లో బాగాలేదా ...'' అంటూ అడిగింది.

సుధాకర్ మాట్లాడలేదు.

''ఆవిడగారు ఇంట్లోనే వుందా? ఊరు చక్కబెట్టడానికి వెళ్ళిందా?'' దుర్గమ్మ వ్యంగ్యంగా అంది.

''అమ్మా...'' సుధాకర్ బాధగా మూలిగాడు.

దుర్గమ్మ, కొడుకు సరసనే సోఫామీద కూర్చుని వంటిమీద చేయివేసి చూసింది...

''జ్వరం వచ్చినట్లుంది. అయినా, మొగుడి ధ్యాస ఉంటేగా! అమ్మను గనుక, నా ఆతృత నాది!'' తనలో తను అనుకుంటున్నట్లుగా, కొంచం గట్టిగానే అంది.

అప్పుడే అరుణ వంటగది నుండి వచ్చింది.

''అబ్బాయి సోఫాలోపడి నిద్రపోతున్నాడు. జ్వరం కూడా తగిలినట్లుంది. కాస్త చూసుకోవద్దూ!'' అంటూ నిష్ఠూరంగా అడిగింది దుర్గమ్మ.

''తలనొప్పిగా ఉందన్నారు...'' అరుణ నెమ్మదిగా అంది.

దుర్గమ్మ మాట్లాడలేదు.

రెండు క్షణాలు నిశ్శబ్దంగా దొర్లిపోయాయి.

''నేను రేపే వెళ్ళిపోతున్నాను. ప్రకాశరావుపేటలో, మనవాళ్ళున్నారు. ఈవాళ వెళ్ళి చూసాను. రేపు ప్రయాణం కట్టేస్తున్నాను...'' అంది దుర్గమ్మ!

సుధాకర్ వినీ విననట్లు ఊరుకున్నాడు.

17

అరుణ ప్రతి కదలికలో ఏదో క్రొత్త అర్థాలు కనిపిస్తున్నాయి సుధాకర్‌కు.

శాంతారాం రాకపోకలు బాగాతగ్గించేశాడు.

'మనసులో ఏదీలేనిదే ఈ భయం దేనికి' అనుకున్నాడు సుధాకర్.

'అమ్మా...పొరపాటుచేశానమ్మా.గుర్తించలేక పోయాను!'అనుకున్నాడు.

చీటికిమాటికి భార్యమీద విసుక్కోసాగాడు.

జ్యోతినికూడా సరిగా ఆదరించటంలేదు.

జరిగిన కథ: రాజారావు జానికమ్మల సంతానం అరుణ. వారింటి ప్రక్కనున్న రామారావు,అతని భార్య సరస్వతి— ఈ ఇద్దరితో అరుణకి స్నేహం. రామారావు చిన్ననాటి స్నేహితుడు సుధాకర్. విశాఖపట్నం నుండి ఆఫీసు పనిమీద హైదరబాద్ వచ్చిన సుధాకర్ అరుణని చూసి ఆమెని రామారావు ప్రోత్సాహంతో వివాహం చేసుకోవాలనుకుంటాడు. సుధాకర్ తండ్రి శివరావు భార్య వద్దన్నా అరుణ సుధాకర్‌ల వివాహం జరిపిస్తాడు. అరుణ సుధాకర్‌లు విశాఖపట్నం వస్తారు. అరుణ చిన్ననాటి స్నేహితుడు శ్రీహరి అరుణ ఇంటికి విశాఖపట్నం వచ్చివెళతాడు. అరుణకు ఆడపిల్ల పుట్టింది. పాపకు జ్యోతి అని పేరుపెట్టాడు సుధాకర్. సుధాకర్ అరుణలతోపాటు విజయకూడా విశాఖపట్నం వచ్చింది. సుధాకర్ తన స్నేహితుడు శాంతారాంను, అరుణకు పరిచయం చేశాడు. శ్రీహరి తను పోపంజాబీ అమ్మాయిని ప్రేమించి తన తల్లిదండ్రులకు తెలియకుండా వివాహం చేసుకున్నానని అరుణకు ఉత్తరం వ్రాశాడు. శాంతారాం తరచూ సుధాకర్ ఇంటికి వస్తూవుంటాడు. సుధాకర్ మేనత్త సావిత్రి వచ్చివెళుతుంది విజయ హైదరాబాద్ వెళ్ళిపోతుంది. అరుణ అత్తగారు దుర్గమ్మ వచ్చింది. ఆమె మాటలు అరుణ, శాంతారాంలను అనుమానించేట్లు చేస్తాయి సుధాకర్‌ను.



సుధాకర్‌లోని ఈ మార్పును అరుణ కని పెట్టింది! మార్పునయితే కనిపెట్టిందిగాని, కారణం ఊహించలేకపోయింది! 'ఆయనెందు కిలా మారిపోయారు! నేనేం తప్పుచేశాను...' అని తరచి చూసుకుంది.

"నేనేం తప్పుచేశానని యిలా ముభావంగా ఉంటున్నారు. తెలియక ఏదో పొరపాటు చేసే ఉంటాను. మీరు చెప్తే సరిదిద్దుకుంటాను" అంటూ ఒక సారి సుధాకర్‌ను అడిగింది.

"అనవసరంగా లేనిపోని ఆలోచనలు పెట్టుకోకు అరుణా! నీ మీద నాకు కోపం లేదు!" అన్నాడు సుధాకర్.

అతని సమాధానం ఆమెకు సంతృప్తి నివ్వలేదు

18

'అరుణ తప్పు చేసిందా?'

ఆఫీసులో కూర్చొని సుధాకర్ ఆలోచనలో పడ్డాడు.

చేసిన దనటానికి నిదర్శనంగా అతనికి ఏ సరియయిన కారణం కనిపించలేదు.

ఏటిలోని కెరటాలు

'అంతకు ముందు ఎన్నిసార్లు అరుణ, శాంతారాంతో 'ఫ్రీ'గా మాట్లాడలేదు?

అప్పట్లో అరుణని తనెందుకు తప్పుగా అనుకోలేక పోయాడు?

ఆరోజు అమ్మె ఆ మాట అనకుండా ఉంటే, తను ఈనాడు ఇలా ఉండేవాడా?

అరుణ తప్పుచేయదు. అరుణ విషయం తనకు బాగా తెలుసు. ఛీ...ఛీ... ఇంతకాలం, ఒకేఒక నిందారోపణను అస్కారంగా తీసుకొని, తనెంత పొరపాటు చేశాడు? దేవత లాంటి అరుణను అనాదరించాడు. ఆమెపై అనుమానాన్ని పెంపొందించుకున్నాడు.

ఏమైంది తన సంస్కారం?

సుధాకర్ హృదయంలో పరివర్తన కలుగ సాగింది. 'ఇంతకాలం నిరాదరించినందుకు ఫలితంగా, ఈరోజు తనకు బాగా సంతోషాన్ని కలుగజేయాలి! అనుకున్నాడు. అలా అనుకో గానే సుధాకర్ హృదయం తేలికపడింది!

"అరుణా.. అరుణా...!"

హడావుడిగా వచ్చాడు సుధాకర్!

"క్విక్ ... వేగం రెడీ కావాలి ... లీలాలో కొత్త పిక్చరుంది. టైమ్ లేదు క్విక్‌గా తయారయి రావాలి!"

చాలాకాలం తరువాత తిరిగి దర్శనమిచ్చిన సుధాకర్‌లోని ఆప్యాయతకు అరుణ హృదయం పులకించింది! సుధాకర్ కోరినట్లుగానే అర నిముషంలో తయారు అయి వచ్చింది! జ్యోతిని కూడా ముస్తాబుచేసి, మరోక్షణంలో ఇంటికి తాళంవేసి బయట పడ్డారు!

సినిమాలో సుధాకర్ అదేపనిగా మాట్లాడేశాడు!

అరుణ ఏంచెప్పినా శ్రద్ధగా విన్నాడు.

19

సుధాకర్ గుమ్మంఎక్కి, ఎవరో ఆపినట్లు ఆగిపోయాడు. లోపలినుండి శాంతారాం మాటలు స్పష్టంగా వినిపిస్తున్నాయి.

"నా కోరిక నెరవేరేదెపుడో..." — శాంతారాం అన్నాడు. ప్రతిగా అరుణ నవ్వు వినిపించింది... "అంత తొందరయితే ఎలా

మహాశయా! పరిస్థితులు కలిసిరావాలిగా! ఓపికపట్టక తప్పదు!'' అంటోంది!

సుధాకర్ రక్తం వేడెక్కింది. ఒక్క ఉదుటున లోపలికివెళ్లి వాళ్లిద్దరినీ నరికి పారేయాలన్నంత కోపం వచ్చింది. కోపాన్ని నిగ్రహించుకుని, చప్పుడు చేయకుండా గుమ్మం దిగి వెళ్ళిపోయాడు!

సుధాకర్ తిరిగి వచ్చేసరికి బాగా చీకటి పడింది!

''చాలా ఆలశ్యం చేశారు...'' అంది అరుణ!

''మంచిదేగా!''

''నేనూ, జ్యోతీ... బిక్కు బిక్కుమని, ఇంట్లో ఉంటాం! మీరు రాకపోతే భయంగా ఉంటుంది!''

సుధాకర్ నవ్వాడు.

ఆ నవ్వులోని అర్థం తెలియని అరుణ ... ''మీరు అన్నిటికీ నవ్వేస్తారు...'' అంది.

''నవ్వక చేసేదేముంది అరుణా! పరిస్థితులు మనిషిని పిచ్చివాడిని చేస్తాయి. పిచ్చెత్తిన మనిషి ఊరికినే నవ్వుతాడు!'' అరుణకు సుధాకర్ మాటల్లోని వ్యంగ్యం బోధపడలేదు.

''కబుర్లకేంగాని, భోజనానికి లేవండి...''

''ఆకలిగా లేదు!''

అరుణ ఆశ్చర్యంగా చూసింది ... ''అదేం...?''

''కడుపు నిండి పోయింది...'' ముక్తసరిగా చెప్పాడు! అరుణ తరచి అడగలేదు.

వంటయిల్లు సర్ది, గ్లాసెడు మంచినీళ్లు త్రాగి, వచ్చి, నిద్రకుపక్రమించింది.

ఎంత ప్రయత్నించినా నిద్ర పట్టలేదు.

జోరీగల్లా ఆలోచనలు చుట్టుముట్టాయి! వివాహమయి అప్పుడే నాలుగు సంవత్సరాలు దాటాయి. ఎన్నడూ లేనిది... సుధాకర్ ప్రవర్తన ఈమధ్య చాలా విచిత్రంగా ఉంది. అతని మనసులో- ఏముందో తెలుసుకోలేక పోతున్నాది తను!

అన్నివిధాల అతనికి అనుకూలంగానే ఉంటూంది... తను! అయినా, సుధాకర్ ముభావంగానే ఉంటున్నాడు... 'ఈ మగాళ్లెపుడూ యింతే... ఆడవాళ్లమీద జులుం చలాయించాలని చూస్తారు. ఆడదాన్ని సాటి వ్యక్తిగా గుర్తించరు. ఎంత సంస్కారం ఉండీ ఏం లాభం! ఈ విషయంలో అందరూ ఒక్కటే'— అనుకుంది బాధగా.

'తనకూ స్వతంత్ర భావాలున్నాయి. భార్యాభర్త లంటే స్నేహితుల్లా ఉండాలని అనుకునేది. అయినా, సుధాకర్ కోసం తన ఆదర్శా లెన్నిటికో తిలోదకాలు ఇచ్చేసింది. వీలయినంతవరకూ సర్దుకునే పోతున్నాది తను. తనకు చాలాసార్లు కోపాన్ని తెప్పించిన సంఘటనలు ఎదురైనపుడు కూడా, తన కలితమైన సహనాన్ని చూపించి... చిరునవ్వుతో సర్దుకుపోయింది. కానీ... కానీ... ఇంకా ఏంచేస్తే ఈ సుధాకర్ ప్రసన్నుడవుతాడు...?'

ఆలోచించేకొద్దీ అరుణకు అంతా అయోమయంగా కనిపించసాగింది!

ఆ, ఆలోచనల్లోనే ఎప్పుడో నిద్రపోయింది.

20

సుధాకర్ తడబడే చేతులతో బీరువా తాళం తీశాడు.

ఏదో ఆత్రుత... ఇంకేదో భయం ... 'తప్పుచేస్తున్నానేమో' అనే భావన... బీరువా తలుపులు తెరిచి ఒక్కక్షణం అలా నిలబడి పోయాడు. చివరకు ఒక దృఢనిశ్చయానికి వచ్చినట్లు జాగ్రత్తగా ఒక్కొక్క వస్తువే పరిశీలించసాగాడు.

అరుణ నగలు ఉన్న 'లాకర్' తెరిచాడు. నగలపెట్టెలే కాకుండా, చిన్న, పెద్ద వెండి కుంకుమ భరిణలు, వెండి గ్లాసులు ... అందంగా నగిషీ చేయబడిన గంధంగిన్నెలు — అన్నీ పొందిగ్గా సర్దివున్నాయి. చప్పుడు చేయకుండా ఒక్కొక్కటే తీసి చూడసాగాడు. అన్నిటా అతనికి నిరాశే ఎదురైంది. ఆ నిరాశలోనే ఆనందం ఎక్కువైంది. 'తనది కేవలం అపోహేనేమో' అనే ఆలోచనతో సుధాకర్ హృదయం క్రమంగా తేలికపడసాగింది.

కొన్ని చూసాక అతనికి చిరాకు వేసింది. 'ఇక అనవసరం...' అనుకొని బీరువా మూసివేయబోయే ముందు అప్రయత్నంగా సుధాకర్ దృష్టి వెండి భరిణెల్లో ఒకదాని మీద పడింది.

భరిణకప్పు కొంచం మీదకు పొడుచుకు వచ్చింది. 'సరే... ఇదే ఆఖరిది...' అనుకొని, భరిణతీసి చూశాడు. అందులోవున్న వస్తువు చూడగానే సుధాకర్ కళ్లు పెద్దవయాయి. వణుకుతున్న చేతులతో దాన్ని బయటకు తీశాడు! అందమైన ఆకాశవర్ణం, నీలి కాగితమది!

భరిణను యధాస్థానంలో పెట్టేసి, బీరువాను నెమ్మదిగా మూసి తాళం వేశాడు.

కొట్టుకుంటున్న హృదయాన్ని కుదుటపరచుకొని, లైటుదగ్గరకు వెళ్ళి కాగితాన్ని విప్పాడు!

చీమల బారుల్లాంటి నల్లని అక్షరాలు పొందికగా పొందుపరచినట్లు పరచి ఉన్నాయి...

ఆతృతగా చదవసాగాడు...

''ప్రియ బాంధవీ...


నిన్ను చూసి చాలా రోజులైంది. నీ పలుకులు వినియుగాలు గడిచాయి! ఎన్నో వెన్నెల రాత్రులు వచ్చాయి. అన్నీ ఆడవి గాచి పోయాయి. ఎన్నో వసంతాలు వెల్లివిరిశాయి... కాని తాపం శమించలేదు. ఇంకా ఎంతకాలమీ ఎడబాటు. అన్ని బంధాలు తెంచుకొని, విహంగాల్లా ఆకాశ వీధుల్లో ఎగిరిపోదాం! మానస సరోవరంలో జలక్రీడలు చేద్దాం! ఈ విశాల ప్రపంచంలో, ఎవరూ లేనిచోట— ఇద్దరము, ఒకరికొకరమై ... జీవితాన్ని కేవలం మనకోసమే వాడుకుందాం!

ఏమిటీ పిచ్చి కవిత్వం ... అనుకుంటున్నావా? చూ! ఈ విప్లవకవి, శృంగార కవిగా మారిపోయాడు! నీ పరిచయం కలిగిన మరుక్షణమే...నాలోని విప్లవం చల్లారిపోయింది. ఈ చల్లదనంలో ఘనీభవించక ముందే, తిరిగి నాలో చైతన్యాన్ని కలిగించే బాధ్యత నీదే సుమా!

నీ సమాధానం కొరకు ఎదురుచూస్తూ...

నీ

శాంతారాం''



''పొట్ట తగ్గడానికి మీరిచ్చిన మందు వేసుకుంటే పొట్ట తగ్గింది కాని తల పెరుగుతోంది సార్''

ఉత్తరం చదవటం ముగించిన సుధాకర్ క్షణం కొయ్యబారిపోయాడు. అనుమానం నిజమయినపుడు కలిగే విభ్రాంతి అతన్ని అశక్తుణ్ని చేసింది. తెలియకుండానే పిడికిళ్ళు బిగుసుకుపోయాయి!

"వంచకీ ... ఎంత నాటక మాడావే..." అనుకున్నాడు కసిగా! వడివడిగా తన గదిలోనికి వెళ్ళి టేబులు సొరుగు వ్రరుసలాగాడు.

అందులో నిశ్చింతగా పడివున్న చాకును బయటకు తీశాడు. 'ఘాతకురాలు ... చంపేస్తాను... ...' ఆవేశంలో ఊగిపోతున్నాడు. మెల్లగా, అడుగులో అడుగు వేసుకుంటూ అరుణ నిద్రపోతున్న గది దగ్గరకు వచ్చి, కర్టెన్ తొలగించి చూసాడు లోపల అరుణ నిశ్చింతగా నిద్రపోతున్నాది!

అరుణను చుట్టుకొని జ్యోతి ...

ఒక్క క్షణం ఆగి, నిశితంగా అరుణవైపు చూశాడు ...

"హాఁ ... ఎంత అమాయకంగా నిద్రపోతూంది.. తేనెపూసిన కత్తి" అనుకున్నాడు.

'నరికిపారేయాలి... పాతకిని ...' అడుగు ముందుకు వేశాడు. ఒక్కసారి సుధాకర్‌లోని వివేకం మేల్కొంది ...

'చంపకు ... అరుణను చంపి సాధించేదేముంది. అలాచూడు నీ రక్తం పంచుకు పుట్టిన పసికందు. దాని బ్రతుకు చీకటి చేయకు. అరుణ బ్రతికుండగా, కుమిలి, కుమిలి చచ్చేట్లు చెయ్యి!' అంటూ హెచ్చరించింది సుధాకర్ రెండవ అడుగు వెయ్యలేక పోయాడు!

21

"జ్యోతి పుట్టిన తరువాత నువ్వు హైదరాబాదు వెళ్ళలేదు కదూ!"

ఉదయం కాఫీ త్రాగుతూ అడిగాడు సుధాకర్!

ఆశ్చర్యంగా చూసింది అరుణ... "వెళ్ళలేదు..." అంది.

"ఇప్పుడు వెళ్తావా?"

ఇంతకు ముందు అరుణ వెళ్తానన్నా సుధాకర్ వెళ్ళనివ్వలేదు.

"నేను వెళ్తే... మీకు ఇబ్బంది..."

సుధాకర్ నవ్వేశాడు ... "ఇబ్బందులకేముందిలే! ఓసారి వెళ్ళిరా!"

అరుణ సమాధానం చెప్పలేదు.

"రేపే ప్రయాణం. మీ వాళ్ళకు 'టెలిగ్రాం' ఇస్తాను..."— మరో మాటకు అస్కారంలేకుండా చివ్వునలేచి వెళ్ళిపోయాడు.

అరుణ అప్రతిభురాలే అయింది!

అరుణను రైలెక్కించి తృప్తిగా నిట్టూర్చాడు సుధాకర్, ఆ మర్నాడు. ఏదో భారం వదిలినట్లు, బాధ్యతలు తీరినట్లు తేలిక పడ్డాడు! 'ముగిసింది. నా జీవితంలో ఒక అధ్యాయం ముగిసిపోయింది' అనుకున్నాడు బాధగా!

తలచుకొనే కొద్దీ సుధాకర్ హృదయం బరువెక్కింది!

22

"వచ్చి పదిరోజులయినా ఒక్క ఉత్తరం కూడా వ్రాయలేదు. ఏమైనా తగువు పడ్డారేమిటే..." జానకమ్మ కూతురిని అడిగింది ఒకరోజు!

అరుణ చిన్నగా నవ్వింది! "లేదమ్మా బహుశ ఆయనకు తీరుబడి వుండి ఉండదు..."

"ఉత్తరంముక్క వ్రాయడానికి తీరుబడేమిటి!" అంటు విసుక్కుంది జానకమ్మ!

అంతటితో ఊరుకున్నా, మరో పది రోజులు గడిచినా అల్లుడి దగ్గరనుంచి ఉత్తరం రాకపోవటంతో జానకమ్మ గాభరా పడింది.

"విషయమేమిటో కనుక్కోండి..." అంటు భర్తని తొందర చేసింది.

"కంగారు దేనికి? అమ్మాయినే అడిగితే సరి..." అన్నారు రాజారావుగారు.

"అది చెప్పడం లేదండీ! అందుకేగా మిమ్మల్ని అడుగుతా?"

రాజారావుగారు అరుణను పిల్చారు!

"కూర్చో తల్లీ!" అంటూ సరసనే కూర్చోబెట్టుకున్నారు. వారి వదనంలో కనిపించే ఆతృతచూసి, పరిస్థితి గ్రహించింది.

"ఏం జరిగిందమ్మా..." రాజారావుగారు వాత్సల్యంగా అడిగారు.

"ఏమిలేదు..." నిర్లిప్తంగా చెప్పింది.

"అలా దాచకు తల్లీ. మేము నీకు పరాయివాళ్లమా?– మీ ఇద్దరూ ఏదైనా మాటా, మాటా అనుకున్నారా?"

"లేదు..."

"చూడు అరుణా! నువ్వేం చిన్న పిల్లవు కాదు పంతాలు, పట్టింపులు రావడం సహజమే గాని, అవి కలకాలం నిలిచేవి కావు! మీ ఇద్దరి మధ్యా ఎవరూ తలదూర్చకూడదు. కానీ, పరిస్థితులు ప్రేరేపించినపుడు, పెద్దవారిగా మా బాధ్యతలు మాకున్నాయి. కలిసి జీవిస్తున్నపుడు మనస్పర్ధలు రావడం సహజం. చెప్పుతల్లీ... అసలేం జరిగింది?" అనునయంగా అడిగారు రాజారావుగారు.

అరుణ ఒక్క నిముషం మాట్లాడలేదు. తరువాత నెమ్మదిగా గొంతు పెగల్చుకొని అంది..."ఏమో తెలీదు నాన్నగారూ! ఆయన ఉన్నట్లుండి మారిపోయారు. ఆ మధ్య అత్తయ్య వచ్చారు. ఆవిడ వెళ్లిన దగ్గరనుండీ ఇదేవరస! మనసులో ఏముందో చెప్పరు! ఆ విషయమేమిటో కనుక్కుందామని చాలా ప్రయత్నించాను. కానీ ఫలితం లేకపోయింది. ఉన్నట్లుండి ఒకరోజు నన్ను రైలెక్కించారు. అంతే!"

రాజారావుగారు సాలోచనగా తలపంకించారు!

"ఆ మహాతల్లి ఏం నూరి పోసిందో ఏమో..." జానకమ్మ నిష్ఠూరంగా అంది!

"అలా తొందరపడకు జానకీ! ఎవరి పాప పుణ్యాలు వారివే! అంతా నిర్ణయించేవాడు ఆ సర్వేశ్వరుడే ఉన్నాడు..." అన్నారు రాజారావుగారు.

రాజు ద్వారా కబురు తెలిసిన రామారావు వచ్చి, అంతావిని ఆశ్చర్యపోయాడు!

"సుధాకర్‌ది తొందరపడే స్వభావంకాదు బాబాయ్ పొరపాటు ఎక్కడ జరిగిందో ముందు తెలుసుకోవాలి!" అన్నాడు.

"ఆ భారం కూడా నీ మీదనే పెడుతున్నాను. అమ్మాయిపెళ్ళి చేయించావు. దాని కాపురం చక్కబరిచే భాధ్యత కూడా నీదే..." అన్నారు రాజారావుగారు, ఆవేదనగా!

"మీరేం బాధపడకండి బాబాయ్! నేను రేపే విశాఖపట్నం వెళ్తాను. అన్నీ అవే సర్దుకుంటాయి!" అంటూ ధైర్యం చెప్పాడు రామారావు!

అనుకున్నట్లుగా మర్నాడే రామారావు విశాఖపట్నం వెళ్లాడు.

23

నాలుగు రోజుల్లో రామారావు తిరిగి వచ్చాడు!

ఏమిటిలా ఆలోచిస్తున్నాను?

— మిస్ మధుబాల

నిశిరాత్రి వాడు భయంకర
నిశ్శబ్దం రాజ్యమేల
నిదుర రాక నేను
నిశీధిలోకి తొంగి చూస్తున్నాను.
తెలియని గుబులేదో నా
గుండెలందు గూడుకట్టింది.
"సృష్టికి మూల మేది?"
వెలికి వచ్చింది ప్రశ్న నాలో
"ప్రకృతి" నా
మేధస్సిచ్చిన జవాబిది
"మరి ప్రకృతికి మూలం?"
"అగోచర శక్తి, ఆ శక్తే భగవంతుడు"
అంటూ అంతరాత్మ పలికింది.
సృష్టి కొనసాగి
స్తూనే వుంటాడు సృష్టి కర్త
బ్రహ్మాండమయిన ఈ అనంత
విశ్వంలో మానవుని విలువెంత.
అపారమయినది మానవ మేధస్సు
ఇరువైపులా పదును
గల కత్తిలాంటిదది.
అయినమా వెరువడతడు.
విజ్ఞానఖని అయిన మానవుడు
పెట్టని కోటలా దానినే తన
చుట్టూ పరిభ్రమింప చేస్తూ
దానిపై సాము చేస్తున్నాడు.
వింతవాహనాలు సృష్టించాడు.
జలధిలోకి చొచ్చుకు పోయాడు:
కక్ష్యలోకి దూసుకుపోతున్నాడు,
సృష్టితోనే ఆడుకుంటున్నాడు!
రోదసిలోని వ్యక్తిని చూసి
గోడలోని బీటలా, పిపీ
ఆకాశంలో వక్రరేఖయై
నిలిచాడు తొలినాటి శశాంకుడు
రజిత మండలం నుండి తమను
చేరగలడన్న గుబులుతో
గుడ్డిగా వెలుగుతూ తమ ఉనికిని
నాగువరచుకుంటున్నాయి నక్షత్రాలు
కని, ఏదీ మన ప్రగతి?
ఈ లోకంలో సంతోషించని
వ్యక్తి పైలోకానికి చేరు
కోవాలని అర్రులు చాస్తున్నాడు.
ఒకనాడు మనం "దిగంబరులం"
'నాగరికత' అని బట్ట తొడిగాం
'మాడర్న్' పేరుతో అర్ధనగ్నమవుతున్నాం
కొన్నాళ్ళకి అదీ వుండదేమో!!
నాడు పచ్చిదుంపలు తిన్నాం
తరువాత పచనం నేర్చుకున్నాం
'టైంసేవింగ్' అని తిరిగి
'టిన్డ్ ఫుడ్''కి ఎగబడ్డాం ఈ నాడు
మనస్సుని మించిన వేగంతో
పయనంసాగే ఈ కాలంతో
కొన్ని శతాబ్దాల క్రింది వ్యక్తిలా
ఏమిటిలా ఆలోచిస్తున్నాను?
ఏమిటిలా ఆలోచిస్తున్నాను?

"ఏమన్నాడు అబ్బాయి" రాజారావుగారు ఆతృతగా అడిగారు.

రామారావు 'ఏమీలేదని' చెప్పాలనీ ... అంతా ఊరికినే జరిగిందనాలనీ . జానకమ్మ మనసులోనే భగవంతుడిని ధ్యానించుకో

ఏటిలోని కెరటాలు

సాగింది !

"చెప్పానుగా ! పొరపాటు ఎక్కడుందో తెలుసుకోవాలనీ ! ఒకవైపు తెలిసింది. ఇక రెండోవైపు తెలియాలి! అరుణతో నేను మాట్లాడాలి !" అన్నాడు రామారావు !

"అరుణా..." రాజారావుగారు కేకవేశారు!

"తొందరేంలేదు బాబాయ్! సావధానంగా మాట్లాడుకోవచ్చు. తరువాత అరుణను మా యింటికి పంపించండి. నేనూ, సరస్వతి కలిసి నింపాదిగా తెలుసుకుంటాం !" అని, రామారావు వెళ్లిపోయాడు.

ఆ సాయంత్రం ఇంటికివచ్చిన అరుణను సాదరంగా ఆహ్వానించి కూర్చోబెట్టింది సరస్వతి !

"ఆయనేమన్నారు, అన్నయ్యా!" అరుణ అడిగింది !

రామారావు నవ్వాడు... "ఆయన తప్పించి నీకు లోకమే లేదేమిటమ్మా! అంత తొందర దేనికి... చెప్తాగా !" అన్నాడు.

"చూడమ్మా ! నేను నీకు అన్నయ్యను. సరస్వతికూడా నీకు పరాయిదేంకాదు అందు కని మనం 'ఫ్రీ'గా మాట్లాడుకోవచ్చు ! నీ పెళ్ళి, నా ఆధ్వర్యంలో జరిగింది. అందులో నా బాధ్యత చాలా వుంది. కాబట్టి, ఈ రోజు నేనీ బాధ్యత తీసుకోవలసి వచ్చింది. నేను నిన్ను కొన్ని ప్రశ్న లడుగుతాను. ఏమి అనుకోకుండా సమాధానం చెప్పాలి ! సరేనా !" అన్నాడు.

"అడుగన్నయ్యా ! అనుకోవడానికి ఏముంది !" అరుణ స్థిరంగా అంది.

రామారావు క్షణం తటపటాయించాడు...

"శాంతారాం అంటే ఎవరమ్మా !" అడిగేశాడు చివరకు !

"వారి స్నేహితుడే ! ఏమయిందేమిటి ?" ఆశ్చర్యంగా అడిగింది అరుణ !

"అబ్బే... ఏంకాలేదనుకో ! అయినా..." రామారావు చెప్పడానికి సంశయించాడు.

"చెప్పు... ఏం జరిగింది... అతనేమయినా చెప్పాడా ?" అరుణ కంగారుగా అడిగింది !

"అతన్ని నేనసలు చూడనేలేదు. మీ ఆయనే చెప్పాడు, అతని గురించి..."అన్నాడు రామారావు !

"ఏం చెప్పారేమిటి ?"

"నువ్వేం అనుకోవుగా !"

అరుణ నిట్టూర్చింది..."ఇంకా అనుకోవడానికే ముందన్నయ్యా ! ఫరవాలేదు చెప్పు!"

"అదే ... ఆ శాంతారాం అనే వ్యక్తితో నువ్వు చనువుగా ఉంటావటగా !"

"ఉంటే..." అరుణ రెట్టించింది

"అంతేలే...అంతకంటే ఏముంటుంది ? నీ సంగతి నాకు మాత్రం తెలీదూ ! సుధాకర్ తొందరపడి అపార్థం చేసుకున్నాడు. వాడి దింత తొందరపాటు స్వభావమని అనుకోలేదు !" అన్నాడు రామారావు నవ్వే ప్రయత్నంచేసి, కానీ నవ్వలేక పోయాడు.

అరుణ స్థాణువే అయింది

తనేనాడు ఊహించని విషయం వినేసరికి కొయ్యబారిపోయింది.

"అరుణా. అరుణా..." సరస్వతి కంగారుగా కుదిపింది

అరుణ తెలివి తెచ్చుకుంది..."ఈ మాట ఆయనే అన్నారా ?" అడిగింది.

"వాడే అన్నాడు.. అయినా నేను నమ్మలేదనుకో ... " రామారావు ఏదో చెప్ప బోయాడు.

అరుణ చిన్నగా మందహాసం చేసింది ... "నీ నమ్మకం ఎవరికి కావాలన్నయ్యా, నమ్మే వాళ్ళు నమ్మాలిగాని! బంగారు కళశంలో పోసినా, బురద బురదే ... దాని స్వభావం మారదు .." అంది కోపంగా

రామారావు కంగారుపడ్డాడు. ."అబ్బెబ్బె.. తొందరపడకు.. మేమంతాలేమూ ! వాడినెలా అయినా వప్పించి, నీ సంసారాన్ని కుదుట బరుస్తాం"... అన్నాడు.

అరుణ సూటిగా చూసింది ··· "అంటే, తప్పయిపోయిందనీ, యికపైన అటువంటి పొరపాటు జరగనివ్వమని హామీ యిస్తారన్న మాట !"—అడిగింది

రామారావు నవ్వేశాడు ... "సంసారం అన్నాక ఏదో సర్దుకుపోవాలి అరుణా! నీ తప్పు లేకపోయినా, కొంచం భరించాలి !"

"అలా భరిస్తూ కూర్చోడానికి ఇదేం చిన్న విషయం కాదన్నయ్యా ! కూర బాగాలేకపోతే ఆయన సర్దుకుపోవచ్చు. ఆయన తెచ్చిన చీర బాగాలేకపోతే నేను సర్దుకు పోవచ్చు ! ఇది కూరాకాదు, చీరా కాదు నా వ్యక్తిత్వానికి సంబంధించిన విషయం. ఇంతకాలం కలిసి వుండి...ఈరోజు ఆయనకు ఆ అనుమానం రావడం విచిత్రంగా వుంది సరే, కానీ ... నేను చూస్తాను!" అంది పౌరుషంగా ! ఏదో

చెప్పబోయిన రామారావు మాట వినకుండా, చరచర వెళ్ళిపోయింది.

24

అంతా విని రాజారావుగారు నిర్ఘాంత పోయారు.

"ఇక మీరే చెప్పాలి బాబాయ్! అరుణ కూడా హటం పెట్టుక్కూర్చుంది. పెద్దలు మీరు పూనుకోకపోతే... అరుణ జీవితం నాశన మౌతుంది .."అన్నాడు రామారావు.

జానకమ్మ తొందరపడింది... "అబ్బాయ్ చెప్పినట్లు చేయడమే మంచిది. అమ్మాయితో నేను మాట్లాడతాను!" అంటూ లోనికి వెళ్ళ బోయింది.

"ఆగు..."రాజారావుగారు వారించారు... "ఈ విషయంలో అమ్మాయిని కంగారు పెట్టకు. అసలే గాయపడిన మనసు. ఉప శమనం పొందనీ. తొందరపెట్టి తలో సలహా పారేసే బదులు, అమ్మాయి ఆవేశం చల్లారే వరకూ ఆగటం మంచిది. ఆవేశంలో, ఆతృతలో ఏ నిర్ణయం తీసుకున్నా దీర్ఘకాలం నిలవదు!"అన్నారు.

జానకమ్మ ఉసూరని నిట్టూర్చింది... "పోనీ, సుధాకర్‌కు ఓ ఉత్తరం వ్రాసి వెయ్యండి...ఒకసారి రమ్మని!"అంది.

"అలా తొందరపడకు జానకీ! ఏమని వ్రాస్తాం? వ్రాసినా, అతను రాకపోతే ఏం చేస్తాం? మన తొందర్లో, జరగవలసినవాటిని జరగకుండా చేసే ప్రమాదం ఉంది. ఇప్పుడేం కొంపలు మునిగాయని తొందర?"అన్నారు!

జానకమ్మ కండ్లలో నీరు నిలిచాయి... "చివరకు నా కూతురి బ్రతుకు తెల్లవారి పోయింది! "అంది కళ్ళొత్తుకుంటూ.

"అన్నిటికి ఆ సర్వేశ్వరుడే ఉన్నాడు ..." అన్నారు రాజారావుగారు నిర్లిప్తంగా.

"అలా అని గాలిలో దీపంపెట్టి ఊరుకుంటామా! మానవయత్నం ఉండాలి!"అన్నాడు రామారావు.

రాజారావుగారు దీర్ఘంగా నిశ్వసించారు... "అందరి బ్రతుకులు గాలిలో దీపాలే! అది పోకుండా అడ్డుకోవాలనుకోవడం భ్రమ! లాలాట లిఖితం ఎలా వుంటే అలానే జరుగుతుంది. నిమిత్తమాత్రులం. మనం చేయగలిగేదేమి లేదు!"అన్నారు నిర్వికారంగా.

రాలి పోబోయే పండుటాకు, గాలి ఉధృతానికి రెపరెప లాడినట్లు, తల్లడిల్లి పోతున్న రాజారావుగారిని చూస్తూంటే రామారావు హృదయం తరుక్కుపోయింది! కాని తను అశక్తుడు తొందరపడి సాధించగలిగేదికూడా బహు స్వల్పం! కాలమే ఈ సమస్యకు పరిష్కార మార్గం చూపుతుంది. 'మానవ జీవితాలే కాలతీతమైనవి గావు. నీటిబుడగల్లా ఉద్భవించే సమస్య లేమాత్రం...' అనుకున్నాడు, ఆశా జీవిధోరణిలో! కానీ, అందరూ ఆశించినట్లు పరిస్థితులు సానుకూలపడలేదు. అవి మరింత జటిల మయ్యాయేగాని సడలింపు కనబడలేదు.


చేయని నేరానికి అపోహకు గురి అయిన అరుణ మనసులో ఏముందో తెలుసుకోవడానికి విఫల ప్రయత్నం చేసింది జానకమ్మ! ఏమీ జరగనట్లు ముభావంగా తన బ్రతుకేదో తను బ్రతుకుతున్నంత నిశ్చింతగా కనబడేది అరుణ, ఆవిడ దృష్టికి! "అదికాదే అమ్మాయ్! కనీసం నువ్వు అమాయకురాలవనే నిజమైనా అతనికి నిరూపించాలికదా! నువ్వు దేనికీ ఇష్టపడకపోతే ఎలాగే తల్లీ!" అని వాపోయింది ఒకరోజు.

"అమ్మా! నేనేమిటో నాకు బాగా తెలుసు. ఇంతకాలం దాంపత్య జీవితంలో నన్ను సుధాకర్ అర్థం చేసుకున్నది ఈ మాత్రమే అయితే, క్షణ క్షణానికి అతనికి సంజాయిషీ చెప్పుకుంటూనే! జీవితమంతా గడపాలి అదే ఆడదాని జీవితపరమార్థమని నువ్వనుకొంటే, నేనేమి అనను కానీ ఒకరి బలహీనతకు జొనని తలవంచే దుర్గతి,కట్టుకున్న పెళ్ళామయినా, ఆడదానికి ఉండకూడదమ్మా." అంది అరుణ గంభీరంగా.

"అదేం మాట తల్లీ! ఆడదై పుట్టే బదులు అడవిలో మానై పుట్టడం మేలని ఊరికే అన్నారా? అన్నీ భరించ గలగాలి. అరుణా! పంతాలకు, పట్టింపులకు మన ఆడబ్రతుకులు నోచుకోలేదు చేతులారా జీవితాన్ని నాశనం చేసుకోవద్దు! నా మాట వినమ్మా!" అంది జానకమ్మ, అర్థిస్తూ.

అరుణ తల్లివైపు చూసి శుష్క మందహాసం చేసింది. . "ఏం జరిగినా, స్వయం కృతాపరాధంగా అనుకొని జీవితమంతా బ్రతికే బదులు, ఆ బ్రతుకే లేకపోతే నష్టమేమిటమ్మా! నా బ్రతుకు నేను నాశనం చేసుకోలేదమ్మా... అహంభావంతో, స్వ ... ఆలోచనలులేని వ్యక్తి...చెప్పుడు మాట... నమ్మి, అపోహను ఆధారంగా చేసుకుని, నా వ్యక్తి

మహిళాభ్యుదయం



పోలీసు శాఖలో పనిచేయడానికి కేరళ రాష్ట్రంలో స్త్రీలు కూడా ముందుకు వస్తున్నారు. రద్దీ ఎక్కువగా ఉండే వేళల్లో సంయుతం వీరు ముఖ్యమైన ట్రాఫిక్ కేంద్రాలలో పని చేయడం ప్రారంభించారు. త్రివేండ్రం నగరంలోని పోలీసు శాఖలో 22 ఖాళీలకు సుమారు 1000 మంది మహిళలు దరఖాస్తులు పెట్టారు.

న్యాసం

త్రిశంకు స్వర్గంలో తెలుగు పండిట్‌లు!

విద్వాన్ కె. సి. నాయుడు

శ్రీ వెంకటేశ్వర, ఆంధ్ర విశ్వ విద్యాలయముల వారిచే నిర్వహింపబడుచున్న ఆంధ్రభాషా బోధన కళాశాలలు సుమారు 30 కలవు. వీనిని ప్రాచ్య కళాశాలలు లేక వోరియంటల్ కాలేజీలు అందురు అందు విద్వాన్, భాషాప్రవీణ ఉత్తీర్ణులైన వారిని జిల్లా పరిషదున్నత పాఠశాలలలో జూనియర్ తెలుగు పండితులుగాను, ఐదు నెలలు పండిత శిక్షణ కూడా పొందిన వారిని సీనియర్ పండితులుగాను నియమించుచుండిరి.

కాని ప్రస్తుతము బి. ఏ. ఒక పార్టు తెలుగు చదివిన వారికిని, హైదరాబాదు ఆంధ్ర సారస్వత పరిషత్తు వారిచే నిర్వహింపబడుచున్న విశారద చదివిన వారికిని పై విద్వాన్, భాషా ప్రవీణ అభ్యర్థులను త్రోసి ఉద్యోగావకాశములు కల్పింపబడుచున్నవి. (విశారద వారిని డిస్ట్రిక్టు సెలక్షన్ కమిటీలో సెలక్టు చేయుటము లేదు) పైగా విద్వాన్, భాషా ప్రవీణ ఉత్తీర్ణులైన వెంటనే పండిత శిక్షణ (ట్రైనింగు) పొందుటకు కర్నూలు— రాజమహేంద్రవరములవిద్యు కేషనల్ కళాశాలలో చేరుటకు కొలదిరోజులు తెలుగు పండితుడుగా పని చేసి వుండాలట. అట్టి సర్వీస్ లేనివారికి వానిలో ప్రవేశము లేదంటున్నారు.

హైదరాబాదు ఆంధ్ర సారస్వత పరిషత్తు విశారద వారికి శిక్షణ నిచ్చుటకు మాత్రమే స్థాపించినది. వారికి మరియే ఇతర శిక్షణ కళాశాలలోను ప్రవేశము లేదు గనుక దరఖాస్తులు పంపిన వారి నందరిని చేర్చుకొనితీరాలి అను నియమము చేత విద్వాన్, భాషాప్రవీణ వారికి యే యిద్దరికో ముగ్గురికో మాత్రమే అందు ప్రవేశము లభించుచున్నది. ట్రయినింగు కానిదే ఉద్యోగము లభించడములేదు

ఇక యూనివర్సిటీలవారు రెండేండ్లు ఇంటరూ, మూడేండ్లు డిగ్రీ పూర్తి చేసి ఎం. ఏ. చేరుకోవాలం టారు.

ఈ విధంగా పై చదువులు లేక, అర్హత గలిగిన ఒక్కగానొక్క తెలుగు పండిట్ ఉద్యోగమును రాక, మరొక ఉద్యోగమునకు అర్హత లేక ప్రాచ్య కళాశాలలో చదివిన వారు త్రిశంకు స్వర్గమునకు బలియై పోవుచున్నారు. ఆంధ్ర (మాతృ భాషా) భ్యాసకులైనందుకు ఇది శిక్ష. కాదు ఉరిశిక్ష.

కావున యూనివర్సిటీల వారు ప్రభుత్వమువారు క్రింది వివరములను గుర్తించిన మంచిది. అట్లు కానిచో ప్రాచ్య కళాశాలలన్నియు విద్యార్థులు చేరక మూత పడే ప్రమాదమున్నది.

1. విద్వాన్, భాషా ప్రవీణ అభ్యర్థులకు యిప్పుడున్న పాఠ్య ప్రణాళికను కొలది మార్పులు చేసి ఈ సర్టిఫికేటులను డిగ్రీలు గా మార్చుట.

ఇట్లు చేయుట వలన పై చదువుల కవకాశమును, మరొక ఉద్యోగమునకు అర్హతను కల్పించినట్లగును.

2. విద్వాన్, భాషా ప్రవీణ ఉత్తీర్ణులైన వారునేరుగా ఎం.ఏ. చదువుటకు ఏదైనా ఒక పరీక్షను యూనివర్సిటీల వారు ప్రవేశపెట్టుట.

ఇట్లు చేయుటవలన నిరుద్యోగుల నిరుత్సాహమును పోగొట్టి విజ్ఞానాభివృద్ధికి తోడ్పడును.

3. విద్వాన్, భాషా ప్రవీణ ఉత్తీర్ణులైన వెంటనే ట్రయినింగు అగుటకు తగినన్ని శిక్షణ కేంద్రములను నెలకొల్పుట.

4. బి. యి. డి. లకు, సెకండరీగ్రేడులకు వలె ప్రభుత్వం వీరికి కూడ స్వయముగా ఉద్యోగములను కల్పించుట.

ఏటిలోని కెరటాలు

త్యాన్ని అతి స్వల్పంగా ఊహించుకున్న ఒక మనోదౌర్బల్యతకు లోనైన వ్యక్తి వలన నా జీవితం... నువ్వనుకున్నట్లు నాశనమైంది. కానీ... నా జీవితం నాశనం కాలేదమ్మా! నువ్వు చెప్పినట్లు, నేను చేయని నేరానికి హామీలు యిచ్చేటట్లయితే... అదమ్మా పతనం! ఆ పతనావస్థనుండి బయటపడి... లోకాన్ని తరచిచూచే అదృష్టం కలిగింది..."

అరుణ మాటలకు జానకమ్మ కండ్లలో నీళ్లు తిరిగాయి..."అవేం మాటలే! మగాడు కాదన్న ఆడదానికి లోకంలో గౌరవం ఎక్కడుంది? వద్దు తల్లీ...ఇటువంటి మాటలు వద్దు! వినేందుకు చెవులకింపుగానే వుంటాయి. అనుభవంలో వాటి పరిణామాలు, విపరీతాలకు దారి తీస్తాయి. ఏదో ఆవేశంలో లేనిపోని ఆలోచలనకు తావివ్వవద్దు ఈ సమాజం ఆడదాని చుట్టూ ముళ్లకంచెలు వేసింది. దానిని దాటాలనుకోవటం కేవలం అవివేకం!"

అరుణ జానకమ్మ వైపు సూటిగా ది..."అవివేకం కాదమ్మ... తెలివి మీరిన వివేకం! తనకు నచ్చని పనిని పదిమంది దృష్టిలో గౌరవింప బడాలనుకొని చేసినపుడు ... అది తెలివితక్కువ తనం కాదమ్మా ... బ్రతుకు తెరువు...బ్రతకనేర్చిన మనస్తత్వం అది. నా పట్టుదల వలన స్త్రీజాతికి జరగబోయే అపకారం లేదు. నా పక్కర్తివల్ల గ్రహాలు గతులు తప్పి చరించవు! ఆడదాని చరిత్ర హీనతకు కారణం ఈ అనుమానాలే! క్షమించమ్మా...ఈ విషయంలో నాకు కొన్ని దృఢమైన అభిప్రాయాలున్నాయి!" నిష్కర్షగా తెగేసి చెప్పేసింది. అరుణ.

చేసేదిలేక జానకమ్మ నిట్టూర్చింది.

25

గదంతా చిందర వందరగా ఉంది.

తుఫాను తాకిడికి చిన్నాభిన్నమైన నందన వనంలా, కళావిహీనమై, చాలా అస్తవ్యస్తంగా ఉంది.

గది మధ్యలో, కుర్చీమీద కూర్చుని, నిర్విరామంగా తిరుగుతున్న సీలింగు ఫేన్ వైపు తదేకంగా చూస్తున్నాడు సుధాకర్.

సీలింగు ఫేను తిరుగుతువుంటే, అతని మస్తిష్కంలో ఆలోచనలు సుడులు తిరుగుతున్నాయి ...

"ఒకేమాట ! ఆధారం లేనిదే కావచ్చు ... నిరాధారమే అయినా, బలం పుంజుకుంది. నీటిలో పడిన నాచులా విచ్చలవిడిగా పెరిగింది. అది పెరిగి ... తన వివేకాన్ని మట్టుపెట్టింది...

అసలు అరుణ తప్పేమిటి? శాంతారాంను తనే అరుణకు పరిచయం చేశాడు. తన ప్రోద్బలం మీదనే, అరుణ అతనితో చనువు పెంచుకుంది.

ప్రాణమిత్రుడు శాంతారాం...ప్రాణాధికంగా ప్రేమించే భార్య అరుణ! వీళ్ళే తనకు ద్రోహం తలపెట్టారా? అసంభవం... !" సుధాకర్ ఆలోచనలు ఒక్కసారి ఆగిపోయాయి.

[ఇంకాఉంది]



"మా అమ్మా నాన్నా తప్పిపోయేరు" అంది పిల్ల, చల్లగా


3 గంటల తరువాత, జెఎఫ్‌కె విమానాశ్రయము చుట్టూ ఎన్నో సార్లు తిరిగి ఆమె చెప్పింది నిజమేనని తెలుసుకొన్నాము.

ఆమెవంటి చిన్న వయస్సుగల పిల్ల తప్పు చెప్పదు. కాని ఆమె తల్లి దండ్రులను గురించి అలా చెప్పలేము.

జె.ఎఫ్.కె. విమానాశ్రయము : న్యూ యార్క్ పట్టణము. మా విమానాశ్రయపు రిసెప్షనిస్టు చీరకొంగును పట్టుకొని ఒక చిన్న పిల్ల అడిగింది గదా "ఏమండీ, మా అమ్మా నాన్నా మీకు కనిపించేరా ?" "ఏమమ్మా, నువ్వు తప్పిపోయేవా ?" మా రిసెప్షనిస్టు ఆ పిల్ల కంటె ఎక్కువ కంగారు పడుతూ అడిగింది. "నేను కాదు, మా అమ్మా నాన్నా తప్పిపోయేరు." చల్లగా అంది ఆ అమ్మాయి తప్పు తనది కాదన్నట్లు. వెంటనే వాళ్ల కోసము వెతకడము ప్రారంభమవడము, తరువాత వాళ్లు కనపడడము జరిగేయనుకోండి.

అంటే, యిలా ప్రతి రోజూ తల్లి దండ్రులు తప్పిపోవడము, మేము ఆ కుటుంబాన్ని కలిపి సంతోషపడడము రోజూ జరుగుతుందని కాదు. చెప్పవచ్చేదేమంటే, మీకు ముందు ప్రయాణానికి రిజర్వేషన్లు చేయడము, సమావేశములకు ఏర్పాట్లు జరపడము, హోటల్ రిజర్వేషన్లు, ప్రయాణపు ఏర్పాట్లు, ఎక్కడెక్కడ ఏ సరకులు దొరుకుతాయో చెప్పడము కూడ మేము ఎంతో సంతోషముగా చేస్తాము. మీకు ఫలానాది కావాలని అడగడమే తరువాయిగాని మేము చేయడానికి సిద్ధముగానే ఉంటాము.

కనుక మీరు ఎయిర్-ఇండియాలో టికెట్టు కొంటే, మామూలు ప్రయాణమునకు కాకుండా, మీకు కావాలన్న విధముగా, మిమ్మల్ని అర్థముచేసుకొని సౌకర్యములు కలిగించే వారితో ప్రయాణమునకు టిక్కెట్టు కొన్నారన్నమాట.



AI, 6129

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

కోతుల బెడద :

కోతిని దైవంగా భావించే జాతి మనస్తత్వం ఎలాంటిదో తెలుసుకోవచ్చునని మార్క్స్ మహర్షి అన్నా, కోతి మనకందరికీ పూర్వ రూపమనే సిద్ధాంతం ఎలా వున్నా, కోతుల బెడద మాత్రం చూస్తూ మిన్నకుండలేము. ఆంధ్రప్రదేశ్ రాముణ్ణి ఆరాధించే ప్రాంతం గనుకనే కోతులు ఎక్కువ ఏమో ఈ రాష్ట్రంలో! కాని మనం ఎంత వానర భక్తులమయినా, అవి మనకు పోటీ అయి, ఆహార పదార్థాలను పాడు చేస్తుంటే ఎలా? సికిందరాబాద్ ప్రాంతంలో ఇటీవల కోతులు మందలు మందలుగ వచ్చి తోటలు, దొడ్లు పాడు చేస్తున్నట్లు పౌరులు గోలపెడుతున్నారు. మునిసిపాలిటీ వారు శ్రద్ధ తీసుకోడం అవసరం. కుక్కల బెడదలాగే ఈ బెడద కూడా దీనికి డబ్బు కేటాయించడం, కేటాయించిన దానిని సవ్యంగా వాడి, పౌరులకు రక్షణ కల్పించడం అవసరం.

బిచ్చగాళ్లు :

మనకు "సుభిక్షం" అనే విచిత్రమయిన పదం వుంది. 'ఏం ఆ దేశం ఎలా వుంది?' అని ఏ యాత్రికుణ్ణయినా అడగండి. "అబ్బ! అంతా సుభిక్షం. మన దేశం వలె దుర్భిక్షమా!' అంటాడు. బాగా బిచ్చం పుట్టే దేశం మంచిదన్నమాట. బాగా పండింది, సుసంపన్నంగా వుంది. హాయిగా వుంది. అనరాదు? బిచ్చం బాగా పుడుతూంది అనడానికన్నా? బిచ్చగాని పని హాయి! నాలుగిళ్లు అడుక్కుని వస్తే చాలు, కడుపు నిండి పోయే. పనీ పాటా వద్దు. ఈ బిచ్చం పైకాలేజీ అంతగా అంటుబట్టినప్పుడు ఎంత గింజుకొంటే మాత్రం ఈ వ్యవస్థ రూపు మాస్తుంది. అయినా ప్రాథమిక పాఠశాలకు వెళ్లే ఈడుగల పిల్లలు ఏ ఏడుకొండలవాడి వేషమో వట్టుకొని బస్సు స్టాండుల వద్ద, హోటళ్ళముందు అడుక్కుంటూ వుంటే, మనస్సు మహా బాధపడి పోతుంది. నా చిన్నతనంలో ఒక మారు బందరులో కాపోలు బిచ్చగాళ్లను నిషేధిద్దామని మునిసిపాలిటీ వాళ్లు అనుకొంటే, తత్ప్రతికూలులు సభ చేసినప్పుడు, శ్రీ వేంకటశాస్త్రిగారు ప్రసంగించి బిచ్చగాళ్లు అయాచితంగా, ఉపవేదాంత గీతాలతో జనానికి గత్యంతర బోధ చేస్తూ, ఉత్తమ గతులకు బాటలు వేస్తారని వారిని నిషేధించరాదని ప్రబోధించారు. ఇప్పుడు రెండుతరాలలో ఎంతో మార్పు వచ్చింది గనుక భిక్షుక వృత్తి వుండాలనే వారు ఉండరనుకుంటాను. పసిపిల్లలు ఈ వృత్తికి దిగి, జాతిని నిర్వీర్యము, నిష్కర్మణ్యము చేయకుండా జాగ్రత్త పడడం పాలకుల కర్తవ్యం. దీనితో ప్రాథమిక విద్యా సమస్యతో కాక మరెన్నో పరిష్కరమవుతాయి.

షట్ సూత్ర ప్రణాళిక :

దాదాపు ఐదుగంటల చర్చ తర్వాత షట్‌సూత్ర ప్రణాళికను శాసనసభ్యులు ఆమోదించారు. ఇకకావలసింది నిజానికి దాని అమలుకు ప్రయత్నమే. నెలకు 500 రూపాయల రాబడి గల ఉద్యోగాల వరకు స్థానికులకు కేంద్ర సంస్థలలో అవకాశం వుండడం ఈ ప్రణాళిక మూల సూత్రమన్నారు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు. "ప్రజాసామాన్యంపట్ల, నిరుద్యోగుల పట్ల ఇక ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుందని ఆయన వివరిస్తూ, జనాభాలో ఒక శాతం వున్న ప్రభుత్వోద్యోగులు తక్కిన వారి భవితవ్యానికి అడ్డు తగిలే అవకాశం లేదు. వారికు అసంతృప్తి కలిగినప్పుడల్లా విభజన అని బెదిరించడం తగదు. బెదిరించినా ప్రభుత్వం బెదరదు" అన్నారు.



"మీ ఆయన నెత్తి నిమరగానికి తీసుకెడతారటే?"

"లేదు! నేనే ఆయన్ని తీసుకెళు తుంటాను."

వచ్చే ఉగాది నుంచి :

మరి కొన్ని శాఖలలో తెలుగును అధికార భాషగా వచ్చే ఉగాదినుండి అమలు పరుస్తామని విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు శాసనసభలో ప్రకటించారు. అంచెలవారీగా పైనుండి క్రింది వరకు అంతా పూర్తిగా తెలుగులోనే పరిపాలన సాగుతుందని ఆయన అన్నారు. నిజమే. ఈ ప్రయత్నం ఆంధ్ర రాష్ట్రావతరణతో ప్రారంభమయి వుంటే, ఈ పాటికిలోపనా ప్రసవంతి తెలుగులో గొప్ప రచనలను ప్రసాదించివుండేది. ఇప్పటికైనా మించి పోయింది లేదు. ఉగాది నుంచి మంచి పనికి ప్రయత్నం ముమ్మరంగా సాగని ఆపేక్షించింది.

పేరిణి తాండవం :

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ శివ రాత్రి దినోత్సవమునాడు ఆగమశాస్త్రోక్తమయిన ఆరాధన నృత్యాలను జాయపసేనాని నిర్వహింపగా, రామప్ప దేవాలయంలో శిల్పాలు మలచిన పేరిణి తాండవాన్ని ఏర్పాటుచేసి, నగరవాసులకు కన్నుల పండుగ కలిగించింది. ఈ పేరిణి ఏడు భాగాలుగా 125 విన్యాసాలు గల కష్టతర తాండవం. ఆరాధన నృత్యములను కుమారి వి. విజయదుర్గ ప్రదర్శించారు. పేరిణి తాండవం ప్రదర్శించి ప్రేక్షకులను సమ్మోహితులను చేసిన శ్రీ కె. సుదర్శన్ 17 సంవత్సరాల కుమారుడు శ్రీ నటరాజ రామకృష్ణగారు నిర్వహిస్తున్న అభినయ పాఠశాలలో సంవత్సరంగా శిక్షణ పొందుతున్నవాడు. ఈ అవసరంలో నాట్యకళ పేరిణి తాండవం ప్రత్యేక సంచికను మంత్రి శ్రీ భాష్యం శ్రీరామమూర్తి ఆవిష్కరించారు. స్వాగతాధ్యక్షులు శ్రీ బి. బాబురెడ్డి స్వాగతం చెప్పారు. నాట్యాచార్యులు శ్రీ నటరాజ రామకృష్ణ రామప్ప దేవాలయంలో ఈ తాండవం ఏర్పాటుచేయాలని కోరగా మంత్రి "అంత దూరం ఎందుకు? ఇక్కడే ఏర్పాటు చేద్దాం" అనడం ఎంతైనా బాగుంది. ఈ తాండవాన్ని ఏకధాటిగా ప్రదర్శించక ఒక భాగం తర్వాత కొంత విశ్రాంతి ఇస్తే ప్రేక్షకుల కళ్లు చెదరకుండా ఉంటాయని శ్రీ నటరాజ రామకృష్ణగారికి నా మనవి.

ఉత్ప్రేక్ష :

చాల కాలం క్రిందటి మాట. పేర్లు పెట్టుకొనేవాళ్ళం. నా మిలిటరీ ఆరబ్ మిత్రుడు మహమ్మదీబిన్ మహమూద్ పేర్లు పూరించు, బరం లోమ్ముల బాదుకోడం చూచాడు. ఎందుకు ఇదంతా? అనడిగాడు. చెప్పాను. "వాళ్ళెప్పుడో మరణించారు గదా! ఆ మరణ వార్త ఇప్పటికి గాని పిల్లకు అందలేదా?" అన్నాడు. అతడు నవ్వి.

చిలిపి చేష్టలు

మొన్న సంక్రాంతి పండక్కి పతిసమేతంగా మా అమ్మగారి వూరువెళ్ళాను.

మా అమ్మగారి ఇల్లు చిన్నదే అయినా — ఇంటి ముందు చక్కని పూలతోట వుంది. ఎన్నో రకాల పూలతో కళకళలాడుతూ వుంటుంది! మా చెల్లెళ్ళందరికీ ఆ పూల తోటంటే ప్రాణం!

మా బాబు వయసుకి చిన్నవాడయినా — పెద్దవాళ్ళలా అల్లరి చేస్తాడు! మా చెల్లెళ్ళను ఏదో విధంగా ఆటపట్టించి గోల చేసేవాడు!

భోగి పండగనాడు వాడికి ముందు తలంటి, బట్టలేసి తోటలో కూర్చోబెట్టి 'పువ్వులెవరూ కోయకుండా చూడు!' అని చెప్పి వచ్చాను!

ఇంట్లో అందరం తలొక పనిలో వుండగా తోటలోనుంచి బాబు ఓ పలకెత్తుకొచ్చి — 'అమ్మా! అవొచ్చింది! అవొచ్చింది!' అని

బాత్‌రూంలో స్నానంచేస్తున్న మా చిన్న చెల్లెలు 'అవొచ్చిందిట! ఎవరైనా వెళ్ళండి!' అంటూ గావుకేకలు!

అందరం తోటలోకి పరిగెత్తాం! తోటలో మా బాబు ఒక్కడే వున్నాడు—

'ఏదిరా అవు?' అని అడిగాను.

'ఇదిగో!' అని పలక చూపించాడు బాబు

పలకమీద 'అ' అక్షరం వుంది! వాడు "అవొచ్చిం"దంటే, అ రాయటం వచ్చిందన్న మాట.

'ఇదిగోనే! నాకు అ వచ్చేసింది!' అన్నాడు... గర్వపడిపోతూ...

యిడపల్లి సీతారామలక్ష్మి, హైదరాబాద్.




ఒకవారం విపరీతం


చావు తెచ్చిన తీర్పు

కోయంబత్తూరు తటాకం రోడ్డులోని ఓ పాకలో ఉంటున్న శివానందం అనే అతన్ని ఎవరో చంపేశారట. ఈ సందర్భంగా పక్కగుడిసెలో ఉంటున్న కృష్ణమూర్తి అనే అతన్ని, అతని అన్నలు సదాశివం, ఈశ్వరన్, మనోహరన్ అనే వారిని పోలీసు అరెస్టు చేసి కోర్టులో నిలబెడ్తే విచారించి సదాశివానికి మూడేళ్ళు, కృష్ణమూర్తికి నాలుగేళ్ళు, ఈశ్వరానికి అయిదేళ్ళు జైలుశిక్ష విధించిందట కోర్టు. ఈ తీర్పువింటూనే చెప్పరాని కేకవేసి విరుచుకుపడి పోయిన కృష్ణమూర్తి ఆసుపత్రిలో చనిపోయాడట.

* * *

పందవానికి చెందిన 45 ఏళ్ళ రాధాకృష్ణన్ తన జబ్బు నయం చేయించుకోడానికి ఆ వూళ్ళోంచి మద్రాసు వెళ్ళి, పార్కుటవున్‌లో ప్రాక్టీసు పెట్టుకున్న ఓ డాక్టరుగారిని కలిశాడు. డాక్టరుగారు వైద్యం ప్రారంభిస్తూ, శాంపిల్‌గా పెన్సిలిన్ ఓ డోసు రాధాకృష్ణన్‌కి ఎక్కించేసరికి అతను అనేక మెలికలు తిరిగి, కుప్పగా కూలిపోయాడట. ఏ ఉపచారాలకూ లొంగక పోయేసరికి అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్తే అక్కడ చనిపోయాడట.





హత్యలూ—పురోభివృద్ధి

కర్ణాటక రాష్ట్రంలో హత్యలు శీఘ్రగతిని పురోగమిస్తున్నాయట గత ఏడు రోజుకు రెండు హత్యలు చొప్పున సరాసరి జరిగినట్లు ఆ శాఖ ఒప్పుకుందట. 1973 లో మొత్తం 705 హత్యలు జరిగాయట. 1972 లో కేవలం 680 హత్యలేనట. 1972 లో 119 లూటీలు జరిగాయని, అవి 1973 లో 259 గా పెరిగాయని కూడా పోలీసు శాఖ విశదీకరించిందట.

—ఫాలాక్షుడు

Statement about ownership and other particulars about newspaper

ANDHRA SACHITRA VARA PATRIKA

FORM IV (SEE RULE 8)

1. Place of publication — Vijayawada
2. Periodicity of its publication — Weekly
3. Printer's Name: Sri S. Nageswara Rao
   Whether citizen of India: Yes
   If foreigner, state the country of origin —
   Address 16, Luz Avenue, Mylapore, Madras-4.
4. Publisher's Name: Sri S. Nageswara Rao
   Whether citizen of India: Yes
   If foreigner, state the country of origin
   Address 16, Luz Avenue, Mylapore, Madras-4.
5. Editor's Name: Sri S. Radhakrishna
   Whether citizen of India: Yes
   If foreigner state the country of origin
   Address 16, Luz Avenue, Mylapore, Madras-4

Names and addresses of Individuals who own the newspaper and partners or share holder - holding more than one percent of the total capital.

NAMES	ADDRESSES
1. Mr. S Radhakrishna	16, Luz Avenue Mylapore, Madras 4
2. Mrs. S kamakshamma	Do
3. Mr. S. Nageswara Rao	Do
4. Mrs. S. Rajeswari	Do

I, S. Nageswara Rao hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

S. NAGESWARA RAO
1-3-74 Signature of Publisher

డాక్టర్ సలహాలు !

ఎం. వి. సుబ్రమణ్యం — కర్నూలు.

నేను గత 10 సంవత్సరాలుగా కడుపునెప్పితో బాధ పడుతున్నాను. గత సంవత్సరం నెప్పి ఎక్కువైతే హాస్పిటల్‌లో పరీక్షచేసి 'టి. బి' అన్నారు. ఇప్పటివరకూ 100 ఇంజక్షన్లు తీసుకొన్నాను. ప్రస్తుతం, 'ఇ.ఎన్.హెచ్'మాత్రలు వాడుతున్నాను. ఇంజక్షన్లు ఇంకా చేయించుకోవాలా! గ్రుడ్లు తీసుకోకపోతే ఫరవాలేదా ?

వైద్యముఎంతకాలం, ఎలా చెయ్యాలి అన్నది- వైద్యం ప్రారంభించిన వారే చెప్పివుంటారు. మీకు వైద్యం చేసినవారు ఇంతవరకూ శాస్త్రీయంగా చేశారు. వారివి కాదని ఇంకొకరిని ప్రశ్న అడగటం వారిని చులకన చేసినట్లవుతుంది.

పోతే ఆహారం పోషక పదార్థాలు వున్నది తీసుకోవాలిగాని ప్రత్యేకంగా 'గ్రుడ్లు' అని అభిప్రాయ పడటం తప్పు.

యార్లగడ్డ హనుమంతరావు — రేపల్లె.

నేను గేమ్స్ ఆడుతూ వుంటాను. ఒకరోజు ఆడుతూ వుండగా గూడుకు బలమైన దెబ్బ తగిలి జారినది. అప్పటినుంచి బలమైన దెబ్బతగిలితే గూడు జారుతున్నది.

....దీనిని 'డిస్‌లొకేషన్ ఆఫ్ షోల్డర్' అంటారు. దీనికిఆర్థోపెడిక్ వైద్యులు సమర్థవంతంగా వైద్యం చెయ్యగలరు.

పి. హెచ్. బాబు — హైదరాబాదు.

నా భార్యకు ఒకసారి కనులు, ఒకసారి పెదవులు వాస్తూ వుంటాయి. దురద వుంటుంది.

ఇది అలర్జీ లక్షణము ఏదైనా ఆహార పదార్థము పడకపోవటంవల్ల ఇలా రావచ్చును. మూత్ర పరీక్ష చేయించటం చాలా అవసరం.

ఆహారంలో ఉప్పు తగ్గించటం, ఆహారంలో పడని పదార్థాలు వుపయోగించకపోవటం తీసుకోతగిన జాగ్రత్తలు. మీ వూళ్లో వున్న అలర్జీ క్లినిక్ లలో సంప్రదించండి.

పి. శ్రీదేవి — జమ్మల మడుగు.

3 సంవత్సరాల వయస్సుగల మా చెల్లెలికి జ్వరం వచ్చినప్పుడు మాత్రమే రెండు మూడు రోజులు చెవులలో చీము కారుతుంది.

చెవులలోని లోపలి భాగంలో చీము వుండటం వల్లనే జ్వరం వస్తున్నదని మీరు తెలుసుకోవాలి.

చెవుల వెనుక భాగంలో వున్న ఎముకకు, 'మాస్టాయిడ్' చీము పట్టడం ద్వారా ఇలా జరుగుతుంది.

'ఇ—ఎన్—టి' వైద్యులకు చూపించి—చెవులలోని చీమును పరీక్ష చేయించి ఆ క్రిములకు తగిన "యాంటీ బయాటిక్"లు వాడాలి.

వి. రామచంద్రరావు — బెంగుళూరు.

కాళ్లు మడచి, కూర్చుని లేచినప్పుడు "కలుక్కు" మనే శబ్దం వస్తున్నది.

ఇలాశబ్దం సాధారణంగా వయస్సు మీరిన వారిలో వస్తుంది. ఎముకలు, వయస్సు మీరిన కొద్దీ అరిగి, రాపిడి చెందటంవల్ల ఇలా జరుగుతుంది. కొందరికి ఇలా చిన్న వయస్సులోనే జరుగవచ్చును— ఎముకల కొసలుఅంటే కీళ్లవద్ద సరిగా ఏర్పడనప్పుడు ఒక ఎముకకు ఇంకొక దానికి— సరిఅయిన అమరిక లేనప్పుడు ఇలా జరుగుతుంది.

వయస్సు, మీరిన వారిలో— ఈలక్షణాలు వున్నవారికి 'ఆస్టియో ఆర్ త్రైటిస్' వుంటుంది. అట్టివారికి, "ప్రెడ్నిసొలోన్" "ఫినైల్ బ్యుటాజోన్" మాత్రలు వైద్యుల సలహా ప్రకారం వాడాలి.

—డా. కె. వేంకటేశ్వరరావు



వారఫలం
మహేష్

1-3-1974 శుక్రవారం మొదలు
7-3-1974 గురువారం వరకు

మేషం :— మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. కోర్టు వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వారం ఆఖరులో సామాన్యమైన పనులకు కూడా మీరు యెంతో కృషి చేయవలసి వస్తుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

వృషభం :— వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు. స్త్రీలకు —ఆరోగ్యం బాగుంటుంది. విలాస వస్తువులు కొంటారు.

మిధునం :— మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. ఉద్యోగంలో శ్రమకలుగుతుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

కర్కాటకం :— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

సింహం :— వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ప్రయాణాలు వాయిదా పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది దైవకార్యాలు నెరవేరతాయి.

కన్య :— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఉద్యో... లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. ముమ్ముందు మీకు లాభించగల వ్యవహారాల్లో చొరవ చూపించవలసిన సమయం. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. అలంకార వస్తువులు కొంటారు.

తుల :— చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. వృత్తిలో ప్రయాస కలుగుతుంది. వారంమధ్యలో అనుకూలత లభిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృశ్చికం :— మీ ప్రయత్నాలు ఫలిస్తాయి రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో చికాకులు ఏర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. అనవసరమైన వ్యయం చేస్తారు.

ధనుస్సు :— మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వారం ఆఖరులో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి దైవకార్యాలు నెరవేరతాయి.

మకరం :— వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. పోటి వారితో వాద ప్రతివాదలు తగవు. వారంఆఖరులో భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

కుంభం :— మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి వారం ఆఖరులో ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. స్త్రీలకు — బంధుమిత్రులను కల్సుకొంటారు. విలాస వస్తువులు కొంటారు.

మీనం :— వృత్తిలో పోటివారి పోటీ తగ్గుతుంది. అనుకూలమైన వార్తలను వింటారు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. పోటివారిలో గౌరవం పెరుగుతుంది... స్తుంది.

శ్రీ శివలెంక రాధాకృష్ణగారికి తిరుపతి పత్రికా రచయితల అభినందన

తిరుపతి - తిరుమల దేవస్థానం ధర్మకర్తల సంఘం సభ్యులుగా నియమితులయిన ఆంధ్రపత్రిక, ఆంధ్రసచిత్రవారపత్రికల సంపాదకులు శ్రీ శివలెంక రాధాకృష్ణగారిని తిరుపతి పత్రికా రచయితలు ఫిబ్రవరి 7న సన్మానించారు. జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి శ్రీ ఎం. చంద్రశేఖరయ్య సభకు అధ్యక్షత వహించారు.

కీర్తిశేషులు కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు గారు, శివలెంక శంభుప్రసాద్‌గారలు నెలకొల్పిన సంప్రదాయాలను, వారి దేశభక్తి తత్పరతను శ్రీ రాధాకృష్ణగారు కొనసాగిస్తున్నారన్న విశ్వాసాన్ని శ్రీయుతులు పి. కృష్ణారెడ్డి, ఎన్. వరదాచారి, ఆర్. ఎం. రత్నం ప్రభృతులు వ్యక్తం చేశారు.

(తి వి)

* * *

రాజస్థాన్ కల్చరల్ సొసైటీ వారు — రాజస్థాన్ సంగీత నాటక ఎకాడమీ వారి ఆధ్వర్యాన డిశంబరు 1973 లో ఎనిమిదవ భాషా నాటక ఉత్సవాలలో ఆంధ్రవిజ్ఞాన సమితి జయపూరు (రాజస్థాన్) వారు 'బ్లాక్ బాండ్‌- 007' నాటకం ప్రదర్శించారు.

అవీ ఇవీ అన్నీ

శ్రీనివాస కళ్యాణం

శ్రీనివాస కళ్యాణం అను పౌరాణిక కథ మా కార్యలయం చేరింది. రచయిత : పురాణ పండ "శ్రీ చిత్ర" ప్రచురణకర్త సంపాదకులు : శ్రీ పి రామమూర్తి వెల : రు. 3—50 ప్రతులకు "పురాణ పండ "శ్రీ చిత్ర" ధర్మవరం, (వయా) సామర్ల కోట, తూ గో. జిల్లాకు వ్రాయాలి.

నీ టి ము త్యా లు

కిరన్‌కుమార్ రచించిన నీటి ముత్యాలు స్త్రీ పాత్రలేని హాస్యనాటిక పుస్తకం మా కార్యాలయం చేరింది. వెల : రు. 2.00 ప్రతులకు : ఆంధ్ర ప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాదు, ఆ. ప్ర. లేక వెంకట్రామా అండ్ కో, నారాయణగూడ, హైదరాబాద్‌కు వ్రాయవలెను.

కవితా శారద

కవితా శారద (కావ్యఖండికలు) పుస్తకం మా కార్యాలయం చేరింది. రచయిత: "విద్యావిశారద" కె. టి. ఎల్. నరసింహాచార్యులు. వెల: రూపాయన్నర. ప్రకాశకులు : శ్రీ గోదా గ్రంధమాల మునునూరు, కృష్ణాజిల్లా.

15-3-74 సంచికలో

యద్దనపూడి సులోచనారాణి రచన

"బంగారు కలలు"

సీరియల్ ప్రారంభం

దళిత్ పాంథర్‌లు

(11వ పేజీ తరువాయి)

క్రమంగా దేశమంతటా వారి సంఘం బలపడా లని వారి ఉద్దేశంట.

అసలు ఆదివాసులు

"భారతదేశంలో హింసలేనిదే కుంటున్న పోదు." అని పులుల నాయకుడు శ్రీ పవార్ అంటారు. "భారతదేశంలోని ఆదివాసులం మేమే. భారతదేశం మాది. మా దేశాన్ని మేమే ఏలుతాము." అని శ్రీ పవార్ బొంబాయి నుంచి వెలువడే 'హిమ్మత్' పత్రిక ప్రతినిధితో చెప్పారు.

ఈ సంఘానికి శివసేన, కాంగ్రెస్సు, కమ్యూనిస్టులు ఎవరితోనూ పడదు. ఈ మధ్య పోలీసులు కూడా శత్రువులు అయినట్లు తెలుస్తుంది. "కమ్యూనిస్టులలో ఎందరో వేదికలమీద పౌరుషంగా మాట్లాడుతారు. కాని ఇళ్లలో హిందువులలాగే ప్రవర్తిస్తారు. వారి కుమార్తెల వివాహాలు అయితే హైందవ పద్ధతులనే అనుసరిస్తారు." అని శ్రీ పవార్ పయిన చెప్పిన పత్రికా ప్రతినిధితో అన్నారు.

[ఒక విలేఖరి]

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street. Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna

'భువి' నుండి 'దివి'కేగిన గానామృతమూర్తి

తెనుగువారి ప్రియతమ గాయకుడు దక్షిణాది చలన చిత్రపరిశ్రమలో వివాదాతీతమైన నేపధ్యగాన కళా సామ్రాట్, ప్రముఖ సంగీత దర్శకుడు, మంచి నిర్మాత, మంచి మనిషి అయిన శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు–53 సంవత్సరాలకే, నూరేళ్లు నింపుకొని "అరుగుచున్నాడు ఘంటసాల దివిజగాయకుల గుండియల్ దిగ్గురనగ" అన్నట్లు, కోట్లాది శ్రోతల గుండెలు దిగులుచెంద–వెళ్లిపోడం–అతని శత్రువులక్కూడా (ఎవరైనా వుండి వుంటే) యిష్టం వుండదు...

కాని ఆ గానామృతమూర్తి కీర్తికాయుడైనాడు... "తియ్యని పాట యింకెవరు పాడతారు? అంటూ, నిజామా? ఘంటసాల పోవటమా?" అని దిగ్భ్రాంతి చెందిన ప్రజానీకం "అప్పుడే ఏం తొందరొచ్చింది?" అనీ "ముంచేశాడ్రా" అని దిగులు చెందటం – అబ్బురమేమీ కాదు "చెలియా కనరావా?" పాటతో ప్రజల హృదయాలను "దోచుకున్న" ఘంటసాల హృదయమున్న ప్రతిచోట పదిలంగా దాచుకోగల లెక్కకు మించిన పాటలను యిచ్చి అందరికి చెలికాడైనాడు... వెండి తెరమీద ప్రకాశించిన ఎన్నో చందమామలలాంటి పాత్రలకు సూర్య కాంతి లాంటి "గాత్రం" పోశాడు... సంగీతాన్ని సాహిత్యాన్ని కలిపి రంగరించి అమృతం చిలికించాడు... పాడినప్పుడు "భక్తి"తో పాడాడు... రక్తి కట్టించాడు. పాటకు ప్రాణం 'ఘంటసాల' అనిపించుకున్నాడు.

పద్మశ్రీ అవార్డు నందుకున్నాడు. 1970లో హైదరాబాద్‌లో ఉత్తర దక్షిణ భారత తారల సమ్మేళనంలో అపూర్వమైన రజతోత్సవవేడుకలందుకున్నాడు. అమెరికాకు వెళ్ళి తెనుగు గాన సుధలని పంచి వచ్చాడు ... అందరూ 'గర్వపడేలా' గానం చేయటం కన్నా గొప్ప యింకేమిటి ?

'కీలుగుర్రం' చిత్రంలో సంగీత దర్శకత్వం ప్రారంభించిన శ్రీ ఘంటసాల 'కాదుసుమా కలకాదు సుమా"...అని రెండున్నర దశాబ్దాలు ఆబాలగోపాలాన్ని తన "గాన మహిమ చేత పరవశింప జేశాడు... ఏపాట కాపాటే ఆయనదొక మచ్చుతునక... ఏది గొప్పదని చెప్పటం?...

కష్టపడి తపస్సుచేసి సాధించిన



అపురూపం, అనితర సాధ్యమూ అయిన మాధుర్యాన్ని ఒలికించిన యీ అమర గాయకుడు సరళమైన బాణీలు కట్టిన చిత్రాలలో పాతాళ భైరవి, చిరంజీవులు, మాయాబజారు, లవకుశ లాంటి చిత్రాలు "అమ్మా! మహాలక్ష్మి దయ సేయవమ్మా" [గుణసుందరి] అంటూ నిర్మాతలకు కనక వర్షం కురిపించాయి.

పదివేలకు మించి పాటలు పాడారాయన ... మరో 10 వేల పాటలు పాడినా కూడా శ్రోతలు "మా కింకా ఘంటసాలే కావాలి" అని ఏక కంఠంతో అడిగి వుండేవారు ... ఘంటసాల లాగా పాడటమే ధ్యేయంగా తయారైన నేపధ్య గాయకులేతప్ప– తెనుగు సినిమాలకు మరో ఒరవడి లేదుకదా! పాత్రకు, పాత్రధారునికి, సాహిత్యానికి, దానిలో వున్న భావానికి కూడా అనుగుణంగా అన్నిరకాల పాటలను పాడగల శక్తి, పాడిన ఘనత–యావద్భారతంలో, మన ఘంటసాల గారొక్కడికే వున్నదంటే అతిశయోక్తి కాదు.

1922 డిసెంబరు నాలుగున పుట్టాడాయన సంగీతనిలయం విజయనగరంలో సంగీతాన్ని సాధించాడాయన. నాటకాలాడాడు, ఆడవేషాలు కట్టాడు. పద్యాలు పాడాలి – పాడితేనే అందమన్నట్లు కొత్త ఒరవడిలో పాడాడు. సినిమా ప్రవేశం చేస్తూనే "కోటలో పాగా వేశాడు..." అతని స్వస్థతలో కాని, అస్వస్థతలో కాని ఆ పాగా తీసిన వారెవ్వరూ లేరు...అంతా ఆయన ఏకలవ్య శిష్యులే. అంతా ఘంటసాల లాగా పాడతామంటూ అహర్నిశలు కృషిచేస్తూ అలా "రాణించితే" ఆనందించేవారే తప్ప – అతని పాటకు తిరుగులేదు... యిప్పుడూ అంతే–యింటింటా "అతని పాట చిరంజీవియై" వుంటుంది... ఆయన పాట పంచిన "తీపిని అందరూ పంచుకున్నాం" కాని లేని లోటును ఎవ్వరు తీర్పగలరు ? ఆ మాధుర్యాన్ని ఎవరు తేగలరు? చలన చిత్ర రంగం ఘంటసాలకే ఋణపడి వుంటుంది తప్ప – ఆయన "ఋణం తీర్చుకు" వెళ్లిపోయాడు... వెళ్లిపోయాడా ? లేదు పాటలో వినిపిస్తూనే వుంటాడు. ఆ పాటకు తెనుగువాడు పరవశిస్తూనే వుంటాడు. గర్వపడుతూనే వుంటాడు... ఘంటసాల గారిని ఒక వ్యక్తిగా గాక ఒక "ప్రక్రియగా" (ఫినామినన్) చరిత్ర పేర్కొంటుంది...

—వీరాజీ

Regd. No. VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA

